తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

25-4-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 83 పేజీలు: 10+4 వెల: 6.50







గురువారం రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, విదేశాంగ మంత్రి జైశంకర్

# రాష్ట్రపతితో అమిత్‌షా భేటీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పాక్‌మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. పహల్గాంలో 26 మంది భారతీయుల్ని ఉగ్రవాదులు కిరాతకంగా కాల్చి చంపిన ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించిన కేంద్రం పాక్‌తో సింధునదీజలాల ఒప్పందం తక్షణమే నిలిపివేస్తున్నట్లుప్రకటించింది. పాక్ జాతీయులకు అన్న కేటగిరీల వీసాలు రద్దుచేస్తున్నట్లు కూడా ప్రకటించింది. ఇందుకు ప్రతిగా పాక్‌సైతం భారత విమానాలకు గగనతలాన్ని మూసివేయడం వంటి చర్యలు తీసుకుంది. ఇరుదేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలోకేంద్ర హోంమంత్రి అమిత్‌షా కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీకావడం కీలకప్రాధాన్యతను సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడికి సంబంధించిన పూర్తి వివరాలను ఆమెకు వివరించినట్లు సమాచారం. ఈ భేటీ ఫోటోలను రాష్ట్రపతి తన ఎక్స్ ఖాతాలో పోస్టుచేసారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత విదేశాంగశాఖ చైనా, కెనడాతో సహా జి20 దేశాల ఎంపికచేసిన రాయబారులతోసమావేశం నిర్వహించింది.

# బ్లాక్‌లను పూర్తిగా పరీక్షించాలి

>> కార్యాలయానికి వచ్చిన జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ తుది దశ విచారణ క్రమాన్ని మొదలుపెట్టారు. విచారణ కమిషన్ మే నెలలో రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను అందజేయనున్నదని ఒవైపు వార్తలు వస్తున్నా మరోవైపు కె సిఆర్,హరీష్‌రావులను విచారణ చేసి తుది నివేదిక ఇస్తారని ప్రచారం జరుగుతోన్నది. ఇప్పటి వరకు జరిపిన విచారణల ద్వారా వచ్చిన సమాచారంతో సుమారు 400 పేజీలతో కూడిన నివేదికను సిద్ధం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో దాదాపుగా తొంబై శాతం రిపోర్టు పూర్తి అయినట్లుగా భావిస్తున్నారు. తుది నివేదిక రూపకల్పనలో దేశంలో చోటు చేసుకున్న కొన్ని కీలక కేసుల సారాంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లుగా తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి కీలకంగా భావిస్తున్న నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డిఎస్‌ఎ) రిపోర్టు సిఎస్ కార్యాలయానికి చేరడం కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో మే నెల తొలివారంలో పాత ప్రభుత్వంలోని కొందరు ప్రముఖులను కూడా విచారించేఅవకాశాలు ఉన్నాయి. మాజీ సిఎం కెసిఆర్, ఆనాటి నీటిపారుదల శాఖ మంత్రి టి.హరీశ్‌రావు, నాటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ తదితరులకు కమిషన్ నోటీసులు ఇచ్చి వారిని విచారించే అవకాశం లేకపోలేదు.

**డిపిఆర్ ఆమోదం పొందక ముందే కాళేశ్వరం బ్యారేజీ నిర్మాణం**

కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి డిపిఆర్ ఆమోదం పొందకముందే బ్యారేజీల నిర్మాణం చేపట్టారని ఎన్‌డిసిఎ నివేదిక తేల్చింది. బ్యారేజీల నిర్మాణంలో నీటిపారుదల శాఖ ఉల్లంఘణలకు పాల్పడిందని, సాంకేతిక పరీక్షలు లేకుండానే అన్నారం,సుందిళ్ల బ్యారేజీలు డిజైన్ల మార్చారు. బ్యారేజీలో నిర్వహణ లోపాలే సమస్యలు తెచ్చి పెట్టాయని ఎన్‌డిఎస్‌ఎ నివేదిక పేర్కొంది. తొలి ఏడాదిలో సమస్య తలెత్తినా... మరమ్మతులలో జాప్యం జరిగిందని, డ్యామ్ సేఫ్టీ చట్టాన్ని పాటించకపోవడంతో సమస్యలు పెరిగాయని పేర్కొంది. మేడిగడ్డ 7వ బ్లాక్ కింద పెద్ద గొయ్యి ఏర్పడటంతో పియర్ దెబ్బతింది. సికెంట్ ఫైల్ కటాఫ్స్‌లో నాణ్యత లేకపోవడం పియర్ కుంగడానికి కారణమైందని, నాణ్యతాలోపం కారణంగా ఎగువ,దిగువన కటాఫ్ సిస్టమ్ విఫలమైందని వెల్లడించింది. డిజైన్,నిర్మాణం సరిగా లేకపోవడం వల్లే సమస్యలు తలెత్తాయని, 3 బ్యారేజీలకు సంబంధించి పూర్తి పరీక్షలు జరగాలని, జియో టెక్నికల్,జియో ఫిజికల్ అధ్యయనాలు చేయాలి. హైడ్రాలిక్ మోడల్ స్టడీస్ చేపట్టాలని పేర్కొంది. అధ్యయనానికి ముందే గ్రౌంటింగ్‌తో అంచనా ఇబ్బందిగా మారింది. ఎనర్జీ డిసిపేషన్,నిర్మాణ అంశాలను సరిపడ డిజైన్ చేయలేదు. అన్ని బ్యారేజీలకు కటాఫ్ వాల్ అంశాలు ఆందోళనకరంగా ఉన్నాయి. దీర్ఘకాలిక భద్రత కోసం సమిష్టిగా అన్ని విభాగాలు చర్యలు చేపట్టాలని ఎన్‌డిఎస్‌ఎ తన నివేదికలో పేర్కొంది.

# భారత్‌పైనా పాకిస్థాన్ ఆంక్షలు

>> (ఎన్ఎస్సీ) సమావేశం తర్వాత ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. కశ్మీర్‌లో జరిగిన దాడి తర్వాత భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. దీంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న పాకిస్థాన్ అత్యవసరంగా ఎన్సీసీ మీటింగ్‌ను నిర్వహించింది. పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్ ఆధ్వర్యంలో మీటింగ్ జరిగింది. ఆ భేటీలో టాప్ సివిల్, మిలిటరీ నేతలు పాల్గొన్నారు. పెహల్గామ్ ఘటన తర్వాత చోటుచేసుకుంటున్న పరిణామాలకు కౌంటర్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. పాక్ ప్రధాని కార్యాలయం తన ప్రకటనలో ప్రాంతీయ భద్రతా, జాతీయ భద్రతా పర్యావరణం గురించి పేర్కొన్నది. 1972లో కుదిరిన సిమ్లా ఒప్పందాన్ని సస్పెండ్ చేస్తున్నట్లు పాకిస్థాన్ ప్రకటించింది. దీంతో వాఘా బోర్డర్‌ను మూసివేశారు. పాక్ తీసుకున్న నిర్ణయాలు ఇవే. సింధూ జలాల ఒప్పందం రద్దును వ్యతిరేకించిన పాకిస్తాన్. నీటి మళ్లింపును యుద్ధ చర్యగా భావిస్తామని పేర్కొంది. వాఘా బోర్డర్ మూసివేస్తున్నట్లు తెలిపిన పాక్ సార్క్ వీసా మినహాయింపులు భారత్‌కు కూడా తాము రద్దుచేస్తున్నట్లుప్రకటించింది. పాక్‌లో ఉన్న భారతీయులు 48 గంటల్లో వెళ్లిపోవాలి. పాక్‌లో భారత హై కమీషన్ సభ్యుల సంఖ్య 30కి కుదిస్తున్నట్లు తెలిపింది. భారతీయ విమానాలకు తక్షణమే పాక్ ఎయిర్‌స్పేస్ మూసివేస్తున్నట్లు ప్రకటించిన పాక్ భారత్‌తో అన్ని రకాల వాణిజ్యం నిలిపివేస్తున్నట్లు తెలిపింది. పెహల్గామ్ దాడిలో తమ ప్రమేయం ఉన్నట్లు ఆధారాలు చూపాలని పాకిస్థాన్ కోరింది. ప్రపంచ దేశాలకు ఆ ఆధారాలను వెల్లడించాలని పాకిస్థాన్ డిప్యూటీ ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ ధర్ తెలిపారు. ఇవాళ ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్, ఇతరులతో కలిసి మాట్లాడారు. శ్రీనగర్‌లోకి కొందరు విదేశీయులు ఆయుధాలతో ప్రవేశించారని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని డిప్యూటీ ప్రధాని దార్ తెలిపారు. భారత ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ఆ వ్యక్తులను శ్రీనగర్‌లో దాచినట్లు పాక్ డిప్యూటీ పీఎం ఆరోపించారు. భారతీయ నిఘా సంస్థలు విదేశీయులకు సపోర్టు ఇస్తున్నాయని, ఆ విదేశీయులు భారత్‌కు ఐఈడీలు సరఫరా చేస్తున్నట్లు విదేశాంగ శాఖ మంత్రి పేర్కొన్నారు. ఒకవేళ భారత్ తమపై ఎలాంటి చర్యలకు దిగినా, దాన్ని ఎదుర్కొనేందుకు పాక్ సైనిక దళాలు సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసి భారత్ జలయుద్ధానికి పాల్పడుతోందని వ్యాఖ్యానించింది. భారత్ నిర్ణయాన్ని చట్టవిరుద్ధమైన చర్యగా అభివర్ణించింది. ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో జరిగిన ఈ ఒప్పందం నుంచి భారత్ ఏకపక్షంగా బయటకు రాలేదని తెలిపింది. సింధూ జలాల్లోని ప్రతి నీటి బొట్టుపై తమకు హక్కు ఉందని వ్యాఖ్యానించింది. ఈ చర్యను చట్టబద్ధంగా సవాల్ చేస్తామని ప్రకటించింది.

# ఠారెత్తిస్తున్న ఎండలు

>> చేసింది. సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి మినహా మిగిలిన జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని, ప్రజలు పగటిపూట అత్యవసర పనులుంటే తప్ప ఎట్టి పరిస్థితుల్లో బయటకు రావద్దని అధికారులు సూచిస్తున్నారు. తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో కాస్త ఉపశమనం పొందిన ప్రజలు, రానున్న మూడు రోజులు తీవ్రమైన వేడిమిని ఎదుర్కోవలసి ఉంటుంది. హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు రానున్న 72 గంటల్లో రాష్ట్రంలో వడగాల్పులు, అధిక ఉక్కపోత ఉంటుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలపై వడగాల్పుల ప్రభావం ఎక్కువగా ఉండనుందని వారు తెలిపారు. అధిక ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల దాటేఅవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వృద్ధులు, పిల్లలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో రానున్న మూడు రోజులు తీవ్రమైన ఉక్కపోత, ఎండలు, వడగాల్పులు తీవ్రంగా ఉండనున్నాయి. ఈ నేపథ్యంలో.. ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ప్రజలు పగటిపూట అత్యవసర పనులుంటే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచిస్తున్నారు. ఇక సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి జిల్లాలను మినహాయించి.. మిగిలిన అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయబడింది. ఈ జిల్లాల్లో కూడా వడగాల్పుల ప్రభావం ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## వారం - వర్జ్యం

**తేది : 25-04-2025, శుక్రవారం**
**శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,**
**చైత్రమాసం, ఉత్తరాయణం,**
**వసంత ఋతువు, కృష్ణ పక్షం**
కృ.ద్వాదశి ఉ.11.45
పూర్వాభాద్ర ఉ.8.53
వర్జ్యం మ.3.34-సా.5.13
దు.ఉ.8.19-9.10, 2) మ.12.32-1.23
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. జీవిత భాగస్వామి నుండి ధనలాభం.

**వృషభం:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**మిథునం:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శనం.

**కర్కాటకం :** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం.

**సింహం:** వ్యవహారాలలో విజయం సాధిస్తారు. విందు వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. జీవిత భాగస్వామి నుండి ధనలాభం పొందుతారు.

**తుల :** ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. ఉద్యోగాలు ఆశాజనకంగా ఉంటాయి. వస్తు సేకరణ.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తిచేస్తారు.

**ధనుస్సు:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. శ్రమ తప్పదు. ఆధ్యాత్మిక చింతన.

**మకరం:** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాల విషయంలో జాగ్రత్త అవసరం. ఉద్యోగాలలో చికాకులు.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**మీనం :** ముఖ్యమైన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తరుగు కింద 4 కిలోలు కోత!

>> మాల్ తుమ్మెద సొసైటీ పరిధిలో ఉన్న చినూరు ధాన్యం కొనుగోలుకేంద్రంలో నాణ్యత పేరిట తరుగు తీస్తుండడంతో చినూరు, వాడి గ్రామాల రైతులు రైస్ మిల్లర్ల తీరును నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. గురువారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తాము ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకొస్తే దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. ఔటన్ పేరుతో సొసైటీ, రైస్ మిల్లర్లు సంచికి అదనంగా ఒకటిన్నర కిలోల తరుగును అడుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని బోధన్‌హైదరాబాద్ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు.

**ధాన్యం కొనుగోల కేంద్రాల నిర్వాహకుల బెదిరింపులు**

కొనుగోలు కేంద్రాల్లో 40 కిలోల సంచికి 600 గ్రాములే అదనంగా తూకం వేయాలి. కానీ మిల్లర్లు, నిర్వాహకులు కుమ్మక్కై రెండు కిలోల రెండువందల గ్రాములు తూకం వేస్తున్నారు. అంటే 1600 గ్రాములు అదనంగా తీసుకుంటున్నారు. ఈ అదనపు ధాన్యాన్ని నింపేందుకు అన్నదాతలే సంచులు సమకూర్చాలని నిర్వాహకులు ఆదేశాలు జారీ చేస్తున్నారు. లేదంటే తూకం వేసేది లేదని పేర్కొంటున్నారు. దీంతో అన్నదాతలు చేసేదేమి లేక సంచులను నిర్వాహకులకు ఇస్తున్నారు.మంచిర్యాల జిల్లా హాజీపూర్, లక్షెట్‌పేట్,దండెపల్లి,జన్నారం, రామారెడ్డి, పోసానిపేట, ఉప్పల్ వాయి, లింగంపేట, ఎల్లారెడ్డి మండలంలోని అజామాబాద్‌లో తరుగుపై ప్రశ్నిస్తే నిబంధనల సాకుతో తూకం వేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నదాతలు పేర్కొంటున్నారు. అదనంగా తూకం వేసిన విషయాన్ని బహిరంగపరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ధాన్యం కేంద్రాల నిర్వాహకులు బెదిరింపులకు దిగుతున్నారు.

ఎండల కారణంగా ధాన్యం తూకానికి, లారీల్లో లోడ్ చేసేందుకు స్థానిక హమాలీలు ముందుకు రావడం లేదు. బీహార్ హమాలీలు వస్తేనే ధాన్యం కాంటాలు ప్రారంభమవుతున్నాయి. రామారెడ్డి మండలం గిద్దలోని ధాన్యం కొనుగోలు కేంద్రానికి 100 మందికి పైగా రైతులు ధాన్యం తెచ్చారు. 15 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ధాన్యం కాంటాలు ప్రారంభం కాలేదు. దోమకొండ మండలంలోని "లింగుపల్లి, సంగమేశ్వర్, అంబారీపేట్లలో హమాలీల కొరతతో సేకరణ ప్రారంభించలేదు. కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో 23వేల మె.టధాన్యం దిగుబడి అయ్యే అవకాశం ఉంది. ఏప్రిల్ రెండోవారం వరకు కొనుగోలు కేంద్రాలు తెరవలేదు.తెరిచినా గన్ని బ్యాగులు అందలేదు.

రైస్ మిల్లుల వద్ద అన్లోడ్ కోసం రోజుల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది. వీటన్నింటి నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు.ఎల్లారెడ్డి, కామారెడ్డి, జుక్కల్ నియోజకవర్గాలలలో హమాలీ కొరత పేరుతో అన్‌లోడింగ్ రైస్‌మిల్లుల వద్ద జాప్యంచేస్తున్నారు. కరీంనగర్, వరంగల్,ఖమ్మం,మహబూబ్‌నగర్ నల్లగొండ ఉమ్మడి జిల్లావ్యాప్తంగా గన్నీబ్యాగుల కొరత రైతును ఇబ్బంది పెడుతోంది. ధన్వాడ సింగిల్ విండో మరికల్ మండల పరిధిలోనూ విస్తరించి ఉంది. పలు గ్రామాల రైతులు గత శనివారం నుంచి గన్నీ బ్యాగుల కోసం విండో కార్యాలయానికి వస్తూ వట్టి చేతులతో వెళ్తున్నారు. శనివారం వచ్చిన గన్నీ బ్యాగులు నిమిషాల వ్యవధిలోనే ఖాళీ అయ్యాయి. దక్కని రైతులకు విండో అధికారులు ఆదివారం సెలవు కావున సోమవారం తప్పని సరిగ్గా వస్తాయని భరోసా ఇచ్చారు. దీంతో పలు గ్రామాలకు చెందిన రైతులు సోమవారం ఉదయం విండో కార్యాలయానికి వచ్చారు. సాయంత్రం వరకు ఎదురుచూసిన పంచులు రాలేదు. మళ్లీ మంగళవారం తెల్లవారుజాము నుంచే విండో కార్యాలయానికి వరుస కట్టి సాయంత్రం వరకు ఎదురుచూశారు. నిరాశే ఎదురైంది. బుధవారం రోజూ కార్యాలయం చుట్టు ప్రదక్షిణలు చేశారు. సిబ్బంది ఇపుడు అప్పుడు వస్తాయంటున్నారు తప్పా కాకపోతుండటంతో రైతులు ఆందోళవ్యక్తం చేస్తున్నారు. ధన్వాడ విండోకు సుమారుగా నాలుగున్నర లక్షల గన్ని బ్యాగులు అవసరం పడుతుండగా, ఇప్పటి వరకు లక్ష మాత్రమే అందజేశారు. గన్నీ బ్యాగుల కొరత విషయాన్ని బుధవారం భూభారతి సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్ దృష్టికి రైతులు తీసుకెళ్లారు. దీనితో పాటు లారీల కొరత ఉందన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. సంచుల కథ ఇలా ఉంటే లారీలు రావడంలేదు. కాంట్రాక్టు పొందిన గుత్తేదారు సరిపడా లారీలను ఉంచడం లేదు. అప్పుడప్పుడు వస్తున్న లారీలను సైతం పలుకుబడి ఉన్నవారే మళ్లించుకుంటున్నారు.ట్రాక్టర్లతో తరలించినా.. పలువురు రైతులు లారీలపై ఆశ పెట్టుకోకుండా ట్రాక్టర్లతో దాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నారు. మిల్లుల వద్ద వాహనాలు బారులు తీరి ఉంటుండటంతో అన్లోడుకు రెండు నుంచి మూడు రోజులు పడుతోంది. ఒక రోజుకు బాడుగ మాట్లాడి తీసుకెళ్లే రెండు, మూడు రోజులు కిరాయి చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని రైతులు వాపోతున్నారు. ధాన్యం బాగా ఎండినా లారీలు రాలేక. గన్నీ సంచులు అందక అమ్ముకోలేకపోతున్నారు.

# వెంటాడి వెన్నువిరిచేస్తాం

>> పాల్గొన్న మోదీ, పహల్గాం ఉగ్రదాడిపై తొలిసారి మాట్లాడారు. ఉగ్రవాదులకు కలలో కూడా ఊహించని శిక్ష విధిస్తామని హెచ్చరించారు. ఉగ్రదాడికి పాల్పడిన వారు భారీ మూల్యం చెల్లించుకుంటారని పేర్కొన్నారు. తొలుత తన ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు ప్రధాని నివాళులర్పించారు. మోదీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి ఘటించారు.

కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉందని మోదీ తెలిపారు. క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయిందని, ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడని అన్నారు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతి ఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయని చెప్పారు. బాధితులకు న్యాయం చేసేందుకు ప్రతి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉందని చెప్పారు. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారని మోదీ హెచ్చరించారు. ఏ ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధానిమోడీ నొక్కిచెప్పారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్నవారికి కలలోకూడా ఊహించనివిధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. అదే సమయంలో భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని నరేంద్ర మోదీ కృతజ్ఞతలు తెలిపారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ తమకు అండగా నిలిచారని అన్నారు. వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఉగ్రవాదంతో భారత ఐకమత్య స్ఫూర్తిని బద్దలుకొట్టలేరని మోదీ స్పష్టం చేశారు. ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసే సమయం వచ్చింది. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్లమంది ప్రజలు విరిచేస్తారని ప్రధాని గట్టిగా హెచ్చరించారు. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి ట్రాక్‌చేసి శిక్షిస్తామని భారతీయులకు హామీ ఇస్తున్నానని మోదీ పేర్కొన్నారు. ఈ విపత్కర స్థితి ఎదుర్కొనేందుకు దేశం మొత్తం ఏకతాటిపై ఉందని అన్నారు. ఏప్రిల్ 22న పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు జరిపిన దాడిలో 26 మంది మరణించిన విషయం తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన వారు పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు ముష్కరులు.



గురువారం గాంధీభవన్ వద్ద పిసిసి చీఫ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన పలువురు బిఆర్ఎస్ నేతలు

# కాంగ్రెస్‌లో చేరుతున్నారు

>> టిపిసీసీ చీఫ్ సమక్షంలో పార్టీలోకి డా.పొనుగోటి సోమేశ్వర్ రావు కాంగ్రెస్‌లో చేరినారు. టిపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తొర్రూరు మండల అభివృద్ధి కమిటీ చైర్మెన్, నియోజకవర్గ స్థాయి నాయకుడు డా.పొనుగోటి సోమేశ్వర్ రావు ఆధ్వర్యంలో సుమారు 500 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి టిపిసిసి చీఫ్ బి. మహేష్ కుమార్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు క్లీన్ స్వీప్ చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పనితీరు నచ్చకపోవడముతో కాంగ్రెస్ లో చేరానని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో గతఅసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘోర పరాజయం పాలైనప్పటికీ. పాలకుర్తి నియోజకవర్గం నాయకుడు ఎలాంటి సమీక్షలు నిర్వహించకుండా, కనీసం బిఆర్ ఎస్ పార్టీ సంస్థగత నిర్మాణం చేపట్టకుండా, గ్రామాల, మండలాల్లోని కార్యకర్తలను నిరుత్సాహపరిచే రీతిలో వ్యవహరించడంతో విసుగు చెందానని అందుకే పార్టీ మారుతున్నానని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, సేవా దృక్పథంతో అమెరికా నుంచి వచ్చి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి పాలకుర్తి నియోజకవర్గంలో అఖండ మెజార్టీతో గెలుపొందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి నిర్ణయించుకున్నాను. వారి సారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని భావించి పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. నాతో పాటుగా పార్టీలో చేరిన మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, ముఖ్య నాయకులందరికీ పార్టీలో సమచిత స్థానం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

# నేడు భారత్ సమ్మిట్

>> ఉపయోగపడుతుందని తెలిపారు.కాంగ్రెస్ మూల సిద్ధాంతమైన జెండర్, యూత్, న్యాయ మూల సిద్ధాంతాలు వివరించి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చామని.. వాటిని ఈ ప్రపంచానికి చాటేందుకు ఈ సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది అన్నారు. ప్రపంచశాంతి, అహింస, న్యాయం, పెట్టుబడులే లక్ష్యంగా ఈ సమ్మిట్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమ్మిట్‌కి ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే నాయకులు, నిపుణులకు తెలంగాణ ప్రభుత్వ విజన్ గురించి వివరిస్తామని.. ఇందిరా మహిళ శక్తి బజార్లు, గ్రామాల్లో ఉపాధి కల్పన తదితర అంశాల గురించి చెబుతామని అన్నారు. ఎకనమిక్ జస్టిస్, సోషల్ జస్టిస్, పొలిటికల్ జస్టిస్, జెండర్ జస్టిస్, ఎకలాజికల్ జస్టిస్, యూత్ జస్టిస్, పీస్ జస్టిస్ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

**తెలంగాణను ప్రపంచానికి రోల్ మోడల్‌గా చూపేందుకే: మహేశ్‌కుమార్‌గౌడ్**

భారత్ సమ్మిట్‌కు 100 దేశాలకు పైబడిన ప్రభుత్వ అధినేతలు,ఎంపీలు,జాతీయ పార్టీల నాయకులు,కార్పొరేట్ దిగ్గజాలతో కలిసి మొత్తంగా 450 మంది ప్రపంచ వ్యాప్తంగా ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యే అవకాశం ఉందని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ మూల సిద్ధాంతాలు అయిన అహింసా సత్యం న్యాయం ప్రజాస్వామ్యం వంటి అంశాలపై భారత్ సమ్మిట్‌లో చర్చిస్తారని తెలిపారు.రాహుల్‌గాంధీ ఆలోచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ దేశాలకు చెందిన ప్రతినిధులను వివిధ అంశాలపై రెండు రోజుల పాటు చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానం పలుకుతుందన్నారు.

**భారత్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన భట్టి విక్రమార్క,మినాక్షి,మహేశ్**

హెచ్‌ఐసిసిలో భారత్ సమ్మిట్ ఏర్పాట్లను గురువారం సాయంత్రం టిపిసి అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్, ఎఐసిసి ఇన్‌చార్జ్ మినాక్షి నటరాజన్,డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్, ఎఐసిసి కార్యదర్శి విశ్వనాథ్ తదితరులు పర్యవేక్షించారు.

# సంపూర్ణ మద్దతు

>> లక్ష్యంతోనే పహల్గాం ఉగ్రదాడిజరిగింది. ఈ ఘటన తదనంతరం తీసుకున్న చర్యలను రక్షణమంత్రిరాజ్‌నాథ్ సింగ్ అఖిలపక్ష నేతలకు వివరించారు. ఉగ్రదాడికి దారితీసిన లోపాలు అవిపునరావృతం కాకుండా తీసుకుంటున్న చర్యలపై ఇంటెలిజెన్స్ బ్యూరో, కేంద్ర హోంశాఖ అధికారులు వివరించారు. ఉగ్రవాదంపై పోరులోప్రభుత్వం వెన్నంటే ఉన్నట్లు అన్ని పార్టీలనేతలు చెప్పారని కిరణ్‌రిజిజు చెప్పారు. పార్లమెంట్ కాంప్లెక్స్ భవనంలో కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన ఈ కీలక భేటీ జరిగింది. సమావేశానికిముందు ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా నేతలందరూ నిలబడి రెండునిమిషాలపాటు మౌనం పాటించారు.

కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా, కేంద్ర మంత్రులు జైశంకర్, నిర్మలా సీతారామన్, కిరణ్‌రిజిజు, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, లోక్‌సభలోప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ సహా ఆయా పార్టీలకు చెందిన ముఖ్యనేతలు పాల్గొన్నారు. పహల్గాం ఉగ్రదాడిని అందరూ ముక్తకంఠంతో ఖండించామని కేంద్రం తీసుకునే ఏ చర్యకైనా పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చినట్లు రాహుల్‌గాంధీ తెలిపారు. కాశ్మీర్‌లో శాంతియుత పరిస్థితుల కోసం కేంద్రం తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేసామని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అన్నారు.

ఉగ్రవాదంపై పోరులో ప్రభుత్వం వెన్నంటే ఉంటామని, ప్రధానిమోడీ వీలైనంత త్వరగా అన్నిపార్టీల అధ్యక్షులతో సమావేశంనిర్వహించాలని డిమాండ్‌చేసినట్లు టిఎంసి ఎంపి సుదీప్ బందోపాధ్యాయ అన్నారు.

# కొవ్వొత్తుల ర్యాలీ

>> తెలుపుతూ తీర్మానాన్ని ఆమోదించింది. ఇందులో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, ఎంపీలు పాల్గొన్నారు. సీడబ్ల్యూసీ వివరాలను ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో 25న అంటే శుక్రవారం దేశవ్యాప్తంగా కొవ్వుత్తులతో ర్యాలీ చేపట్టనున్నట్లు వెల్లడించారు. త్వరలో ప్రారంభమయ్యే అమర్‌నాథ్ యాత్ర నేపథ్యంలో భక్తుల భద్రతపై దృష్టి సారించాలని సూచించారు. కాంగ్రెస్ డిమాండ్‌ను అంగీకరిస్తూ కేంద్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ అంశం తీవ్రత దృష్ట్యా దీనికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరు కావాలని ఆశిస్తున్నాం. ఇది నేరుగా మన ఐక్యత, భద్రతపై దాడిగా భావించాలి. ఈ క్రమంలోనే దాడిపై అన్ని కోణాలపైనా సీడబ్ల్యూసీ సమావేశంలో చర్చించామని కాంగ్రెస్‌నేత పవన్ ఖేడా తెలిపారు. మరోవైపు జమ్మూకశ్మీర్ ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించింది. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అధ్యక్షతన పార్లమెంటు భవనంలో ఈ భేటీ జరగనున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఉగ్రదాడి ఘటన, తీసుకున్న చర్యలను కేంద్ర ప్రభుత్వం వివరించనుంది. ఉగ్రదాడి ఘటనపై అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు డిమాండ్ చేసిన నేపథ్యంలో ఈ భేటీ జరగనుంది. ఇప్పటికే ఈ భేటీపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్ వివిధ పార్టీల నేతలతో మాట్లాడినట్లు ప్రభుత్వ వర్గాలు చెప్పాయి.

# ఎప్ సెట్‌కి 3,06,796 దరఖాస్తులు

>> నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు .. తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్నారు. ఈసారి మొదటిసారిగా విద్యార్థులకు జారీ చేసిన హాల్ టికెట్లపై క్విక్ రెస్పాన్స్(క్యూఆర్) కోడ్‌ను ముద్రించారు. క్యూఆర్ కోడ్ మూలంగా విద్యార్థులు తమ పరీక్షా కేంద్రాలను తెలుసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు. విద్యార్థులు చేయాల్సిందల్లా హాల్ టిక్కెట్లపై ముద్రించిన క్యూఆర్ కోడ్‌ను స్మార్ట్‌ఫోన్‌తో స్కాన్ చేయడం. స్కాన్ చేసిన తర్వాత గూగుల్ మ్యాప్స్ అప్లికేషన్‌లో ఒక లింక్ తెరుచుకుంటుంది, ఇది విద్యార్థులు తమ పరీక్షా కేంద్రాలకు వారి రూట్ మ్యాప్‌ను వీక్షించడానికి వీలు కల్పిస్తుంది. దాంతోపాటు ట్రాఫిక్‌ను పరిగణనలోకి తీసుకుని వారి కేంద్రం ఎంత దూరంలో ఉంది.. అక్కడికి చేరుకోవడానికి ఎంత సమయం పడుతుందో కూడా విద్యార్థులు నిర్ధారించుకోవడానికి అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. పరీక్షల సందర్భంగా నిమిషం నిబంధనను అమలు చేయనున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు రాసే విద్యార్థులకు ఈ నెల 19 నుంచి.. ఇంజనీరింగ్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఈ నెల 22 నుంచి హాల్ టికెట్ల డౌన్‌లోడ్‌కి అవకాశం కల్పించారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

: fb.com/vaartha Digital

చార్‌ధామ్ యాత్రకోసం భారీ బందోబస్తు

అమెరికాలో భారత్ విద్యార్థులకు ఊరట

9

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

25-4-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 83 పేజీలు: 10+4 వెల: 6.50

## తారెత్తిస్తున్న ఎండలు



### మూడు రోజుల్లో పెరగనున్న ఉష్ణోగత్రలు

**బయటకు రాకుండా ఉంటే మంచిదంటున్న అధికారులు**

**పలు జిల్లాలకు రెడ్అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ**

**హైదరాబాద్, ఏప్రిల్ 24,ప్రభాతవార్త:** రానున్న మూడు రోజుల్లో తెలంగాణలో తీవ్రమైన వడగాల్పులు, ఉక్కపోత ఉంటాయని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉత్తర తెలంగాణ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ >>2

## 'ఉగ్ర'మూకలు ఎక్కడున్నా వెంటాడి

# వెన్నువిరిచేస్తాం..



### ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకలిస్తాం..

ఇది పర్యాటకులపై దాడి కాదు.. భారత్ ఆత్మపై జరిగిన దాడి..

ఈ విపత్కర పరిస్థితి ఎదుర్కొనేందుకు దేశం దృఢ సంకల్పంతో ఉంది: బీహార్‌లో ప్రధాని మోడీ హెచ్చరికలు

**మధుబని(బీహార్), ఏప్రిల్ 24:** పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడ్డ ముష్కరులకు ఊహించని రీతిలో శిక్షిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకలిస్తామని, వారిని మట్టిలో కలిపి సమయం ఆసన్నమైందన్నారు. ఇది పర్యటకులపై జరిగిన దాడి కాదని, భారత్ ఆత్మపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, వెంటాడి భారత్ హతమారుస్తుందని స్పష్టం చేశారు. గురువారం బిహార్ మధుబనిలో పంచాయతీరాజ్ దినోత్సవంలో >>2

# నేడు భారత్ సమ్మిట్



గురువారం హైదరాబాద్‌లో మీడియాతో డి.సిఎం భట్టి, మంత్రి ఉత్తమ్

### రెండు రోజులు కొనసాగనున్న భేటీ

ఖర్గే, రాహుల్, ప్రియాంకలకు పిలుపు

100 దేశాల నుంచి 450 మందికి ఆహ్వానం: డి.సిఎం భట్టి విక్రమార్క

సమ్మిట్ ఏర్పాట్లను సమీక్షించిన ముఖ్యమంత్రి రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్.ఏప్రిల్24:** ప్రోగ్రెసివ్ ఆలోచనలో తెలంగాణను ప్రపంచానికి ఒక మోడల్‌గా చూపడానికి భారత్ సమ్మిట్ గొప్ప కార్యక్రమంగా భావించి ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. కాంగ్రెస్ మూల సిద్ధాంతాలు అయినా అహింసా సత్యం న్యాయం ప్రజాస్వామ్యం వంటి అంశాలపై 100 దేశాలకు పైబడిన ప్రభుత్వ అధినేతలు, ఎంపీలు, జాతీయ పార్టీల నాయకులు, కార్పొరేట్ దిగ్గజాలు, థింక్ ట్యాంకర్స్ మొత్తంగా 450 మంది ప్రపంచవ్యాప్తంగా ప్రతినిధులు సమావేశానికి హాజరవుతారని తెలిపారు. శుక్రవారం నుంచి హైదరాబాద్‌లో జరిగే భారత్ సమ్మిట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామని ప్రకటించారు. గురువారం మధ్యాహ్నం భారత్ సమ్మిట్ ఏర్పాట్లపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సిఎం రేవంత్‌రెడ్డి సమీక్షించారు. సాయంత్రం డిప్యూటీ ఇసిఎం భట్టి విక్రమార్క హెచ్ఐసిసిలో రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడుతూ భారత్ సమ్మిట్ కార్యక్రమాలను వివరించారు. ఈ సమ్మిట్ కార్యక్రమానికి ఎఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించినట్లు తెలిపారు. 100కు పైగా దేశాల నుంచి 450 మంది ప్రతినిధులను ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఆనాడు ప్రపంచవ్యాప్తంగా అమెరికా, రష్యా రెండు బలమైన శక్తులు కోల్డ్ వార్ చేస్తుండగా.. ఎదుగుతున్న భారతదేశం అలీన విధానాన్ని తీసుకుని ముందుకు వెళ్లిందని పేర్కొన్నారు. భారతదేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీగా కాంగ్రెస్ నిలబడిందని చెప్పారు. అలీన విధానాన్ని నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు ముందుకు తీసుకువెళ్లే అని తెలిపారు.రాహుల్ గాంధీ ఆలోచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ దేశాలకు చెందిన ప్రతినిధులను వివిధ అంశాలపై 2 రోజులపాటు చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించిందని వివరించారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర అభివృద్ధి, వనరులు, చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి వివరించేందుకు ప్రత్యేక స్లాట్ కేటాయించామని తెలిపారు. ప్రపంచ పటంలో హైదరాబాదును నిలిపేందుకు ఈ సమ్మిట్ >>2



### భారత్‌పైనా పాకిస్థాన్ ఆంక్షలు

**న్యూఢిల్లీ:** పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో వాఘా బోర్డర్‌ను మూసివేస్తున్నట్లు పాకిస్తాన్ ప్రకటించింది. నేషనల్ సెక్యూటీ కమిటీ >>2

## సంపూర్ణ మద్దతు

### అఖిలపక్ష భేటీలో పాల్గొన్న కాంగ్రెస్, టిఎంసి, మజ్లిస్



గురువారం అఖిలపక్షభేటీలో పాల్గొన్న కేంద్ర మంత్రులు, కాంగ్రెస్, టిఎంసి, మజ్లిస్ నేతలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకుంటామని అఖిలపక్ష నేతలకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. పహల్గాం ఉగ్రదాడిపై నిర్వహించిన అఖిలపక్షం సమావేశం వివరాలను కేంద్ర మంత్రి కిరణ్‌రిజిజు వెల్లడించారు. జమ్ముకాశ్మీర్ ఆర్థికవ్యవస్థ పుంజుకుని పర్యాటకం వృద్ధిచెందుతున్న సమయంలో స్థానిక పరిస్థితులను ప్రభావితంచేసే >>2

## మేడిగడ్డ బ్లాక్‌లను పూర్తిగా పరీక్షించాలి



సిఎస్‌కు నివేదికను మెయిల్ చేసిన ఎన్‌డిఎస్ఎ చైర్మన్ అనిల్ జైన్

కమిషన్ కార్యాలయానికి వచ్చిన జస్టిస్ పినాకి చంద్ర ఘోష్

కెసిఆర్, హరీష్, రాజేందర్‌లను విచారించే యోచనలో కమిషన్

**హైదరాబాద్, ఏప్రిల్ 24ప్రభావార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు ఆనకట్టలకు సంబంధించిన అంశాలపై ఎన్‌డిఎస్‌ఏ నివేదికను రూపొందించింది. మేడిగడ్డ, అన్నారం,సుందిళ్ల ఆనకట్టలపై అధ్యయనం చేసి నిపుణుల కమిటీ... తుది నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి ఎన్‌డిఎస్‌ఏ చైర్మన్ అనిల్ జైన్ లేఖ రాశారు. గురువారం ఆ నివేదికను సిఎస్ కార్యాలయానికి మెయిల్ చేసినట్లు సమాచారం.బ్యారేజీల నిర్వహణ లోపాలే సమస్యలు తెచ్చిపెట్టాయని,మేడిగడ్డలోని బ్లాక్‌లను పూర్తి స్థాయిలో పరీక్షించాలని నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. మేడిగడ్డ బ్లాక్ 7లో సమస్య చాల తీవ్రంగా ఉందని,ఇక్కడ పెద్ద రంధ్రాలు పడ్డాయని వెల్లడించినట్లు తెలుస్తోంది. కాగా, గురువారం కమిషన్ >>2

# కొత్త సిఎస్ ఎవరు?



### 30న శాంతికుమారి ఉద్యోగ విరమణ

ప్రయత్నాలు ముమ్మరం చేసిన స్పెషల్ సిఎస్‌లు

రామకృష్ణారావుపై మొగ్గు చూపుతున్న సిఎం రేవంత్?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్24:** కాబోయే తెలంగాణ ప్రభుత్వ కొత్త చీఫ్ సెక్రటరీ ఎవరనేదానిపై ఐఎఎస్ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది.కొత్త సీఎస్ పోస్ట్ కోసం పరిశీలనలో పలువురి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్న శాంతికుమారి ఈనెల 30వ తేదీన ఉద్యోగ విరమణ చేయనున్నారు. శాంతికుమారి స్థానంలో కొత్త సీఎస్ ఎవరు వస్తారన్నది అధికారులం దరిలోనూ ఆసక్తి రేపుతోంది. స్పెషల్ సిఎస్‌లుగా ఉన్నవారిలో కొందరు ఐఎఎస్ ఆఫీసర్లు ఇప్పటి నుంచే సిఎస్ పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. సీనియర్ ఐఎఎస్‌లతోపాటు ప్రభుత్వ కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషించిన ఉన్నతాధికారులు కూడా ఈ ఉన్నత పదవి కోసం పోటీ పడుతున్నట్టు సమాచారం. ఈ రేసులో జయేశ్‌రంజన్, వికాస్‌రాజ్, రామకృష్ణారావు, శశాంక్ గోయల్ ముందు వరుసలో ఉన్నట్టు సమాచారం అందుతోంది. సీనియర్ ఐఎఎస్ ఆఫీసర్ శాంతికుమారి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎస్‌గా నియమితులయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆమెను మారుస్తారనే ప్రచారం జరిగింది. అయితే రేవంత్ ప్రభుత్వం ఎలాంటి మార్పు లేకుండా శాంతి కుమారినే చీఫ్ సెక్రటరీగా కంటిన్యూ చేస్తూ వస్తోంది. కాగా, 1991 బ్యాచ్ ఐఎఎస్ అధికారి అయిన రామకృష్ణారావు ఈ ఆగస్టులో పదవీ విరమణ చేయనున్నారు. ప్రస్తుతం ఫైనాన్స్ స్పెషల్ సిఎస్‌గా ఆయన కొనసాగుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉండగా, ప్రభుత్వానికి అవసరమైన నిధులను సమకూర్చడంలో ఆయన కీలకంగా వ్యవహరించినట్లు పేరుంది.దీంతో రామకృష్ణారావు వైపే కాంగ్రెస్ ప్రభుత్వం మొగ్గు చూపు తున్నట్లు తెలుస్తోంది.1992 బ్యాచ్ ఐఎఎస్ అధికారి జయేశ్ రంజన్ ప్రస్తుతం ఐటీ, ఇండస్ట్రీస్ స్పెషల్ సిఎస్‌గా కొనసాగుతున్నారు. ఈయన పేరు కూడా సిఎస్ రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది.

### రాష్ట్రంలో హై అలర్ట్

భారత్ సమ్మిట్, మిస్ వరల్డ్ పోటీల క్రమంలో పూర్తి భద్రత

6

### సీతమ్మసాగర్, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్‌కు 'సాంకేతిక' కమిటీ అంగీకారం



గురువారం న్యూఢిల్లీలో సిడబ్ల్యుసి సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు ఖర్గే. చిత్రంలో సోనియా, రాహుల్, కెసి వేణుగోపాల్ తదితరులు

## 'ఉగ్ర'దాడికి నిరసనగా కాంగ్రెస్ కొవ్వొత్తుల ర్యాలీ

### ఎఐసిసి వర్కింగ్ కమిటీ సమావేశంలో నిర్ణయం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** జమ్ము కశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా కాంగ్రెస్ అభిప్రాయపడింది. ఇందులో పాకిస్థాన్ ప్రధాన సూత్రధారని దుయ్యబట్టింది. ఇది నేరుగా ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించిన కాంగ్రెస్, ఉగ్రదాడిపై సమగ్ర విచారణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఐక్యంగా ఉండాల్సిన ఇలాంటి సమయంలో విభజనను ప్రోత్సహించేలా బిజెపి వ్యవహరిస్తుందని విమర్శించింది. జమ్ము కశ్మీర్ ఉగ్రదాడి నేపథ్యంలో కాంగ్రెస్ అత్యున్నత విధాయక మండలి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమైంది. ఉగ్రదాడిలో మరణించిన వారికి సంతాపం >>2

## ఎప్ సెట్‌కి 3,06,796 దరఖాస్తులు



### అపరాధ రుసుంతో ముగిసిన దరఖాస్తు గడువు

29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు

మే 2 నుంచి 4 వరకు ఇంజినీరింగ్

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్ సెట్-2025కి దరఖాస్తు గడువు గురువారం(ఏప్రిల్ 24)తో ముగిసింది. అపరాధ రుసుం రూ. 500తో దరఖాస్తు చేయడానికి గడువు ముగిసింది. గురువారం సాయంత్రం వరకు 3,06,796 మంది ఎప్ సెట్‌కి దరఖాస్తు చేశారు. వారిలో ఇంజనీరింగ్‌కి 2,20,049 దరఖాస్తులు రాగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 86,493 దరఖాస్తులు వచ్చాయి. రెండింటికి 254 దరఖాస్తులు వచ్చినట్టు ఎప్ సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్, జేఎన్‌టియూ రెక్టార్ ప్రొఫెసర్ విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎప్ సెట్-2025 నిర్వహణకి సంబందించి అన్ని ఏర్పాట్లు చేసినట్టు వారు తెలిపారు. ఈనెల29,30 తేదిల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను.. మే 2 నుంచి 4 వరకు ఇంజనీరింగ్ పరీక్షలను నిర్వహించనున్నట్టు తెలిపారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకు 112 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఇంజనీరింగ్ పరీక్షలకు 124 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను రెండు సెషన్‌లలో >>2

## తరుగు కింద 4 కిలోలు కోత!



### అస్తవ్యస్తంగా యాసంగి ధాన్యం సేకరణ

గన్నీబ్యాగుల కొరత.. సకాలంలోని రాని లారీలు

**ట్రాక్టర్‌తో ధాన్యం తెచ్చినా అన్‌లోడింగ్ జాప్యంతో పెరుగుతున్న బాడుగ**

**హైదరాబాద్, ఏప్రిల్ 24,ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా యాసంగి వరి ధాన్యం కొనుగోలు అస్తవ్యస్తంగా మారింది. పలుకేంద్రాలలో రైతులు గన్నీబ్యాగుల కోసం ఎదురుచూస్తున్నారు. మరి కొన్ని చోట్ల గన్నీ బ్యాగులు పొంది ధాన్యం నింపగా లారీలు రావడంలేదు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించకపోవడంతో రైతులకు ఏటా ఇబ్బందులు తప్పడం లేదు. నిబంధనలను అవకాశంగా చేసుకుని నిర్వాహకులు, మిల్లర్లు కలిసి దోపిడీకి పాల్పడుతున్నారు. గతానికి భిన్నంగా రాష్ట్రవ్యాప్తంగా పలు కేంద్రాల్లో ప్రస్తుత సీజన్లో క్వింటాలుకు ఏ అదనంగా నాలుగు కిలోలు తరుగు తీస్తున్నారు. తెలంగాణలో 8329 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 70.13లక్షల మె.ట ధాన్యం సేకరణ చేయాలని ఘనంగా లక్ష్యంపెట్టుకొన్నారు. సూర్యపేట, నిజామాబాద్,కామారెడ్డి జిల్లాలో వందకు వందశాతం కొనుగోలు కేంద్రాలు తెరిచినా మౌళిక సమస్యలు తీర్చడంలో విఫలమైనారు. దీనితో రైతులు రోడ్కెక్కుతున్నారు. వ్యవసాయ విస్తరణ అధికారుల చేతనే ధాన్యం సగటు నాణ్యతా ప్రమాణాలు నిర్ధారించినా మిల్లర్లు తరుగు తీస్తూ రైతును దోపిడికి గురిచేస్తున్నారు.ధాన్యం మర ఆడిస్తే క్వింటాల్‌కు 60 కిలోలు మాత్రమే బియ్యం దిగుమతి అవుతోందని రైసుమిల్లర్లు వాదిస్తున్నారు. మరపట్టిన తరువాత బియ్యం ఎంత ఇవ్వాలో ప్రభుత్వం ఖచ్చితంగా చెప్పదు రైతు మాత్రం నిరంతరం దోపిడికి గురికాక తప్పడంలేదు దీనితో రైతులు రైసు మిల్లర్లు ఘర్షణ పడాల్సివస్తున్నది. కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలంలోని >>2

### బిఆర్ఎస్ పనితీరు నచ్చకనే కాంగ్రెస్‌లో చేరుతున్నారు

**పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్**

**పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఖాళీ: ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి**

**హైదరాబాద్, ఏప్రిల్24,ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యాక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ముఖ్యంగా బిఆర్ఎస్ పనితీరు నచ్చక ఆపార్టీ నుంచి అత్యధికులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం గాంధీభవన్‌లోఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డికి మద్దతుగా >>2


వార్త

నేరం చేసిన వాడిని శిక్షించడమే ప్రధానం కాదు. ఆ నేరం చేయడానికి ఏ పరిస్థితులు అతణ్ణి పురికొల్పాయో వాటిని తొలగించడం ప్రధానం.

-ఎమ్.ఎస్.రాయ్

# తెలుగును నిర్లక్ష్యం చేయొద్దు

మాతృభాషను సంరక్షించుకోవాల్సిన అవసరం, అవశ్యకత గురించి పెద్దలు పదేపదే చెబుతుంటారు. అమ్మభాషలో ఉన్న ఆత్మీయత, ఆనందం మరెందులోనూ లభించదని తెలియనివిషయం కాదు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో భాషలకు లిపి లేకపోవడం విద్యారూపంలో అందించే ప్రయత్నం చేయకపోవడంతో కాలగర్భంలో కలిసిపోయాయి. ఒకనాడు సంస్కృతం, ప్రాకృతం, అరబిక్, పార్శీ, ఉర్దూ, పోర్చుగీస్, ఇంగ్లీష్‌తోసహా అనేక భాషల ప్రాభవాన్ని తట్టుకొని నిలబడగలిగిన తెలుగుకు ప్రస్తుతం ఆశించిన మేరకు ఆదరణ లభించడం లేదేమోననిపిస్తున్నది. మాతృభాషను తెలుగుపై పాలకులకు అభిమానం, ప్రేమావాత్సల్యం లేదనుకోలేం. తెలుగుకు ఉన్న ప్రాముఖ్యతను చాటిచెప్పేందుకు ప్రపంచవ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. ఇదంతా తెలుగుభాషపై ఉన్న మక్కువను చాటేందుకు తెలుగును నలుదిశలా వ్యాప్తిచేసేందుకు చేస్తున్న ప్రయత్నాలే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. కానీ మరొకపక్కతెలుగు రాష్ట్రాల్లోనే క్షేత్రస్థాయిలో ఇంగ్లీషు మోజులో పడి తెలుగుకు తీరని అన్యాయం చేస్తున్నారనే వాదనను కొట్టివేయలేం. ఇప్పుడు కొత్తగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా తెలుగుకు బదులు సంస్కృత భాషను ప్రవేశపెట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించడంపట్ల తెలుగు భాషాప్రియులు ఆవేదన చెందుతున్నారు. పాఠశాల స్థాయిలో ఒక సబ్జెక్టుగా ఉన్న తెలుగుకు ఆపై ఉన్నతస్థాయి చదువుల్లో ఎలాంటి చోటు లేకుండాపోయింది. కేవలం మార్కుల కోసమే ఇంటర్మీడియేట్ స్థాయిలో తెలుగు స్థానంలో మరొక భాషను ఎంచుకునే ధోరణులు పెరిగిపోవడంతో విద్యార్థులకు ఏ భాషారాని పరిస్థితినెలకొంది. తాజాగా ప్రభుత్వజూనియర్ కళాశాలలో ద్వితీయ భాషగా సంస్కృతాన్ని ప్రవేశపెట్టాలని తెలంగాణ ఇంటర్‌బోర్డు నిర్ణయించింది. దీంతో ఇంటర్మీడియేట్ స్థాయి నుంచే తెలుగు పూర్తిగా కనుమరుగైపోతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు అన్ని ప్రైవేట్, కార్పొరేట్ ఇంటర్మీడియేట్ కాలేజీల్లో మార్కుల కోసంఅంటూ పిల్లలను సంస్కృతం, ఇతర భాషలవైపు మళ్లిస్తున్నారు. మాతృభాషను పూర్తిగా విస్మరిస్తున్నారు. పోని ఆ భాషలైనా సమగ్రంగా నేర్చుకునే విధంగా బోధిస్తున్నారంటే అదికూడా లేదు. బట్టీపట్టిన పది, పన్నెండు పదాలను పరీక్షల్లో రాసి మమ అనిపించినా నూటికితొంభై మార్కులకుపైగా వేసేస్తున్నారు. వాస్తవంగా ఆ భాషల్లో సొంతంగా నాలుగైదు వ్యాఖ్యలు సమగ్రంగా రాయడం, చదవడం రావడం లేదు. ఇది అందరికి తెలిసిందే. ఆసక్తి మేరకు ఏ భాష అయినా నేర్చుకోవచ్చు. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. కానీ కేవలం మార్కుల కోసమే అమ్మభాషను కనుమరుగు చేయడం న్యాయం కాదు. అంతేకాదు తెలుగు భాషకు జరుగుతున్న ద్రోహం అందువల్ల సామాన్యులు పడుతున్న ఇబ్బందుల గురించి ఆలోచిస్తే ఆవేదన కలుగకతప్పదు. ఇదంతా పరాయి ప్రభువులు ఎవరో చేస్తున్నదికాదు. ఉభయ రాష్ట్రాల్లో తెలుగు ప్రజల ప్రతినిధులమని చెప్పుకుంటున్న నేతలే కావడం విచారకరం. ప్రపంచ బ్యాంకు గ్లోబల్ విలేజ్‌గా మారిపోయిన మాట వాస్తవమే కావొచ్చు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు, తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలా అని ప్రశ్నించేవారు ఉన్నారు. అభివృద్ధివైపు పరుగులు పెట్టొదని చెప్పడం లేదు. అన్య భాషలను ద్వేషించమని అనడంలేదు. కానీ మాతృభాషపై అభిమానం పెంచుకోవడం తప్పుకాదు. వాస్తవంగా తెలుగు రాష్ట్రాల్లో మమ్మీడాడీ చదువులు ఆరంభమైన తర్వాత తెలుగులో బోధనక్రమేపీ తగ్గిపోతున్నది. తెలుగులో బోధించే ప్రభుత్వ ఎయిడెడ్ విద్యాసంస్థలు దాదాపు మూతపడ్డాయనే చెప్పొచ్చు. ఇంగ్లీషు చదివించడం స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగు మాట్లాడేవారిని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం చిన్నచూపు చూడడం పరిపాటి అయింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హిందీతో పోటీపడిన తెలుగు దేశంలోనే అప్పట్లో రెండో అతిపెద్ద భాషగా గుర్తింపు పొందింది. తమిళ, కన్నడ, మళయాలం వంటి వాడుకలో ఉన్న భాషల్లో తెలుగుది ప్రత్యేక స్థానంగా చెప్పొచ్చు. ఒకప్పుడు రాజ్యాలేలిన భాషలు క్రమేపీ కనుమరుగయ్యే పరిస్థితికి చేరుకుంటున్నాయి. ఇంతటి సుదీర్ఘచరిత్ర కలిగిన తెలుగును 1966 మే పధ్నాలుగు ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో అధికార భాషగా గుర్తించారు. పరిపాలనకు సంబంధించి ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ తెలుగులో ఉండాలనినిర్దేశించారు. ప్రాథమిక స్థాయి నుంచే తెలుగు బోధనకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్నోఉపన్యాసాలు ఇస్తారు. తెలుగు రాష్ట్రాల్లో తెలుగులో తమ భావాలనుస్పష్టంగా చెప్పగలిగినా ఆంగ్లంలో వ్యక్తం చేసేంత పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తున్నారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటం నమూషిగా భావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. తెలుగు భాష అమలుకు ఎన్నో చట్టాలుచేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. దశాబ్దాలు దాటిపోయినా అవి అమలుకు నోచుకోవడం లేదు. పేరుకు అధికార భాషాసంఘాన్ని ఏర్పాటు చేశారు. ఏవో నామమాత్రపు అధికారాలు తప్ప కనీసం కార్యాలయంలో తెలుగును అమలుచేయని అధికారులపై చర్యలు తీసుకునే అధికారాలను కట్టబెట్టలేదు. ప్రభుత్వ శాఖలన్నింటిల్లోనూ తెలుగు అమలుకు చిత్తశుద్ధితో కృషిచేస్తే సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుంది. సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి తెలుగు గురించి గొప్పలు చెప్పుకోండి, కానీ ఆ తెలుగుకు పుట్టినిల్లు అయిన రాష్ట్రాల్లో తెలుగుకు ద్రోహం చేయడం ఏమాత్రం సమంజసం కాదు.



ఔన్నత్యం గల వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవించవచ్చుననే దాని కంటే ఎంతటి ఉన్నత విలువలు పాటిస్తున్నామనే విషయానికే ప్రాధాన్యతిస్తాడు.

సెనెకా



అత్యధిక శాతం జనాభా నిరుపేదలు, దౌర్భాగ్యులుగా ఉన్న సమాజం వర్ధిల్లదు. అటువంటి సమాజంలో సుఖశాంతులు పరిఢవిల్లవు.

ఆడమ్‌స్మిత్

## ప్రజావాక్కు



### ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలి

ఏప్రిల్ 22వ తారీఖున లష్కర్ ఇ తోయిబా అనే పాకిస్థాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాదసంస్థ కాశ్మీర్‌లోని పెహల్గామ్ వద్ద విహారయాత్ర కొచ్చిన వారిపై సైనిక దుస్తులు ధరించి విచ్చలవిడిగా కాల్పులు జరపడం వలన కడపటి వార్తలందే నాటికి30మంది చనిపోగా కనీసం20 మందికి గాయాలయ్యాయి. అందులో వారం క్రితం వివాహమైన దంపతుల్లో భర్త చనిపోవడం హృదయాలను ద్రవించివేసింది. ముస్లిములు కాదని నిర్ధారించుకుని మరీ చంపారు. ఉగ్రవాదులు గతంలో ఎన్నోసార్లు దాడి జరిపి అనేక అమాయక ప్రాణాలనుతీసారు. పార్లమెంటు, అక్షర్ ధామ్, పుల్వామా మొదలైన ప్రదేశాలలో ఈ ఉగ్రవాదుల దాడిని చవి చూసాం. ఇంకెంత కాలం ఉపేక్షిస్తూ ఉంటాము. పెహల్గామ్‌లోజరిగిన మారణ కాండ తహావ్వూర్ రాణా అనే ముంబాయిలో పేలుళ్ళ సూత్రధారిని అమెరికా నుండి భారత్ రప్పించి విచారణ జరుపుతుండడమే కారణమని పుకార్లు కూడా వచ్చాయి. ఉగ్రవాదులను వదలి పెట్టబోమని మోడి హెచ్చరించారు. ఏం చేస్తారో, ఏలా చేస్తారో వేచి చూద్దాం.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### సామాజిక శాంతితోనే అభివృద్ధి

దేశంలో న్యాయం అందరికి సమానంగా అందాలి. కాని ఉన్న నిజంలో మాత్రం తేడా స్పష్టంగా కనిపిస్తుంది తూర్పు మధ్య భారత్‌ల్లో ఉన్న ఆదివాసుల నుండి పశ్చిమలో ఉన్న దళితుల వరకు మైనారిటీల వరకు ఈ తేడా స్పష్టంగా చూడొచ్చు. దేశంలో 20 శాతం కేసులలో అసలు ట్రయల్ కూడా స్టార్ట్ చేయకుండా జైల్‌లో మగ్గిపోయేట్టు చేస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఈ 20 శాతం కేసులు కూడా దాదాపుగా దళిత ఆదివాసీలవి మాత్రమే అంటే అతిశయోక్తి లేదు.

-భారత అవినాష్, జనగామ

### చెట్లను పెంచాలి

మనదేశంలో ఏడుగురికి ఒక చెట్టు ఉండాల్సి ఉండగా ఏడువందల మందికి ఒకటి ఉంది. దీన్ని బట్టి పరిస్థితి ఎంత తీవ్రంగా ఎంతదారుణంగాఉందో అందరూ ఊహించుకోవాలి. ఇకనైనా పర్యావరణ పరిరక్షణకోసం పచ్చదనాన్ని పెంపొందించడం కోసం అందరూ చెట్లను పెంచాలి.

-ఎన్.రాజేష్, హైదరాబాద్

### పాప పుణ్యాలు

**పాప పుణ్యాలు** కృతాయుగం, త్రేతాయుగాల్లో ఉన్నంత మంది మంచివారు. పుణ్యాత్ములు. కలియుగంలో ఉండరు పాపాలు, మోసాలు, అక్రమాలు, అన్యాయాలు చేసేవారే అధికం. అందుకే కలిగియుగాన్ని పాపాలయుగం అని అంటుంటారు. పాపాలు, మోసాలు, చేసి వాటిని పోగొట్టుకోవడానికి తీర్థయాత్రలు చేసూనతగుళ్లు, గోపురాల చుట్టూతిరుగుతూ నదుల్లో మునక వేస్తుంటారు. తిరిగివచ్చాక మళ్లీ పాపాలుచేస్తూ సంపాదించిన పుణ్యాన్ని పోగొట్టుకుంటుంటారు. ఇలాంటి వారేకాక శివమాల, అయ్యప్ప మాలవేసుకుని 40రోజుల పాటు నిష్టగా ఉండేవారు దీక్ష పూర్తయిన మరునాటి నుంచే తమకు పూర్వం ఉన్న వ్యసనాలను కొనసాగిస్తుంటారు. ఇలాంటివారు ఎందరో. అయితే నీతి నిజాయితీలతో తమవృత్తి వ్యాపారాలను నిర్వహిస్తూ పేదలకు సాయంచేస్తూ ఆదర్శంగా జీవించటమే ఉత్తమం.

-మిథునం, హైదరాబాద్

### దడ పుట్టిస్తున్న సుంకాలు

**అమెరికా** అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధిస్తున్న సుంకాలు ప్రపంచ దేశాలకు దడ పుట్టిస్తున్నాయి. చిన్న చిన్న కారణాలు చూపి వీసాలు, వగైరా రద్దు చేయడానికి వెనుకాడడం లేదు. వ్యాపారులు, విద్యార్థులుఉద్యోగులపై ఆంక్షల పంజా విసురుతున్నారు. అక్కడ మనవారి పరిస్థితి గందరగోళంగా ఉంది. ట్రంప్ 2.0 హయాంలో కనీవినీ ఎరుగని రీతిలో వాణిజ్య యుద్ధానికి తెరతీసింది. అగ్రరాజ్యం గట్టి నిర్ణయాలతో స్థానికులకు కూడా కష్టాలు తప్పడం లేదు. పెద్దన్న దేశం ఆర్థికంగా బలోపేతం కావడానికి భారతీయుల పాత్ర మరువలేనిది. చాలా సంస్థలకు, యుద్ధాలతో సర్వం కోల్పోయిన వారికి, పేద దేశాలకు అదించే నిధులు హఠాత్తుగా నిలిపివేశారని తెలుస్తుంది. అదే జరిగితే ఆకలి, కేకలు ఇంకా ఎక్కువయ్యే ప్రమాదం పొంచి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

-ఆర్. వెంకటేశ్ చరన్, బెంగళూరు

### ప్రార్థనా సమయంలో మెసేజ్ ఇవ్వాలి

**విద్యార్థులకు** వచ్చే విద్యాసంవత్సరం ప్రార్థనాసమయంలో ప్రతిరోజు ఒక సందేశాత్మకమైన విషయం చెప్పడానికి విద్యా శాఖఆదేశాలు జారీచేయాలి. అందుకోసం ప్రణాళిక రూపొందించాలి. జాతీయ, అంతర్జాతీయ విద్య, ఉద్యోగ, రాజకీయ, సాంఘిక, ఆర్థిక, సామాజిక, సంస్కృతిక, విజ్ఞానం వంటి అంశాలను విద్యార్థులు తెలుసుకోవడానికి ఒక టీచర్ లేదా ఒక లెక్చరర్‌ను నియమించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా


# వివాదాల సుడిగుండంలో గవర్నర్ వ్యవస్థ!

*ప్రజల చేత ఎన్నుకోబడిన శాసనసభ నిర్ణయాలను కేవలం కేంద్రం చేత నామినేట్ చేయబడిన గవర్నర్ నిరాకరిస్తున్నారు. ఇది ఖచ్చితంగా ప్రజాస్వామ్యం మీద దాడి మినహా మరేమీ కాదు. గవర్నర్ల ద్వారా రాజ్యాంగంపై జరుగుతున్న ఈ దాడి సాధారణంగా జరుగుతున్న దాడికాదు. మన లౌకిక, ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని తిరగరాయడానికి ఒక పద్ధతి ప్రకారం చేస్తున్న దాడి. అందువల్ల ఈదాడిని ఇతర అంశాలతో సంబంధం లేకుండా చూడలేం. మన రాజ్యాంగంలోని అన్నిమౌలిక అంశాల మీద అంటే లౌకికత్వం, ప్రజాసామ్యం ముఖ్యంగా పార్లమెంటరీ ప్రజాసామ్యం, ఫెడరలిజం మొదలైన రాజ్యాంగ మౌలిక అంశాలన్నింటి మీద జరుగుతున్న దాడిలో ఇదో భాగం. అందుకే ప్రజాస్వామ్యంలో ఏమాత్రం ప్రాధాన్యత లేకుండా ఆరో వేలుగా ఉండి, అసలు ప్రజాస్వామ్యాన్నే పెను ప్రమాదంలోకి నెడుతున్న ఈ గవర్నర్ వ్యవస్థ అవసరం ఇంకా ఉన్నదా? అని ఆలోచించాల్సిన సమయం వచ్చింది.*



నాదెండ్ల శ్రీనివాస్

దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాధినేతలూ వర్సెస్ రాజ్యాంగాధినేతల మధ్య ఘర్షణ వాతావరణం రోజురోజుకు చర్చనీయాంశం అవుతోంది. రాష్ట్రాల్లో గవర్నర్ వర్సెస్ గవర్నమెంట్ మధ్య దూరం మరింత పెరుగుతోంది. కేంద్ర, రాష్ట్రాల్లో విభిన్న ప్రభుత్వాలున్నప్పుడు ఈ ఘర్షణ అనివార్యమోతోంది. అధికారాల విషయంలో ఎప్పుడూ ఏదో ఒక అలజడి జరుగుతూనే ఉంది. తరుచూ ఏవో ఒక ప్రకంపనలు చెలరేగుతూనే ఉన్నాయి. కేరళ, తమిళనాడు ఇలా ఒక్కో రాష్ట్రంలో గవర్నర్ వ్యవస్థ వివాదం అవడంతో దేశవ్యాప్తంగా చర్చనడుస్తోంది. రాష్ట్రాలలో గవర్నర్లు, నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ తోసహా కేంద్ర భూభాగాల్లో లెఫ్టినెంట్ గవర్నర్లు లేదా అడ్మినిస్ట్రేటర్ ఉన్నారు. గవర్నర్ నామమాత్రపు అధిపతిగా వ్యవహరిస్తారు. అయితే నిజమైన అధికారం రాష్ట్రాలలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వారి మంత్రిమండలిపై, కేంద్ర పాలిత ప్రాంతాల్లో లెఫ్టినెంట్ గవర్నర్ లేదా అడ్మినిస్ట్రేటర్ వద్ద ఉంటుంది. ఢిల్లీ, పుదుచ్చేరి మినహా గవర్నర్ ఒక ముఖ్యమంత్రి నేతృత్వంలోని మంత్రుల మండలితో అధికారాన్ని పంచుకుంటారు. ఆర్టికల్ 153 ప్రకారం ప్రతి రాష్ట్రానికి ఓ గవర్నర్ అవసరం. గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లను ఐదేళ్ల కాలానికి భారత రాష్ట్రపతి నియమిస్తారు. ఆర్టికల్ 154 ప్రకారం రాష్ట్ర గవర్నర్‌కి కార్యనిర్వాహక అధికారం ఉంటుంది. పరోక్షంగా అధికారుల ద్వారా పరిపాలన చేయవచ్చనేది దీనర్థం. అయితే గవర్నర్ వ్యవస్థ అనేది స్వాతంత్ర్యానికి పూర్వం అంటే బ్రిటిష్ పాలన నుండే ఉన్నది. అప్పట్లో వైశ్రాయ్ కీలకమైన పదవి. గవర్నర్ కేవలం కార్యనిర్వాహక అధిపతి. బ్రిటిష్ చట్టాలకు అనుగుణంగా నాడు ఏర్పడిన ఈ వ్యవస్థ ఇప్పటికీ కొనసాగుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య గవర్నర్ వ్యవస్థ వారధిలా ఉండాలనే ఉద్దేశంతో దీనిని కొనసాగిస్తున్నారు. కానీ ఇదే గవర్నర్ వ్యవస్థను ఆసరా చేసుకొని కేంద్ర ప్రభుత్వాలు, రాష్ట్రాలపై ఆధిపత్యం చెలాయించిన సందర్భాలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఓ బిల్లును ఆమోదించినప్పుడు స్పష్టత కోరే అధికారం గవర్నర్కు ఉంది. అయినా ఆ బిల్లును అమలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే. దేశంలో గవర్నర్లకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య వివాదాలు కొత్తేమీ కాదు. చాలా రాష్ట్రాల్లో గతంలో ఇలాంటి వివాదాలు తారాస్థాయికి వెళ్లాయి. మొన్నటిదాకా ఢిల్లీలో అరవింద్ కేజ్రివాల్ వర్సెస్ అక్కడి గవర్నర్ మధ్య వివాదం గతంలో నిత్యకృత్యంలో మారింది. అసలు గవర్నర్ పదవి అనేది ఫెడరల్‌వ్యవస్థలో ప్రధాన పాత్ర పోషించాల్సిన బాధ్యతాయుతమైన స్థానం. అయితే ఇక్కడ బాధాకరమైన విషయమేమంటే రాష్ట్రాల్లో ప్రత్యర్థి పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు, కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న గవర్నర్లు ప్రభుత్వ విధానాలను అడ్డుకోవడం వంటి ఆరోపణలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చినతీర్పు ఒక చారిత్రాత్మకమైన నిర్ణయంగా మిగిలింది. తమిళనాడు గవర్నర్ ఆర్. ఎన్.రవి వ్యవహారంపై ఇచ్చిన తీర్పులో, రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్ తిరస్కరించినా, మళ్లీ అవే బిల్లులు తిరిగి రెండోసారి ఆమోదించి పంపినప్పుడు వాటిని రాష్ట్రపతికి పంపకుండా తన వద్దే ఉంచుకోవడాన్ని కోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఇది ప్రజాస్వామ్యవ్యవస్థపై ప్రభావం చూపే అంశంగా ఉందని, గవర్నర్ తన పదవి ద్వారా స్వాతంత్ర్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించొద్దని హెచ్చరించింది. అలాగే బిల్లులను ఆమోదించడంలో ఆలస్యం చేయకూడదని, మూడు నెలల వ్యవధిలోనే నిర్ణయం తీసుకోవాలని కోర్టు సూచించింది.



అలాగే వైస్ ఛాన్సలర్లు, ఇతర విద్యా వ్యవస్థ సంబంధిత నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలపై జాప్యం చేయకూడదన్న సూచన కూడా ఈ తీర్పులో ఉంది. అయితే ఇది కేవలం తమిళనాడు గవర్నర్ విషయంలోనే కాకుండా, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు ఈ తీర్పు మార్గదర్శకంగా నిలుస్తుందనేది న్యాయ నిపుణుల అభిప్రాయం. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో కేంద్ర, రాష్ట్ర సంబంధాల్లో స్పష్టత తీసుకురావడంతో పాటు, ఫెడరల్ వ్యవస్థను మరింత బలపరిచే దిశగా ఉన్నది. కాబట్టి ఇప్పటికైనా గవర్నర్ వ్యవహార శైలి మారకపోతే, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం దిగజారే ప్రమాదం ఉంది. గవర్నర్ ఒక స్నేహితుడిగా, మార్గదర్శకుడిగా, రాజ్యాంగ ప్రమాణాలను గౌరవించే వ్యక్తిగా ఉండాలన్నది ఈ తీర్పు ద్వారా వెల్లడైన సందేశం. ఈ గవర్నర్ల వివాదమనేది మన తెలుగు నేలను కూడా గతంలో ఆవహించిన సందర్భాలు ఉన్నాయి. ఉమ్మడి ఎపి, రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఇప్పటి వరకు పనిచేసిన గవర్నర్లలో అత్యంత వివాదాస్పదుడు రామ్‌లాల్, 1984లో ఎన్.టి. రామారావు ప్రభుత్వాన్ని అప్రజాస్వామికంగా రద్దు చేసి నాదెండ్ల భాస్కరరావును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అనుమతించిన గవర్నర్‌గా ఆయన చరిత్రలో నిలిచారు. ఆనాటి కాంగ్రెస్ సారథ్యంలో ఇందిరా గాంధీ అయినా, నేడు బిజెపి సారథ్యంలో నరేంద్రమోడీ అయినా కేంద్రంలో ప్రభుత్వం మారిన ప్రతీసారి రాష్ట్రాల్లో తమ ఇష్టానుసారంగా గవర్నర్లను మార్చే చర్యల వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు గవర్నర్ వ్యవస్థే ఇబ్బందికరంగా మారింది. దాని పర్యవసానంగానే నేడు గవర్నర్లు కేంద్ర ప్రభుత్వానికి ఏజెంట్లుగా వ్యవహరిస్తూ బిజెపియేతర రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఆయా ప్రభుత్వాల నేతృత్వంలో అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను క్లియర్ చేయటం లేదు. దీనివల్ల గవర్నర్ వ్యవస్థ రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి భంగం కలిగిస్తుంది. ఇది రాష్ట్రాల మధ్య విభేదాలకు దారితీస్తుంది. మోడీ ప్రభుత్వం గవర్నర్లను అడ్డుపెట్టుకుని రాష్ట్రాల హక్కుల మీద, రాజ్యాంగంలోని ఫెడరల్ సూత్రాల మీద తీవ్రమైన దాడి చేయడం 2014నుండి జరుగుతూనే ఉంది. మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అరుణాచల్ ప్రదేశ్, గోవా, కర్ణాటక, కేరళలో ఈ దాడులను చూశాం. గవర్నర్లకు రాజ్యాంగం ఇచ్చిన కొన్ని విచక్షణాధికారాలను ఉపయోగించుకుని వారు సమాంతర అధికార కేంద్రాలుగా మారడానికి ప్రయత్నిస్తున్నారు. అందుకే గవర్నర్ పదవి వివాదాస్పదం కాకూడదంటే కొన్ని మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నది. రాజకీయ రంగంతో సంబంధం ఉన్న వ్యక్తిని కాకుండా ప్రజా పరిపాలనలో నిష్ణాతులైన వ్యక్తులను నియమించాలి. గవర్నర్ని నియమించే ముందు రాష్ట్రపతి సంబంధిత రాష్ట్రప్రభుత్వ సలహాలను తీసుకోవాలి. ప్రస్తుత రాజకీయాలలో క్రియాశీలకంగా ఉండని వ్యక్తిని నియమించాలని సూచించిన సర్కారియా, పూంఛీ కమిషన్ సిఫార్సులను పాటించాలి. రాష్ట్రపతిని ఎలా అయితే తొలగించడానికి మహాభియోగ తీర్మానం ఉందో అలాంటి పద్ధతిని గవర్నర్ విషయంలో కూడా తీసుకురావాలి. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలలో చొరబడి పెత్తనం చేయకుండా పెద్దరికంతో కేవలం సంతకాలకే పరిమితం చేయాలి. రాష్ట్రాల్లో విశ్వవిద్యాలయాల ఛాన్సలర్లుగా గవర్నర్లు ఉంటున్నారు. ఈ అధికారం వారికి రాజ్యాంగం కల్పించింది కాదు. ఈ అధికారాన్ని వారికి రాష్ట్ర శాసనసభలు, చట్టాలు కల్పించాయి. ఈ అధికారాన్ని కూడా గవర్నర్లు దుర్వినియోగం చేస్తూ బిజెపియేతర రాష్ట్ర ప్రభుత్వాలపై రాజకీయ దాడికి ఉపయోగించుకుంటున్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన శాసనసభ నిర్ణయాలను కేవలం కేంద్రం చేత నామినేట్ చేయబడిన గవర్నర్ నిరాకరిస్తున్నారు. ఇది ఖచ్చితంగా ప్రజాస్వామ్యం మీద దాడిమినహా మరేమీకాదు. గవర్నర్ల ద్వారా రాజ్యాంగంపై జరుగుతున్న ఈ దాడి సాధారణంగా జరుగుతున్న దాడికాదు. మన లౌకిక, ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని తిరగరాయడానికి ఒక పద్ధతి ప్రకారం చేస్తున్న దాడి. అందువల్ల ఈ దాడిని ఇతర అంశాలతో సంబంధం లేకుండాచూడలేం. మన రాజ్యాంగంలోని అన్నిమౌలిక అంశాలమీద అంటే లౌకికత్వం, ప్రజాసామ్యం ముఖ్యంగా పార్లమెంటరీ ప్రజాసామ్యం, ఫెడరలిజం మొదలైన రాజ్యాంగ మౌలిక అంశాలన్నింటి మీద జరుగుతున్న దాడిలో ఇదో భాగం. అందుకే ప్రజాస్వామ్యంలో ఏమాత్రం ప్రాధాన్యత లేకుండా ఆరో వేలుగా ఉండి, అసలు ప్రజా స్వామ్యాన్నే పెను ప్రమాదంలోకి నెడుతున్న ఈ గవర్నర్ వ్యవస్థ అవసరం ఇంకా ఉన్నదా? అని ఆలోచించాల్సిన సమయం వచ్చింది. ●

# దోమకాటు కట్టడితో మలేరియా దూరం!

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ఆడ అనాఫిలిస్ దోమకాటు వల్ల ప్లాస్మోడియం అనబడే పరాన్న సూక్ష్మజీవి మానవ రక్తంలోకి చేరి మలేరియా వ్యాధికి కారణం అవుతుంది. చికిత్సను అశ్రద్ధ చేయడం ప్రాణాంతకం కూడా కావచ్చు. ప్రపంచాన్ని వణికించిన ప్రాణాంతక వ్యాధుల్లో మలేరియా కూడా ఒకటి. నేటికి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో మలేరియా వ్యాధి పేద బడుగు బలహీన వర్గాలను పట్టిపీడిస్తున్నది. ప్రాణాలను సైతం తీస్తున్నది. అధ్యయన వివరాల ప్రకారం ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా 229 మిలియన్ల కొత్త మలేరియా కేసులు బయటపడుతున్నాయి. నేడు ఐరాస గుర్తింపు పొందిన మలేరియా రహిత దేశాల జాబితాలో జపాన్, యూఏఈ, శ్రీలంక లాంటి దాదాపు 45 దేశాలు సగర్వంగా కనిపిస్తున్నాయి. నేటి డిజిటల్ యుగంలో సైతం దాదాపు వందకు పైగా దేశాల 3.3 బిలియన్ల ప్రజలు మలేరియా అంచున కొట్టుమిట్టాడుతుండడం విచారకరం. ఆఫ్రికా దేశాల్లోనే 93 శాతం మలేరియా కేసులు, 94 శాతం మలేరియా మరణాలు నమోదు అవుతున్నట్లు అంచనా. ఐరాస నాయకత్వంలో 2007 నుంచి ప్రతి ఏటా25 ఏప్రిల్ రోజున ప్రపంచ మలేరియా దినం (వరల్డ్ మలేరియా డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. 2025 వరల్డ్ మలేరియా డే ఇతివృత్తంగా మలేరియా నిర్మూలన దిశగా కల్పిస్తున్నారు. 2000 సంవత్సరం నుంచి మలేరియా వ్యాధి నిర్ధారణ, మెరుగైన చికిత్స, తీసుకోవలసిన జాగ్రత్తలు, రోగ నిర్మూలన వంటి ఇతర విషయాల్లో వచ్చిన విప్లవాత్మక సానుకూల మార్పులతో మలేరియా నుంచి



ప్రజలను కాపాడడం తేలిక అయింది. గత రెండు దశాబ్దాలుగా 7 మిలియన్ల మలేరియా వ్యాధిగ్రస్థులను కాపాడడంతో పాటు ఒక బిలియన్ ప్రజలకు వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం విజయవంతంగా జరిగింది. ప్రపంచ దేశాలను జీరో మలేరియా దేశాలుగా ప్రకటించడానికి కావలసిన కృషి నిరంతరం కొనసాగుతున్నది. మలేరియా నిర్మూలన సదుద్దేశంతో ప్రపంచ దేశాలు వడివడిగా సరైన దిశలో అడుగులు వేయడం, మలేరియాను నియంత్రించడం, మరణాలకు అడ్డుకట్ట వేయడం ప్రణాళికాబద్ధంగా, శాస్త్రీయంగా జరుగుతోంది. మలేరియా కట్టడికి పౌర సమాజంతో పాటు ప్రభుత్వాలు కూడా నడుం బిగిస్తేనే ప్రయోజనం ఉంటుందని గమనించాలి. దోమల నిర్మూలన, పరిసరాల శుభ్రత, వ్యాధి నిర్ధారణ, సరైన చికిత్స, నిధుల కేటాయింపు, సామాన్య ప్రజలకు అవగాహన లాంటి చర్యలతో మలేరియా నియంత్రణ సుసాధ్యం కావడం మన అనుభవంలోకి వస్తున్నది. మలేరియా వ్యాధి లక్షణాల్లో జ్వరం, చలి వణుకు, చెమట, తలనొప్పి, అలసట, కండరాల కీళ్ల నొప్పులు, వాంతులు, రక్తహీనత, దగ్గు, కడుపు నొప్పి లాంటివి ఉన్నాయి. డిజిటల్, ఏఐ ఎంఎల్ యుగంలో వేగంగా దూసుకుపోతున్న నవ్య మానవుడు దోమకాటు కారణంగా వచ్చే మలేరియా కోరల్లో చిక్కుకోవడం సోచనీయం. దోమకాటు బారినపడకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు సోకినప్పుడు వెంటనే వైద్య చికిత్స తీసుకోవడం మన కనీస కర్తవ్యం. ఈ విషయంలో పౌరులు, వైద్య సిబ్బంది, ప్రభుత్వ చర్యలు లాంటివి సమాంతరంగా జరిగితేనే భారతం మలేరియా రహిత దేశాల జాబితాలో చేరుతుందని తెలుసుకుందాం. ●

# అందరికి అందని ఆర్థికాభివృద్ధి

ఐ.ప్రసాదరావు

ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోనే ఐదోవ ఆర్థిక వ్యవస్థగా ఉందని, త్వరలో మూడో ఆర్థిక వ్యవస్థగా మారుతుంది అని ప్రగల్భాలు పలుకుతున్న ప్రస్తుత పాలకులు ఇకనైనా ప్రజల వాస్తవ పరిస్థితిని గమనించి, ఈ ఆర్థికాభివృద్ధిని బేరిజు వేసుకుని ముందుకు సాగడం ఉత్తమం. ఎందుకంటే ఇటీవల ప్రపంచవ్యాప్తంగా అనేక అంతర్జాతీయ సంస్థలు వివిధ అంశాలపై ప్రకటించిన అనేక ర్యాంకులు పరిశీలిస్తే, మన భారతదేశ వాస్తవ అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనపడుతుంది. ఐక్యరాజ్యసమితి ప్రకటించిన 'సుస్థిర అభివృద్ధి లక్ష్యాల' సాధనలో మనదేశం 109వ స్థానంలో నిలిచింది. మానవ అభివృద్ధి సూచిక (హెచ్‌డిఐ) లో 134వ స్థానం, సంతోష సూచికలో 126వ స్థానంలో, ఆకలి సూచిలో 105వ స్థానంలో, అవినీతిలో 96వ స్థానంలో, పోషకాహారలోపంలో 111వ స్థానంలో, మహిళా రక్షణలో 128వ స్థానంలో, మల్టీ డైమెన్షనల్ పావర్టీలో 126వ స్థానంలో, లింగ సమానత్వంలో 129వ స్థానంలో, తలసరి ఆదాయంలో 124వ స్థానంలో, అక్షరాస్యత రేటు 80 శాతం లోపు, నిరుద్యోగం దాదాపు 5శాతంతో ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో భారత్ ఐదోవ ఆర్థిక వ్యవస్థగా మారటం వల్ల భారతదేశానికి ముఖ్యంగా పేద, మధ్య తరగతి ప్రజలకు కలిగిన ప్రయోజనం ఏమిటి? ఇది మన అందరిని వెంటాడుతున్న ప్రశ్న. ఈ ప్రశ్నకు బదులేది? నేటి పాలకులు సమాధానం చెప్పాలి. ఇక నేటికీ భారత దేశంలో కేంద్ర ప్రభుత్వ శాఖల్లో సుమారు 10 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. అనేక విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకులు, మౌలిక సదుపాయాలు లేక విలవిలలాడుతున్నారు. దాదాపు ప్రపంచంలోనే ప్రాముఖ్యత కలిగిన వంద విశ్వవిద్యాలయాల్లో మనదేశం నుంచి ఒకటి లేకపోవడం గమనార్హం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు పూర్తి అవుతున్నా, నేటికీ వివిధ ఉచిత పథకాలు, సంక్షేమ పథకాలు, పెన్షన్లు సుమారు 70 కోట్ల మందికి పంచుతూ, కనీసం ఒకపూట భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలు పరిశీలిస్తే తేటతెల్లం అవుతుంది. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతూ, పేద మధ్య తరగతి ప్రజలపై భారం పడుతుంది. ద్రవ్యోల్బణం మరింత పెరిగింది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు మండుతున్నాయి. ఎక్కడ చూసినా నిరుద్యోగం తాండవిస్తుంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలులేక వలసల భారతంగా ఉంది. ఇటువంటి



పరిస్థితుల్లో దేశం త్వరలో 'మూడో ఆర్థిక వ్యవస్థగా' మారినా ఎవరికి లాభం? కేవలం ఈ అభివృద్ధి అంతా కొందరి బడా పారిశ్రామికవేత్తలు, సంస్థలకు చెందినదిగా గుర్తించాలి. కార్పొరేట్ వ్యక్తుల అభివృద్ధే దేశాభివృద్ధిగా చెబుతూ పాలకులు ప్రజలను నమ్మించడం ఇకనైనా మానాలి. దేశానికి అన్నం అందించే అన్నదాతలు ఆర్తనాదాలు పాలకులకు వినబడడం లేదు. రైతులు, నిరుద్యోగుల ఆత్మహత్యలు కనపడటం లేదు. కేవలం నాలుగురహదారులు, ఆరువిమానాశ్రయాలు, పదంతస్తుల ఆకాశహర్మ్యాలు నిర్మించి, యాభై, డెభై అడుగుల విగ్రహాలు, సందర్శించే దేవాలయాలు, ఆకర్షించే కుంభమేళా వంటివి చేయడం ద్వారా దేశంలో పేదరికం తగ్గుతుందా? పాలకుల్లారా ఆలోచన చేయండి. ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం ద్వారా వాస్తవాలు ఎల్లకాలం దాచలేరు. గతంలో 8శాతం, 9శాతం ఉన్న జిడిపి, నేడు 5 నుంచి 6 మధ్య కదలాడుతుంది అని గ్రహించాలి. ఎగుమతులు తగ్గి, దిగుమతులు పెరగడం వల్ల ఆర్థిక వ్యవస్థ బలహీనపడింది. ట్రంప్ తీసుకుంటున్న టారిఫ్ నిర్ణయాలతో అనేక ఒడిదుడుకులు ఎదురవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఇకనైనా పాలకులు పారిశ్రామిక రంగానికి, వ్యవసాయ రంగానికి ఊతం ఇవ్వాలి. గతంలో కంటే కొన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినా, కీలక రంగాల్లో మరింత అభివృద్ధి సాధించవలసిన అవసరంఉంది. 'చైనా'వలే స్వయంసమృద్ధి సాధించేందుకు కృషి చేయాలి. విద్యా, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. నైపుణ్యాభివృద్ధికి పెద్ద పీట వేయాలి. నినాదాలు కాదు సరైన నిర్ణయాలు తీసుకోవడం జరగాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్పుల ఊబిలో కూరుకు పోకుండా, దేశ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సన్నాహాలు చేయాలి. కుల, మత, వర్గ, భాషా, లింగ వివక్షతలు తొలగించడానికి కృషి చేయాలి. భారత రాజ్యాంగ ఆశయాలు ప్రజాస్వామ్య, సామ్యవాద, లౌకిక విధానానికి అనుగుణంగా పాలన చేయాలి. అంకెలు, సంఖ్యలు చూసి మురిసిపోవడం మానాలి. వాస్తవంగా దేశ ప్రజలు తలసరి ఆదాయంపెరిగి, ఆయురారోగ్యాలతో, సంతోషంగా 'ఫిన్లాండ్' వలే ఉండే విధంగా చూసుకోవాలి. వికసిత భారత్, వికసితఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంటే దేశ ప్రజలు అందరూ సమానంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగాలి. అంతేకాని కొందరు బడా పారిశ్రామిక సంస్థలు, వేత్తలు, కార్పొరేట్ వ్యక్తుల బిలియనీర్ల సంపదే, దేశ అభివృద్ధి అని నమ్మి, దేశం మూడో ఆర్థిక వ్యవస్థగా మారింది అని చెప్పి మురిసి పోవడం చాలా ప్రమాదకరం అని గ్రహించాలి. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు 'దేశ ప్రజలు అందరి అభివృద్ధే, దేశాభివృద్ధి' అని నమ్మి ముందుకు సాగడం ఉత్తమం. ●

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## కాశ్మీర్‌లో చిక్కుకున్న తెలంగాణ పర్యాటకుల కోసం హెల్ప్‌లైన్

### స్వస్థలాలకు రప్పించేందుకు చర్యలు

### మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** జమ్ము కాశ్మీర్‌లో చిక్కుకున్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారిని సురక్షితంగా స్వస్థలాలకు రప్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున పర్యాటకులకు తగిన సహాయం అందిస్తామని అన్నారు. ఈ ఘటనపై తెలంగాణ పర్యాటక శాఖ అధికారులు.. ఢిల్లీలోని తెలంగాణ భవన్ అధికారులతో పాటు కేంద్ర ఏజెన్సీలతో సమన్వయం చేస్తూ పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని చెప్పారు. ఇటీవల జమ్ము కాశ్మీర్‌లో ప్రయాణించిన పర్యాటకుల వివరాలు వెంటనే అందించాలని తెలంగాణలోని అన్ని టూర్ ఆపరేటర్లు, ట్రావెల్ ఏజెంట్లను మంత్రి కోరారు. పర్యాటకుల స్థితిగతులను పర్యవేక్షించేందుకు, అవసరమైన సమయంలో ప్రభుత్వ సహాయాన్ని అందించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేశామని, కాశ్మీర్ లో చిక్కుకున్న తెలంగాణ పర్యాటకుల సహాయం కోసం నిరంతరం ఫోన్ ద్వారా సేవలు అందించేందుకు ఈ హెల్ప్‌లైన్ నెంబర్ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. పర్యాటకుల బంధువులు లేదా స్నేహితులు కూడా తమ సమాచారం అందించేందుకు, లేదా సహాయం కోసం 9440816071, 9010659333, 040-23450368 నంబర్లకు కాల్ చేయాలని కోరారు.

## హైకోర్టులో కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై విచారణ.. వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 24:** కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై హెచ్‌సీయూ, తెలంగాణ సర్కార్ కు మధ్య వివాదం తారా స్థాయికి చేరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇటీవలే కంచ గచ్చిబౌలి భూములను టీజీఐఐసీకి కేటాయింపు, టీజీఐఐసీకి కేటాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను రద్దు చేయాలని కోరుతూ హైకోర్టులో వట ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థతో పాటు మరో ముగ్గురు ప్రజా ప్రయోజన పిటీషన్ దాఖలు చేశారు. ఆ భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని పిటీషన్‌లో కోరారు. ఈ మేరకు గురువారం ఆ పిటిషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి కేసు సుప్రీంకోర్టులో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే ఆయా పిటిషన్లపై విచారణను వేసవి సెలవుల తర్వాత వరకు వాయిదా వేస్తున్నట్లుగా న్యాయమూర్తి పేర్కొన్నారు.

## సింగరేణిలో తీవ్రవ్యాధి పీడితులకు వేతనంతో ప్రత్యేక సెలవు

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** సింగరేణి కార్మికుల్లో ఎవరైనా తీవ్ర వ్యాధుల బారిన పడిన వారికి ప్రత్యేక వేతనం బాటు కల్పిస్తూ ఆ సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా తీవ్ర కాలేయ వ్యాధి (లివర్ సిరోసిస్)కి గురైన కార్మికులకు 50 శాతం వేతనంతో కూడిన ప్రత్యేక సెలవు మంజూరు చేయనున్నట్లు సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ఈ వెసులుబాటును ఏడు తీవ్ర వ్యాధులకు మాత్రమే వర్తింప చేస్తున్నారు. వీటిలో గుండె జబ్బు, క్షయ, క్యాన్సర్, కుష్టు, పక్షవాతం, మూత్ర కోశ వ్యాధులు, ఎయిడ్స్, మెదడు వ్యాధులకు ఈ స్పెషల్ లీవ్ ఇస్తున్నారు. కాగా ఇటీవల కోల్ ఇండియా స్థాయిలో జరిగిన ఎన్సీడబ్ల్యూఏ 11వ వేతన ఒప్పందంలో తీవ్ర కాలేయ వ్యాధి బాధితులకు కూడా స్పెషల్ లీవ్ వర్తింపచేయాలని నిర్ణయించడంతో సింగరేణి యాజమాన్యం ఈ మేరకు చర్యలు చేపట్టింది. తీవ్ర కాలేయ వ్యాధికి గురైన కార్మికునికి స్పెషల్ లీవు మంజూరు చేయవచ్చని, వ్యాధి నయమై, విధులకు ఫిట్ అయ్యేంతవరకు అతనికి 50 శాతం వేతన మొత్తం (బేసిక్ పే, వీడీఏ, ఎస్ డి ఏ లో 50 శాతం) చెల్లించవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 24:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో ఎమ్మెల్యేను అరెస్ట్ చేయొద్దంటూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. వచ్చే సోమవారం వరకు కౌశిక్‌రెడ్డిని అరెస్ట్ చేయవద్దని న్యాయస్థానం ఆదేశం ఇచ్చింది. అయితే ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు కొనసాగించవచ్చని, పోలీసులకు సహకరించాలని హైకోర్టు స్పష్టం చేసింది. క్వారీ యజమాని మనోజ్‌ను రూ.50 లక్షలు ఇవ్వాలంటూ బెదిరించాడంటూ పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు అయ్యింది. మనోజ్ భార్య ఉమాదేవి సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఎమ్మెల్యేపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో కేసును కొట్టివేయాలంటూ కౌశిక్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పిటీషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. రాజకీయ కక్షల కారణంగానే కేసు నమోదు చేశారని కౌశిక్ రెడ్డి న్యాయవాది కోర్టులో వాదించారు. 27న ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు ఉన్నాయని తెలిపారు. కమలాపూరం మండలం వంగపల్లిలో క్వారీ నిర్వహిస్తున్న మనోజ్ 2023 అక్టోబర్ 25న రూ.25లక్షలు కౌశిక్‌రెడ్డికి మనోజ్ చెల్లించినట్లు వాంగ్మూలం ఉంది కదా అని పీపీని హైకోర్టు ప్రశ్నించింది. అయితే బెదిరించడంతోనే రూ.25లక్షలను కౌశిక్ రెడ్డికి మనోజ్ చెల్లించాడని పీపీ వెల్లడించారు. ఇప్పుడు రూ.50 లక్షలు ఇవ్వాలని బెదిరించడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పీపీ పేర్కొన్నారు. 2023లో ఎందుకు ఫిర్యాదు చేయలేదని పీపీని ప్రశ్నించిన న్యాయస్థానం ప్రశ్నించింది. అలాగే తదుపరి విచారణ వరకు కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది ధర్మాసనం. తదుపరి విచారణను ఈనెల 28 వరకు హైకోర్టు వాయిదా వేసింది.

## హైదరాబాద్‌లో మళ్లీ ఇడి దాడుల కలకలం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 24:** హైదరాబాద్‌లో మరోసారి ఈడీ దాడులు కలకలం రేపుతున్నాయి. ఏకకాలంలో ఏకంగా 13 మంది హవాలా ఆపరేటర్లపై అధికారులు దాడులు నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే పలువురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే, గతంలోనూ దేశవ్యాప్తంగా హవాలా వ్యాపారులపై ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఢిల్లీ, జైపూర్, బెంగాల్, కోల్‌కతాలోనూ దాడులు చేశారు. తనిఖీల్లో భారీ మొత్తంలో హవాలా డబ్బుని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.అంతేగాక తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ హైదరాబాద్ నగరంలోని పాతబస్తీ, కోటి, బషీర్‌బాగ్ ప్రాంతాల్లో హవాలా సొమ్ము పెద్ద మొత్తంలో పట్టుబడ్డింది. అయితే హైదరాబాద్‌లో హవాలా నడిపిస్తున్న వ్యక్తులే టార్గెట్‌గా ఈ దాడులు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. గతంలో నగరంలో హవాలా కేసులో పట్టుబడిని నిందితుల లిస్ట్ ఆధారంగా ఈడీ అధికారులు దాడులు చేస్తున్నారు.

## ఉగ్రవాదులపై జల్లెడ.. జవాన్ మృతి



**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** జమ్ముకశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటనపై కేంద్రం మరింత దూకుడు పెంచింది. ఉగ్రవాదుల ఏరివేతపై ఏ ఒక్క కోణాన్ని వదలడం లేదు. చుట్టు పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున బలగాలను మోహరించింది. ప్రత్యేక నిఘా పెట్టింది. పాకిస్థానీలను వెంటనే దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. ఈ క్రమంలోనే గురువారం ఉదంపూర్ జిల్లా బసంత్‌గఢ్‌లో జరిగిన ఉగ్రవాదులపై సైనికులు చేపట్టిన ఎన్‌కౌంటర్‌లో ఒక ఆర్మీ జవాన్ మృతి చెందారని ఎక్స్ వేదికగా అధికారులు తెలిపారు. వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఇంకా ఉగ్రవాదులు సరిహద్దులో రహస్యంగా ఉన్నారని నిఘావర్గాల తెలిపిన సమాచారంతో కశ్మీర్ పోలీసులు, సైన్యం అణువణువు జల్లెడ పడుతోంది.

## ఉగ్రదాడి మృతులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 24:** పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళులర్పించారు. ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి ఆత్మశాంతి కలగాలని ప్రార్థిస్తూ బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో గురువారం సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క, ఎఐసిసి రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, పలువురు మంత్రులు, ఎంపిలు రెండు నిమిషాల మౌనం పాటించారు. తర్వాత పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడులను సిఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఉగ్రదాడులు, ప్రస్తుతం అక్కడి పర్యాటకుల పరిస్థితి, పరిణామాలపై డిప్యూటీ సిఎం, మంత్రులు, పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎఐసిసి ఇన్‌చార్జ్‌లతో చర్చించారు. ఈ ఉగ్రదాడిలో 28 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. కాగా, జపాన్ పర్యటన ముగించుకుని బుధవారం సిఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్ చేరుకున్న విషయం తెలిసిందే.


**తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్**
(తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ)
6వ అంతస్తు, పరిశ్రమ భవనం, ఇ.నం.5-9-58/బి, ఫతేమైదాన్ రోడ్, హైదరాబాద్-04. ఫోన్: 23238290-250

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన సం.42, 43 & 44/CE-II/TGIIC/2025-26, తేది: 19.04.2025
TN No.42: వరంగల్ జిల్లా, గీసుగొండ (మం), శాయంపేట (గ్రా), కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ [illegible] ECV రూ.7,60,77,852.00. TN.No.44: నిజామాబాద్ జిల్లా, వేల్పూర్ (మం), [illegible] ECV రూ.1,79,31,652.00. TN.No.43: వరంగల్ జిల్లా, [illegible] ECV: రూ.5,31,77,120.00. [illegible] తేది: 19.04.2025 సా.05.00 గం. నుండి, [illegible] తేది: 03.05.2025 మ.03.00 గం. వరకు. [illegible] www.tender.telangana.gov.in [illegible]
DIPR.No.801-PP/CL/Advt/1/2025-26, తేది: 24.04.2025 సం/- చీఫ్ ఇంజనీర్-II


## బిసి బిల్లు ఆమోదానికి ప్రధానిపై ఒత్తిడి పెంచాలి

### మే చివరి వారంలో లక్ష మందితో 'బిసిల యుద్ధభేరి సభ'

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల

**హైదరాబాద్, ఏప్రిల్ 24, పభ్రాతవార్త:** విద్య, ఉద్యోగం, రాజకీయ రంగంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ఆమోదానికి సిఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీపై ఒత్తిడి పెంచాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు. ముందుగా ప్రధాని అపాయింట్మెంట్ తీసుకొని అఖిలపక్ష పార్టీల నేతలను ఢిల్లీకి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో బిసికుల సంఘాల జెఎసి చైర్మన్ కుందారపు గణేష్‌చారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఎఎస్ చిరంజీవులుతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ బిసిహక్కుల సాదనకు మరో మండల్ ఉద్యమానికి శ్రీకారం చుడుతామని అందులో భాగంగా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలను పర్యటిస్తామని తెలిపారు. ముందుగా మే మొదటివారంలో తమిళనాడులో పర్యటించి అక్కడి అఖిలపక్ష పార్టీల మద్దతు తీసుకొం టామన్నారు. ఆ తర్వాత బిహార్ పర్యటనచేసి అనంతరం తెలంగాణలో పర్యటిస్తామన్నారు. ఇక్క డ కులగణన పై ప్రజలను వివరాలు ఆడిగి తెలుసు కొంటామని తెలిపారు. మే రెండో వారంలో రాష్ట్రం లోని 33 జిల్లాల్లో బస్సు యాత్ర, నిర్వ హించి బిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. అలాగే మేచివరి వారంలో రాష్ట్రంలోని బిసి సంఘాలన్నీ కలుపు కుని బిసిల యుద్ధభేరి సభ నిర్వహించి దీనికి అన్నిరాష్ట్రల ముఖ్య మంత్రులు, ప్రతిపక్ష నేతలు ఆహ్వానిస్తామన్నారు. బిసి ఉద్యమాన్ని బలహీన పరిచేందుకు కొంత మంది కృత్రిమ ఉద్యమాలను సృష్టిస్తున్నారని, ఇది ప్రజలంతా గమనించాలని కోరారు.



సమావేశంలో అభివాదం చేస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, చిరంజీవులు, గణేష్‌చారి, కుల్కచర్ల శ్రీనివాస్, శ్యాం కురుమ తదితరులు

బిసిలకు రాజ్యాధికారం వస్తదనే అగ్రకులాల నేతలు కుట్ర పన్నుతున్నారని తెలిపారు. బిసి బిల్లు ఆమోదానికి హైదరాబాద్ కేంద్రంగా దేశవ్యాప్తంగా ఆగ్గిరాజేస్తామని జాజుల హెచ్చరించారు. బిసి ఇంటెలక్చువల్ ఫోరం చైర్మన్ చిరంజీవూలు మాట్లాడుతూ తమిళనాడు తరహాలో బిసి బిల్లును ఆమోదించి 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బిసి కుల సంఘాల జెఎసి కన్వీనర్ బాలగోని బాల రాజుగౌడ్, బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, బిసి నేతలు కనకాల శ్యాంకురుమ, ఎలికట్టె విజయ్‌కుమార్, లింగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నకిలీ పత్తి విత్తనాల దందా

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** వానకాలం సీజను ఇంకా నెల రోజులు ఉండగానే అప్పుడే రాష్ట్రంలో నకిలీ పత్తి విత్తనాల దందా ప్రారంభమైంది. ఏటా నకిలీ విత్తనాల అమ్మకాలు జరగడం సర్వసాధారణమైంది. ఈ నేపథ్యంలో వచ్చే సీజనుకు గాను ప్రధానంగా నిషేధిత బిటి 3 పత్తి విత్తనాలను అమ్మేందుకు కొందరు అక్రమార్కులు సిద్ధమయ్యారు. పక్క రాష్ట్రాల నుండి వాహనాల ద్వారా నకిలీ పత్తి విత్తనాలను దిగుమతి చేసుకుంటున్నట్లు తెలియవచ్చింది. ఎవరికీ అనుమానం రాకుండా వాటిని మామిడి తోటలు, శివారు ప్రాంతాల్లో నిల్వ చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, నంద్యాలతో పాటు, గుజరాత్, మహారాష్ట్ర, కార్నటక తదితర రాష్ట్రాల నుండి నకిలీ పత్తి విత్తనాలను కొనుగోలు చేస్తూ వాటిని ప్యాకింగ్‌లు చేసి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో రైతులకు విక్రయిస్తున్నట్లు సమాచారం.




గాంధీభవన్‌లో గురువారం మీడియాతో మాట్లాడుతున్న అద్దంకి దయాకర్

## బిఆర్ఎస్ అధ్యక్ష పదవి తీసుకొని రెండేళ్లలో కెటిఆర్ అధికారంలోకి రాగలరా?

### అధ్యక్ష పదవి ఎస్సీ ఎస్టీలకు ఇవ్వాలి

### ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభావార్త:** తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్ష పదవి స్వీకరించి రెండేళ్లలో రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చాడని మరి బిఆర్ఎస్ అధ్యక్ష పదవి తీసుకొని కెటిఆర్ రెండేళ్లలో బిఆర్ఎస్‌ను తిరిగి రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొని రాగలడా అని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ సవాల్ వేశారు. గాంధీభవన్‌లో గురువారం విలేఖరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ అధ్యక్ష పదవి ఎస్సీఎస్టీ వర్గాలక ఇవ్వాలని కనీసం వేరే వెలమనైనా బిఆర్ఎస్ అధ్యక్షుడిని చేయగలరా అని నిలదీశారు. కెటీఆర్ కి దమ్ముంటే పార్టీ అధ్యక్ష పదవి తీసుకొని బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తేవాలని అన్నారు. అధ్యక్ష పదవి చేపట్టిన రెండు సంవత్సరాలకే కాంగ్రెస్ పార్టీని రేవంత్ అధికారంలోకి తెచ్చారని రేవంత్ రెడ్డి లోని నాయకత్వ పటిమను దయాకర్ వివరించారు. బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరు? బిఆర్ఎస్ పార్టీకి జాతీయ అధ్యక్షుడు ఎవరు? కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంటో, నాన్ వర్కింగ్ ప్రెసిడెంటో ఆయనకే తెలియాలి 25 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీకా? టీఆర్ఎస్ పార్టీకా? తెలంగాణలో టీఆర్ఎస్ పార్టీ లేదుబిఆర్ఎస్ పార్టీ పుట్టి 2 ఏండ్లు అయింది. జనతా గ్యారేజ్ సినిమాలో ఓనర్ కొడుకు విలన్‌బీఆర్ఎస్ పార్టీ జనతా గ్యారేజ్ అయితే పార్టీ ఓనర్ కొడుకు కేటీఆర్ విలనా? కమలం పువ్వు కాడకి గులాబీ పువ్వును అంటగడుతున్నారుచంద్రబాబు మేము వేరువేరు కాదని కేటీఆర్ అంటున్నాడుచంద్రబాబుకి మాకు సారూప్యత ఉందని కేటీఆర్ చెబుతున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనిర్సిటి విషయంలో బీఆర్ఎస్ హ్యాండిల్స్ నుండి ఫోటోలు ఎందుకు డిలీట్ చేస్తున్నారో చెప్పాలని కోరారు.


తెలంగాణ ప్రభుత్వం
**ఫారం-VI**
**ప్రాథమిక ప్రకటన**
జిల్లా కలెక్టర్ కార్యాలయం :: సంగారెడ్డి
(చట్టం 30/2013 నందలి సెక్షన్ 11(1) యొక్క రూల్ 19లోని సబ్ రూల్ (1) చూడగలరు)
నెం.: G1/934/2025 తేది: 17.04.2025

ప్రజా ప్రయోజనార్థం అనగా "ప్రెషర్ మైన్ టు దుదగొండ (బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్)" కొరకు దుదగొండ గ్రామము మనూర్ మండలము సంగారెడ్డి జిల్లాలోని ఎ.3.22 గుంటల విస్తీర్ణం గల భూమి అవసరమైనదని తెలంగాణ ప్రభుత్వం/కలెక్టర్‌గారు భావించనైనది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము జి.ఓ.నెం. 10 ఇరిగేషన్ మరియు సి.ఎ.డి. (ఎల్.ఎ.ఆర్. & ఆర్(ఎ2) శాఖ తేది: 29.03.2022 ద్వారా సామాజిక ప్రభావమదింపునకు భూసేకరణ చట్టం పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు, 30/2013లోని చాప్టర్-II మరియు III లను మినహాయించడమైనది. ఇట్టి జి.ఓను తెలంగాణ రాజ పత్రము నందు నెం. 73, తేది: 08.04.2022 నందు ప్రచురించనైనది.

ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా పైన తెలిపిన "ప్రెషర్ మైన్ టు దుదగొండ (బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్)" కొరకు సంగారెడ్డి జిల్లా మనూర్ మండలము దుదగొండ గ్రామములోని ఎ.3.22 గుంటల విస్తీర్ణం గల భూమి సేకరణ నిమిత్తం అవసరమైయున్నవి వాటి వివరాలు దిగువ ఇవ్వబడినవి.

**షెడ్యూల్-I**
గ్రామము : దుదగొండ | మండలం : మనూర్ | జిల్లా : సంగారెడ్డి
ప్రెషర్ మైన్ టు దుదగొండ (బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్)

| క్ర.సం. | సర్వే నెం | భూమి వివరణ | భూ వినియోగ స్వభావం | భూసేకరణ విస్తీర్ణం | పేరు & తండ్రి పేరు | హద్దులు: ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | నిర్మాణాలు | వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 83/ఆ1/1 | పట్టా | మెట్ట | 0-0100 | పాండురంగారెడ్డి/లచ్చారెడ్డి | 84/2 | 80 | 87 | 82 | | |
| 2 | 83/ఆ2/2 | పట్టా | మెట్ట | | నర్సమ్మ/వెంకటరమణారెడ్డి | 84/2 | 80 | 87 | 82 | | |
| 3 | 83/ఆ2/1 | పట్టా | మెట్ట | | రమేష్/శంకర్ గౌండ | 84/2 | 80 | 87 | 82 | | |
| 4 | 83/ఉ | పట్టా | మెట్ట | | గొల్లబాయి అంజిరెడ్డి/భోజిరెడ్డి | 84/2 | 80 | 87 | 82 | | |
| 5 | 83 | పట్టా | మెట్ట | | గొల్లబాయి చంద్రమ్మ/అంజిరెడ్డి | 84/2 | 80 | 87 | 82 | | |
| 6 | 83/ఆ1/2/1 | పట్టా | మెట్ట | | తెలుగన్న/గద్దర్ రెడ్డి | 84/2 | 80 | 87 | 82 | | |
| 7 | 83/ఆ2 | పట్టా | మెట్ట | | మొహమ్మద్ హాజీ పాషా/జబ్బార్ సబ్ | 84/2 | 80 | 87 | 82 | | |
| 8 | 83/ఆ2/3 | పట్టా | మెట్ట | | గొల్లబాయి విజేందర్ రెడ్డి/గొల్లబాయి అంజిరెడ్డి | 84/2 | 80 | 87 | 82 | | |
| | | మొత్తం | | 0-0100 | | | | | | | |
| 9 | 87/1/1/1/2/2 | పట్టా | మెట్ట | 0-2320 | గోపాల్/నాగొండ | 86 | 80 | 76/1 | 83 | | |
| 10 | 87/1/1/1/1/2 | పట్టా | మెట్ట | | గోపాల్/నాగొండ | 86 | 80 | 76/1 | 83 | | |
| 11 | 87ఆ | పట్టా | మెట్ట | | భీరప్ప/మాణిక్‌గొండ | 86 | 80 | 76/1 | 83 | | |
| 12 | 87/ఆ3 | పట్టా | మెట్ట | | ముత్తమ్మ/నర్సాగొండ | 86 | 80 | 76/1 | 83 | | |
| 13 | 87/ఆ2 | పట్టా | మెట్ట | | మేకల మల్లమ్మ/శంకర్‌గొండ | 86 | 80 | 76/1 | 83 | | |
| 14 | 87/1/2 | పట్టా | మెట్ట | | మేకల మల్లమ్మ/శంకర్ గొండ | 86 | 80 | 76/1 | 83 | | |
| 15 | 87/1/1/1/2/1 | పట్టా | మెట్ట | | అశోక్/నాగొండ | 86 | 80 | 76/1 | 83 | | |
| 16 | 87/ఆ | పట్టా | మెట్ట | | ఎం.చంద్రమ్మ/నాగ్ గొండ | 86 | 80 | 76/1 | 83 | | |
| 17 | 87/2 | పట్టా | మెట్ట | | చింకోడ్ పండరి/చింకోడ్ బసుగొండ | 86 | 80 | 76/1 | 83 | | |
| 18 | 87/1/1/4/1 | పట్టా | మెట్ట | | శివ కుమార్/వీర్ గొండ | 86 | 80 | 76/1 | 83 | | |
| 19 | 87/ఆ | పట్టా | మెట్ట | | మేకల ప్రకాష్/నర్సుగొండ | 86 | 80 | 76/1 | 83 | | |
| 20 | 87/1/1/2 | పట్టా | మెట్ట | | గొల్లబాయి శివ్వరెడ్డి/అంజిరెడ్డి | 86 | 80 | 76/1 | 83 | | |
| 21 | 87/1/1/1/1/1 | పట్టా | మెట్ట | | మేకల సంగొండ/నాగ్ గొండ | 86 | 80 | 76/1 | 83 | | |
| 22 | 87/ఆ1 | పట్టా | మెట్ట | | పగిడకుల కుమార్/సత్తాయ్యండమ్ | 86 | 80 | 76/1 | 83 | | |
| 23 | 87/1/1/4/2 | పట్టా | మెట్ట | | గొల్లబాయి విఠల్ రెడ్డి/గొల్లబాయి విఠల్‌రెడ్డి | 86 | 80 | 76/1 | 83 | | |
| | | మొత్తం | | 0-2320 | | | | | | | |
| 24 | 86 | పట్టా | మెట్ట | 0-0530 | మారుతి/పీరప్ప | 5 | 87 | 88/2 | 83 | | |
| | | మొత్తం | | 0-0530 | | | | | | | |
| 25 | 80/3/1/1/2 | పట్టా | మెట్ట | 0-1830 | రమేష్/శంకర్ గొండ | 87 | 79 | 78 | 81/1 | | |
| 26 | 80/3/1/1/1/1/1/1 | పట్టా | మెట్ట | | నిర్మల దేవి/లక్ష్మారెడ్డి | 87 | 79 | 78 | 81/1 | | |
| 27 | 80/2 | పట్టా | మెట్ట | | బాలయ్య/పోచయ్య | 87 | 79 | 78 | 81/1 | | |
| 28 | 80/1/1 | పట్టా | మెట్ట | | బేగరి లింగయ్య/పోచయ్య | 87 | 79 | 78 | 81/1 | | |
| 29 | 80ఆ/1/1 | పట్టా | మెట్ట | | రొండ్ల గోపాల్‌రెడ్డి/వీర్ రెడ్డి | 87 | 79 | 78 | 81/1 | | |
| 30 | 80ఆ/2/2 | పట్టా | మెట్ట | | రొండ్ల విఠల్‌రెడ్డి/వీర్ రెడ్డి | 87 | 79 | 78 | 81/1 | | |
| 31 | 80ఆ/1/2/1 | పట్టా | మెట్ట | | రొండ్ల విఠల్‌రెడ్డి/వీర్ రెడ్డి | 87 | 79 | 78 | 81/1 | | |
| 32 | 80ఆ/2/2 | పట్టా | మెట్ట | | బేగరి ప్రభాకర్/పోగులయ్య | 87 | 79 | 78 | 81/1 | | |
| 33 | 80/4 | పట్టా | మెట్ట | | మేకల విఠ్ఠ/మేకల శంకర్ | 87 | 79 | 78 | 81/1 | | |
| 34 | 80/3/2 | పట్టా | మెట్ట | | మేకల శివకుమార్/మేకల శంకరయ్య | 87 | 79 | 78 | 81/1 | | |
| 35 | 80/3/1/2 | పట్టా | మెట్ట | | మేకల మల్లేష్/మేకల శంకర్ | 87 | 79 | 78 | 81/1 | | |
| 36 | 80/3/1/1/1/2 | పట్టా | మెట్ట | | బండ వసంత/బండ వెంకు గోపాల్‌రెడ్డి | 87 | 79 | 78 | 81/1 | | |
| 37 | 80/3/1/1/1/1/2 | పట్టా | మెట్ట | | మండది మహేందర్‌రెడ్డి/మండది రామకృష్ణారెడ్డి | 87 | 79 | 78 | 81/1 | | |
| 38 | 80ఆ/2/1/1 | పట్టా | మెట్ట | | పెద్దగొల్ల పద్మమ్మ/పెద్దగొల్ల సిద్ధయ్య | 87 | 79 | 78 | 81/1 | | |
| 39 | 80ఆ/2/1/2 | పట్టా | మెట్ట | | పెద్దగొల్ల పద్మమ్మ/పెద్దగొల్ల సిద్ధయ్య | 87 | 79 | 78 | 81/1 | | |
| 40 | 80/1/2 | పట్టా | మెట్ట | | ఉనిరిపల్లి సాయిలు/మల్లేశం | 87 | 79 | 78 | 81/1 | | |
| 41 | 80/3/1/1/1/1/1/2 | పట్టా | మెట్ట | | మధుపతి నరేశ్/చంద్రయ్య | 87 | 79 | 78 | 81/1 | | |
| 42 | 80/3/1/1/1/1/1/1/2 | పట్టా | మెట్ట | | కొత్త శశికాంత్‌రెడ్డి/నర్సింహారెడ్డి | 87 | 79 | 78 | 81/1 | | |
| | | మొత్తం | | 0-1830 | | | | | | | |
| 43 | 78/ఆ/1/2 | పట్టా | మెట్ట | 0-1970 | గాలప్ప/సంగప్ప | 80 | 85/5 (భాగం) | 77 | 79 | | |
| 44 | 78/ఆ/1/1 | పట్టా | మెట్ట | | రాంగోపాల్‌రెడ్డి/లక్ష్మారెడ్డి | 80 | 85/5 (భాగం) | 77 | 79 | | |
| 45 | 78ఆ | పట్టా | మెట్ట | | సంగమ్మ/ఆదెప్ప | 80 | 85/5 (భాగం) | 77 | 79 | | |
| 46 | 78/ఆ/2 | పట్టా | మెట్ట | | రవితేజ రెడ్డి/రాంగోపాల్‌రెడ్డి | 80 | 85/5 (భాగం) | 77 | 79 | | |
| | | మొత్తం | | 0-1970 | | | | | | | |
| 47 | 81/1ఆ | పట్టా | మెట్ట | 1-3400 | పాండురంగారెడ్డి/లచ్చారెడ్డి | 81/2 | 82 (భాగం) | 80 | 48 (రాఘాపూర్) | | |
| 48 | 81/1ఆ/1 | పట్టా | మెట్ట | | నర్సమ్మ/వెంకట రమణారెడ్డి | 81/2 | 82 (భాగం) | 80 | 48 (రాఘాపూర్) | | |
| 49 | 81/ఆ1 | పట్టా | మెట్ట | | నర్సమ్మ/వెంకట రమణారెడ్డి | 81/2 | 82 (భాగం) | 80 | 48 (రాఘాపూర్) | | |
| 50 | 81/2ఆ/1 | పట్టా | మెట్ట | | గిరిజ/పాండు రంగారెడ్డి | 81/2 | 82 (భాగం) | 80 | 48 (రాఘాపూర్) | | |
| 51 | 81/1ఆ/2 | పట్టా | మెట్ట | | నాగేందర్/వెంకయ్య | 81/2 | 82 (భాగం) | 80 | 48 (రాఘాపూర్) | | |
| 52 | 81/1ఆ/2 | పట్టా | మెట్ట | | నాగేందర్/వెంకయ్య | 81/2 | 82 (భాగం) | 80 | 48 (రాఘాపూర్) | | |
| 53 | 81/1ఆ/1 | పట్టా | మెట్ట | | శ్రుతి/నాగేందర్ | 81/2 | 82 (భాగం) | 80 | 48 (రాఘాపూర్) | | |
| 54 | 81/2ఆ | పట్టా | మెట్ట | | శ్రుతి/నాగేందర్ | 81/2 | 82 (భాగం) | 80 | 48 (రాఘాపూర్) | | |
| 55 | 81/2/ఆ | పట్టా | మెట్ట | | హన్మ నాయక్/మాణిక్ నాయక్ | 81/2 | 82 (భాగం) | 80 | 48 (రాఘాపూర్) | | |
| 56 | 81/1ఆ/2 | పట్టా | మెట్ట | | పెంటమ్మ [illegible]/వీర్ గొండ | 81/2 | 82 (భాగం) | 80 | 48 (రాఘాపూర్) | | |
| 57 | 81/2ఆ/1 | పట్టా | మెట్ట | | రాథోడ్ జాన్సిలాల్/సీతారాంనాయక్ | 81/2 | 82 (భాగం) | 80 | 48 (రాఘాపూర్) | | |
| 58 | 81/ఆ/1 | పట్టా | మెట్ట | | భీమనోల్ల జరమ్మ/సంగమేశ్వర్ | 81/2 | 82 (భాగం) | 80 | 48 (రాఘాపూర్) | | |
| 59 | 81/1ఆ/1 | పట్టా | మెట్ట | | భీమనోల్ల జరమ్మ/సంగమేశ్వర్ | 81/2 | 82 (భాగం) | 80 | 48 (రాఘాపూర్) | | |
| 60 | 81/1ఆ/3 | పట్టా | మెట్ట | | గౌండ్ల రాజుగౌడ్/గౌండ్ల వీరగౌడ్ | 81/2 | 82 (భాగం) | 80 | 48 (రాఘాపూర్) | | |
| | | మొత్తం | | 1-3400 | | | | | | | |
| | | మొత్తం | | 3-2200 | | | | | | | |

| క్రమ సంఖ్య | గ్రామం | చెట్లు | చెట్ల సంఖ్య | క్రమ సంఖ్య | నిర్మాణాలు | నిర్మాణాల సంఖ్య |
|---|---|---|---|---|---|---|
| | దుదగొండ | - | - | - | - | - |
| మొత్తము చెట్ల సంఖ్య | | | - | | | |

భూసేకరణ పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టం, 2013 (చట్టం నెం.30/2013 యొక్క సెక్షన్ 11(1) యొక్క నిబంధనల క్రింద సంబంధితులందరికీ ఈ ప్రకటన జారీచేయడమైనది. సదరు భూమి యొక్క ప్లానును జిల్లా కలెక్టర్, సంగారెడ్డి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, నారాయణఖేడ్ కార్యాలయము నందు ఏదైనా పని దినమున పరిశీలించవచ్చును. సదరు చట్టం యొక్క సెక్షన్ 12లో ఇతర పనులను చేయుటకై రెవెన్యూ డివిజనల్ అధికారి, నారాయణఖేడ్ మరియు వారి సిబ్బందిని తెలంగాణ ప్రభుత్వము/కలెక్టర్ అధికారమిచ్చినారు. చట్టం యొక్క సెక్షన్ 11(4) ననుసరించి కలెక్టర్ గారి నుండి ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటిఫికేషన్ ప్రచురణ తేది నుండి సదరు భూమికి సంబంధించి ఏవిధ వ్యవహారాలు, అనగా, అమ్మకం/కొనుగోలు వ్యవహారాలు జరపరాదు లేదా ఎట్టి ఎన్‌కంబరెన్స్‌లను సృష్టించరాదు. ఈ భూసేకరణ వల్ల ఏదేని ఆక్షేపణ గల ఎవరేని ప్రయోజనం గల వ్యక్తులు చట్టం యొక్క సెక్షన్ 15 క్రింద పొందుపర్చబడిన విధంగా ఈ నోటిఫికేషన్ ప్రచురణ తేది నుండి 60 (అరవై) రోజులలోగా తమ ఆక్షేపణలను జిల్లా కలెక్టర్/రెవెన్యూ డివిజనల్ అధికారి (భూసేకరణ అధికారి), నారాయణఖేడ్ వారి సమక్షంలో దాఖలు చేయవలెను.

సం/- తహశీల్దార్ మనూర్ మండలం | సం/- రెవెన్యూ డివిజనల్ అధికారి నారాయణఖేడ్ | సం/- అదనపు కలెక్టర్, సంగారెడ్డి | సం/- జిల్లా కలెక్టర్ సంగారెడ్డి జిల్లా

DIPR RO.NO: 53/LA/PP/Advt/Pub/2025-26



भारत सरकार
कारपोरेट कार्य मंत्रालय
त्वरित कॉर्पोरेट समापन प्रसंस्करण केंद्र (सी-पेस),
आई.आई.सी.ए. बिल्डिंग, 7वीं मंजिल,
प्लाट P-6,7,8, से.-5, आई.एम.टी. मानेसर, गुड़गांव,
हरियाणा - 122050.
Email: roc.cpace@mca.gov.in

భారత ప్రభుత్వం
కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్ (C-PACE)
IICA బిల్డింగ్, 7వ అంతస్తు, ప్లాట్ P-6,7,8,
సెక్టార్-5, IMT మనేసార్, గుర్‌గావ్, హర్యానా-122050
ఇ-మెయిల్: roc.cpace@mca.gov.in

**ఫారం నం. STK-6**
**బహిరంగ ప్రకటన**
(2013, కంపెనీల చట్టం యొక్క సెక్షన్ 248 యొక్క ఉప సెక్షన్ (4) మరియు ఉప సెక్షన్ (2)కు అనుసరించి మరియు కంపెనీల యొక్క నిబంధన 7 (కంపెనీల యొక్క రిజిస్టర్ నుండి కంపెనీల యొక్క పేర్లు తొలగింపు) నిబంధనలు, 2016)

బహిరంగ ప్రకటన: ROC/C-PACE/STK-2/248(2)/2025-26/145 తేది :- 16.04.2025

రిఫరెన్స్:
1) కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 248 క్రింద తెలంగాణ రాష్ట్రంలోని కంపెనీలు (84) యొక్క పేర్లు తొలగింపు లేదా కొట్టివేయడం విషయంలో. వాటికి సంబంధించి:

| క్ర.సం. | పని ఐటమ్ | CIN | కంపెనీ పేరు |
|---|---|---|---|
| 1 | AB2820636 | U72900TG2018PTC122391 | ACAUSAL ఆటోమేషన్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 2 | AB2853253 | U47110TS2023PTC177013 | బై ఫిట్ న్యూట్రిషన్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 3 | AB2863208 | U62013TS2023PTC174577 | యాప్ జెనిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 4 | AB2870017 | U72200TG2015OPC099738 | వెబ్ ఫోకస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (OPC) |
| 5 | AB2881765 | U15129TG2016PTC109263 | శ్రీ సత్యలక్ష్మి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 6 | AB2905800 | U49300TS2024PTC188220 | శ్రీ ఇంద్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 7 | AB2931062 | U40200TG2023PTC170217 | గ్రీన్‌కో RG1 సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 8 | AB2943609 | U80900TG2018PTC125373 | ఆల్లెలాగ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 9 | AB2944949 | U92400TG2022PTC164384 | ఇండై బెంచ్ స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 10 | AB2947074 | U40200TG2023PTC170427 | గ్రీన్‌కో RG3 సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 11 | AB2955598 | U65993TG2022PTC163110 | పరిహార్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 12 | AB2963690 | U74999TG2006PLC051086 | UBE టూల్స్ లిమిటెడ్ |
| 13 | AB2965773 | U72200TG2015PTC102288 | సైబర్‌నూర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 14 | AB2971681 | U51909TG2023PTC170451 | గ్రీన్‌కో RG 14 సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 15 | AB2983130 | U45300TS2024PTC185857 | S V ఆటో డాక్ ఆటోమోటివ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 16 | AB2984858 | U74999TG2021PTC150276 | ఎవిడెంట్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 17 | AB2987358 | U72900TG2020PTC139203 | ATZ గ్లోబల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 18 | AB2994903 | U73100TS2023PTC176872 | ఇన్విబజ్ బ్రాండింగ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 19 | AB3001068 | U63090TG2011PTC073948 | ARKA ఎయిరో సైల్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 20 | AB3012322 | U72200TG2008PTC061739 | ఆరెంజ్ ఓన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 21 | AB3013842 | U45101TG2006PLC051055 | UBE ప్రాజెక్ట్స్ లిమిటెడ్ |
| 22 | AB3027341 | U23209TG2021PTC155717 | బాలాజీ బయోనాల్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 23 | AB3035632 | U45400TG2011PTC076035 | శ్రీ బిస్వా బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 24 | AB3038619 | U72900TG2022PTC169415 | సరటోగా సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 25 | AB3041791 | U21000TG2021PTC155275 | ఎవాన్ పేపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 26 | AB3044617 | U51909TG2022PTC166440 | వేదసార ఇండస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ |
| 27 | AB3059915 | U72900TG2022PTC162659 | సూపర్‌స్క్రిబ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 28 | AB3061768 | U72900TG2014PTC093969 | కాస్మిక్ కాయికా టెక్నాలజీస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 29 | AB3065086 | U15129TG2022PTC165609 | ఆక్విలైఫ్ బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 30 | AB3072825 | U65921TG1988PTC008673 | రాజ్ కమల్ లీజింగ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 31 | AB3074583 | U41001TS2023PTC175808 | సిరిగాయత్రి ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ |
| 32 | AB3075671 | U85100TG2020PTC145265 | శంకర్‌లాల్ అండ్ సన్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 33 | AB3080198 | U22100TG2022PTC169034 | గర్ల్జీ స్పోర్ట్స్ & డిజిటల్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 34 | AB3080495 | U74999TG2016PTC110753 | ఈగిల్ ఐ కమ్యూనికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 35 | AB3085689 | U72900TG2017PTC119851 | హేపీ జిరాఫీ ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 36 | AB3085963 | U70109TG2019PTC137006 | మెగా ప్రాపర్టీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 37 | AB3088263 | U72200TG2018PTC122769 | BSMS ఇన్ఫో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 38 | AB3092356 | U62099TS2023PTC175802 | డేటా ట్రెంచ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 39 | AB3097871 | U52609TG2017PTC115218 | S.A.V.E. ఆప్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 40 | AB3102779 | U72200TG2008PTC058498 | గ్రేట్ డేటా సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 41 | AB3104134 | U40300TG2020PTC138373 | శ్రీ టెకూన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 42 | AB3105627 | U40101TG2015PTC099906 | లైటోర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ |
| 43 | AB3112087 | U29303TG2018PTC127169 | ఇన్నో బిల్డ్ ఇంజనీరింగ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 44 | AB3114299 | U72900TG2020PTC141759 | హేష్‌ఫిన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 45 | AB3117110 | U45201TG2022PTC161997 | నరేష్ కుమార్ ఇంజనీరింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 46 | AB3118216 | U32111TS2023PTC173283 | నామాన్స్ గోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 47 | AB3120529 | U46596TS2024PTC186560 | వివిజెన్ బయో ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 48 | AB3124345 | U72900TG2022FTC163924 | అనిశ్రీ సాఫ్ట్‌వేర్ కన్సల్టెన్సీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 49 | AB3125807 | U18109TG2022PTC159170 | ఫర్ యు టెక్స్‌టైల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 50 | AB3126125 | U45201TG2020PTC146521 | A1 క్వాలిటీ కన్‌స్ట్రక్షన్ & ఇంటీరియర్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 51 | AB3126282 | U62091TS2024PTC188861 | స్ట్రైకర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 52 | AB3126415 | U72300TG2015PTC100984 | VSCALE టెక్నాలజీస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 53 | AB3128242 | U74999TG2017PTC115359 | సుద్దాల ఆడియో వీడియో ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 54 | AB3128310 | U65992TG2000PTC035576 | అజయ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 55 | AB3129006 | U24230TG2020PTC141168 | ద్యుతి ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 56 | AB3129066 | U74999TG2016PTC113286 | ఈజ్ ఎసిస్ట్ ఇన్ఫర్మేషన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 57 | AB3133495 | U74140TG2003PTC042103 | మిన్‌మేన్ కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 58 | AB3134642 | U72200TG2020PTC146543 | VSRMKP టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 59 | AB3137836 | U24299TG2019PTC136404 | సికోపా ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 60 | AB3145980 | U52110TG2011PTC072759 | నాథ్ అగ్రి ట్రేడ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 61 | AB3157504 | U20299TS2023PTC178124 | అల్ట్రా బయోసైన్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 62 | AB3162277 | U15412TG2014PTC095227 | శ్వేతా కన్ఫెక్షనరీ ప్రైవేట్ లిమిటెడ్ |
| 63 | AB3162385 | U72200TG2016PTC112823 | హిటా ఇన్ఫర్మేటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 64 | AB3165174 | U52100TG2011PTC072903 | మదన్ అగ్రో ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 65 | AB3167483 | U52100TG2011PTC072813 | దయాళు ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 66 | AB3167584 | U72200TG2017PTC121141 | ఐయోడాటెన్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 67 | AB3181179 | U62011TS2024OPC183544 | ప్రెసిషన్‌టెస్ట్ ఆటోమేషన్ ప్రైవేట్ లిమిటెడ్ (OPC) |
| 68 | AB3198265 | U52100TG2010PTC067701 | మయూర్ అసోసియేట్స్ లైఫ్ స్టైల్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ |
| 69 | AB3204804 | U72200TG2000PTC034403 | గ్రోవెల్ ఫిన్‌కాప్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 70 | AB3225203 | U74999TG2021OPC154409 | KS మ్యాన్ పవర్ కన్సల్టెన్సీ (OPC) ప్రైవేట్ లిమిటెడ్ |
| 71 | AB3225467 | U24304TG2020PTC141209 | అగ్రతా ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 72 | AB3227478 | U72900TG2011PTC077935 | అపోలో లెర్నింగ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 73 | AB3229170 | U46497TS2023PTC180357 | ఫ్రావెస్ ఫార్మా ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 74 | AB3250572 | U72900TG2018PTC126257 | ANENT ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 75 | AB3256959 | U72200TG2018PTC129017 | దార్వి విల్లి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 76 | AB3261559 | U41000TS2024PTC185009 | D.S.R. హాస్పిటాలిటీ అండ్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ |
| 77 | AB3263240 | U74999TG2020PTC141039 | లీప్‌ఎడ్జ్ నెట్‌వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 78 | AB3266901 | U72200TG2007PTC054307 | ఆస్ట్రాల్ ప్రైన్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 79 | AB3270383 | U29309TG2021PTC155480 | ఫ్లూయిడ్ సైన్స్ డైనమిక్స్ గ్యాస్ సీల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 80 | AB3283323 | U45201TG2019PTC131444 | GRACS ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 81 | AB3285007 | U31909TG2006PLC050993 | UBE వెల్డ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ |
| 82 | AB3296948 | U18209TG2017PTC118818 | పెళ్లికూతురు సిల్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 83 | AB3297279 | U62013TS2023OPC175600 | ఫిన్‌సాయి ఇండియా (OPC) ప్రైవేట్ లిమిటెడ్ |
| 84 | AB3312560 | U55209TG2021PTC149587 | AMITY ఫోర్స్‌ఫుల్ ప్రైవేట్ లిమిటెడ్ |

2) పైన పేర్కొనబడిన కంపెనీల నుండి కంపెనీల యొక్క రిజిస్ట్రార్‌కు కంపెనీల చట్టం 2013 యొక్క 248(2) సెక్షన్ క్రింద కంపెనీల యొక్క రిజిస్టర్ నుండి వారి పేరు(లు) తొలగించడానికి దరఖాస్తులు అందాయని ఇందుమూలముగా ప్రకటన ఇవ్వడమైనది. వారి కంపెనీ ఇన్‌కార్పొరేషన్ తర్వాత ఒక సంవత్సరంలోపుగా వ్యాపారం ప్రారంభించడంలో విఫలమైన కారణం కానీ లేదా ముందు వెనువెంట వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాల కాలానికి ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ నిర్వర్తించకపోవడం కారణం కానీ, మరియు అటువంటి కాలంలో నిద్రాణమైన కంపెనీ స్థితి పొందడానికి కారణంగా కానీ కంపెనీల చట్టం 2013 యొక్క 455 సెక్షన్ క్రింద ఎటువంటి దరఖాస్తు(లు) పెట్టకపోవడం కారణంగా కానీ లేదా కంపెనీ(లు) నిద్రాణ కంపెనీ/చందాదారులుగా నిద్రాణ స్థితి పొంది మెమొరాండంకు కంపెనీ ఇన్‌కార్పొరేషన్ సమయంలో చెల్లించవలసిన చందా చెల్లించకపోవడం వలన కారణంగా కానీ మరియు దాని ప్రభావం కలిగించే డిక్లరేషన్ ఇన్‌కార్పొరేషన్ నుండి ఒక వంద మరియు ఎనభై రోజులలోపుగా ఫైల్ చేయకపోవడం వలన కానీ సెక్షన్ 10A/యొక్క సబ్ సెక్షన్ (1) క్రింద ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ నిర్వర్తించకపోవడం వలన గానీ, సెక్షన్ 12 యొక్క సబ్ సెక్షన్ (9) క్రింద భౌతికంగా తనిఖీ తెలిపిన ప్రకారం ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ చేయకపోవడం వలన కానీ, వారికి దాని/వారి కంపెనీలుగా రిజిస్ట్రేషన్ కొనసాగింపునకు ఒక కోర్కెలేదని మరియు తొలగింపు/కొట్టివేయడానికి అర్థించారని ఇందుమూలముగా ప్రకటించడమైనది.
3) ఆ ప్రకారం, కంపెనీల యొక్క రిజిస్ట్రార్ పైన పేర్కొన్న కంపెనీల పేర్లు, కంపెనీల రిజిస్టర్ నుండి తొలగించుట లేదా కొట్టివేయడం ప్రతిపాదిస్తున్నారు.
4) కంపెనీల రిజిస్టర్ నుండి కంపెనీల పేర్లు తొలగింపు లేదా కొట్టివేయడం ప్రతిపాదనపై ఏ వ్యక్తికైనా అభ్యంతరం ఉంటే అతడు లేదా ఆమె అభ్యంతరాన్ని ఈ ప్రకటన ప్రచురింపబడిన తేదీ నుండి ముప్పై రోజులలోగా పైన పేర్కొనబడిన కార్యాలయం చిరునామాకు పంపవచ్చును.

ఇర్ఫాన్ టిర్కే
అసిస్టెంట్ రిజిస్ట్రార్
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్
CBC 07123/11/0108/2526

### భారత్ సమ్మిట్, మిస్‌వరల్డ్ పోటీల క్రమంలో పూర్తి భద్రత

# రాష్ట్రంలో హై అలర్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 24:** జమ్ము కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రదాడి జరిగిన తరుణంలో మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇంటెలిజెన్స్ హెచ్చరికలతో పోలీస్ శాఖ అలర్ట్ అయ్యింది. హైదరాబాద్‌లో ప్రతిష్ఠాత్మకమైన ఈవెంట్లు ఉన్న తరుణంలో సెక్యూరిటీని పూర్తి స్థాయిలో అప్రమత్తం చేసింది. శుక్రవారం, శనివారం (ఏప్రిల్ 25,26 తేదీల్లో) భారత్ సమ్మిట్, మే 7 నుంచి మిస్ వరల్డ్-2025 ఈవెంట్లు ఉండటంతో పోలీస్ వర్గాలు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తున్నారు. భారత్ సమ్మిట్‌లో జాతీయ, అంతర్జాతీయ రాజకీయ, ఆర్థికరమైన అంశాలపై చర్చ జరుగనుంది. ఈ సమ్మిట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సహా వంద దేశాల నుంచి దాదాపు 400 మంది హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. అదే విధంగా మిస్ వరల్డ్ పోటీలకు 140 దేశాల నుంచి కంటెస్టెంట్స్ హాజరవుతారు. ఇవన్నీ అత్యంత ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలు కావడంతో పోలీస్ యంత్రాంగానికి సవాల్‌గా మారింది. ఈ కార్యక్రమాలకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు కార్యాచరణ రూపొందిస్తున్నారు. అందులో భాగంగా హెచ్ఐసిసి, సైబరాబాద్ పరిసర ప్రాంతాల్లో పటిష్టమైన నిఘాను పోలీసులు ఏర్పాటు చేస్తున్నారు. కశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడి జరిగిన తరుణంలో దేశ వ్యాప్తంగా మరిన్ని ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికలతో రాష్ట్ర పోలీసులు అప్రమత్తం అయ్యింది. దీంతో కౌంటర్ ఇంటెలిజెన్స్ సహా అన్ని విభాగాలు అప్రమత్తం అయ్యాయి. హైదరాబాద్ సహా దేశంలో ఉగ్రవాద ప్రభావిత రాష్ట్రాలు మరింత అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరికలు జారీ చేసిన క్రమంలో ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేకంగా మానిటరింగ్ చేస్తోంది. ఈ క్రమంలో సిఎస్ శాంతికుమారి రాష్ట్ర పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. నిఘా సంస్థల హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో డిజిపి జితేందర్ రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులకు పలు అంశాలపై సూచనలు చేశారు. కౌంటర్ ఇంటెలిజెన్స్ ద్వారా వివరాలు సేకరిస్తున్నారు. అనుమానితులు, సమస్యాత్మక ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా పెట్టినట్లు తెలుస్తోంది. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ప్రాంతాలను గురువారం రాత్రి నుంచే తమ ఆధీనంలోకి తీసుకున్నారు. హైటెక్ సిటీ సహా విదేశీయులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో స్థానిక పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. పాతబస్తీ సహా అనుమానిత ప్రాంతాల్లో పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా పెట్టారు.

### పాతబస్తీలో అక్రమంగా నివాసముంటున్న

## స్లీపర్ సెల్స్‌ను ఏరేయాలి

### మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** తక్షణమే ముందు జాగ్రత్త చర్యగా పాతబస్తీలో అక్రమంగా నివాసముంటున్న స్లీపర్‌సెల్స్‌ను ఏరి పారేయాలని మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లా డారు. పహల్గామ్ ఉగ్రమూక సంఘటన దేశాన్ని కుదిపివేసిందని, పర్యాటకులపై పాశవిక పైశాచిక దాడితో మరీమరీ ఎంచుకుని కాల్పులు జరిపినట్లుగా ఆ దాడి స్పష్టంగా కనపడిం దన్నారు. యావత్ భారతదేశం అంతా ఈ సంఘటనను ఖండిస్తుం దని, వివిధ రకాల నిరసనలు తెలియ జేస్తూ, భారత్ మరింత కఠినంగా వ్యవహరిం చాలని కేంద్ర ప్రభుత్వా నికి అండగా నిలుస్తు న్నారని అన్నారు. ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం ప్రాథమికంగా కొన్ని కఠిన నిర్ణయాలు ప్రకటించిందన్నారు. ఉగ్రవాదాన్ని ప్రేరేపించిన సంస్థలు, వ్యక్తులు, పొరుగున ఉన్న దేశాలు తప్పకుండా మూల్యం చెల్లించవలిసి వస్తుందని భారత ప్రజలు భావిస్తున్నారని అన్నారు. హైదరాబాద్ పాత నగరంలో ఇప్పటికే వీసా గడువులు తీరి ఇంకా నివాసం ఉంటున్న అక్రమ వలసదారులు, బంగ్లాదేశీయులు, పాకిస్తానీలు, టూరిస్ట్‌గా వచ్చినటువంటి వ్యక్తులు, వీసా గడువుదీరిన పౌరులు కూడా ఉంటున్నారని సమాచారం అన్నారు. పాతబస్తీలో ఈ రకంగా ఉంటున్నటువంటి వ్యక్తులను పోలీసు యంత్రాంగం తరిమివేయాలని బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు. అందుకోసం పోలీసులకు స్వేచ్ఛ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఎంఐఎం, బిఆర్ఎస్ పార్టీతో కొంతకాలం దోస్తానా చేసింది. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్‌తో కలిసి నడుస్తోంది. దీంతో నిస్సహాయ స్థితిలో పోలీసులు ఉన్నట్లుగా చాలా సందర్భాల్లో కనపడుతుందన్నారు. హైదరాబాద్‌లో స్లీపర్ సెల్స్ ఉన్నారని అనేక సందర్భాల్లో ఎన్ఐఏ, ఐబి హెచ్చరికలు జారీచేశాయి. వారికి రకరకాలుగా మద్దతిస్తూ, వారి గొంతుకగా నిలబడుతున్నటువంటి లోక్‌సభ సభ్యుడి వ్యవహారాలు కూడా బయటకు వచ్చాయన్నారు. వారి రాజకీయ మైత్రి, అవకాశవాద మైత్రి ప్రజల ప్రాణాలను పణంగా పెట్టేలా ఉండొద్దన్నారు. మరోవైపు బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల ఉత్సవాలు జరుపుకోవాలని తహతహలాడుతుందని, సమావేశాలు, సమీక్షలు, స్థల సందర్శనలు చేస్తూ ఏదో సాధించామన్నామట్లుగా ఆ ఉత్సవాలు జరుపుకోవాలని ఆలోచిస్తున్నారని అన్నారు. అసలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏం సాధించిందని ఉత్సవాలు జరుపుకోవాలనుకుంటున్నారు? టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చి ఫెయిల్యూర్ అని చూపించుకున్నారన్నారు. కోటి కుటుంబాల తెలంగాణ అని ప్రారంభించిన ఉద్యమంలో ఒకే కుటుంబం కొరకు ఉన్నామని వ్యవహరించి ఫెయిలైంది ఈ బిఆర్ఎస్ పార్టీ అన్నారు. అసలు బిఆర్ఎస్ పార్టీ ఎవరి కోసం ఉత్సవాలు జరుపుకోవాలనుకుంటుందని ప్రశ్నించారు. ప్రతి కుంభకోణంలో బిఆర్ఎస్ పాత్రే ఉన్నదని, విచారణ ఎదుర్కొంటుందన్నారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చారు.



గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

### బాలబ్రహ్మేశ్వరస్వామి

## ఆలయ ప్రధానఅర్చకుని సస్పెన్షన్

**అలంపూర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్‌శర్మను దేవాదాయశాఖ అధికారులు సస్పెండ్ చేసినట్లు ఆలయ ఇఒ పురేందర్‌కుమార్ తెలిపారు. అయనపై వచ్చిన ఆరోపణలపై దేవాదాయ శాఖ అధికారులు విచారణ చేసిన తరువాత అతనిపై సస్పెండ్ వేటు వేసారన్నారు. అలాగే ప్రధాన అర్చకుని దగ్గర ఉన్న ఆభరణాలు, వస్తువులు ఆలయానికి అప్పచెప్పాలని ఇఒ అన్నారు.

## సీతమ్మసాగర్, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్‌కు సాంకేతిక సలహా కమిటీ అంగీకారం

**హైదరాబాద్, ఏప్రిల్ 24,ప్రభాతవార్త:** సీతమ్మసాగర్, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు సాంకేతిక సలహాకమిటి అంగీకారం తెలిపింది. గురువారం కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని టిఎసి చైర్మన్ దేబశ్రీ ముఖర్జీ, కేంద్రజలసంఘం చైర్మన్ ముకేష్ కె సిన్హా ఆధ్వర్యంలో మధ్యాహ్నం జరిగిన సమావేశంకు తెలంగాణ నీటిపారుదలశాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జ, ఇఎన్‌సి జి అనిల్‌కుమార్, కొత్తగూడెం ఎస్ఇ శ్రీనివాసరెడ్డి గోదావరి బేసిన్ డిడి సుబ్రమణ్య ప్రసాద్‌లు హాజరైనారు. సీతమ్మసాగర్ ఎస్ఆర్ఎల్ఐ 67.05 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించడానికి 2023 జూన్‌లో ప్రతిపాదనలు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలకు సాగునీరు తాగునీరు అందిచడానికి ఈ ప్రాజెక్టు ఉపయోగ పడుతోంది. రూ. 19955 కోట్లు అంచనా వ్యయంగా నిర్ధారించారు. 2026వరకు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. బ్యారేజీ పొడవు 1332.75మీటర్లు ఉంటుంది.

## గ్రామీణ బ్యాంకుల్లో దినసరి ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

### హైకోర్టు తీర్పు

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** తెలంగాణ గ్రామీణ బ్యాంకులో రోజు వారీ (డైలీ పేమెంట్) వేతనం పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉపశమనం కలిగిస్తూ హైకోర్టు తీర్పు నిచ్చింది. ప్రస్తుతం పనిచేస్తున్నవారి సర్వీసు వ్యవధిని బట్టి వెయిటేజీ ఇచ్చి, ఆరు నెలల్లో క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని ధర్మాసనం ఆదేశించింది. సుదీర్ఘకాలం నుంచి తాత్కాలిక పద్ధతిలో పనిచేస్తున్న తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకును ఆదేశించాలంటూ 456 మంది తాత్కాలిక ఉద్యోగులు గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గ్రామీణ బ్యాంకు కేంద్ర, రీజనల్ కార్యాలయాలతోపాటు 400 శాఖల్లో 20 ఏళ్లుగా రోజువారీ వేతన విధానంలో పనిచేస్తున్నామని.. సర్వీస్ బెనిఫిట్స్ ఇవ్వాల్సి వస్తుందనే ఉద్దేశంతో తమను క్రమబద్ధీకరించడం లేదని పిటిషనర్లు కోర్టుకు విన్నవించారు. ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంకు తాత్కాలిక ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని హైకోర్టు తీర్పు ఉందని వివరించారు. దీనిపై జస్టిస్ పుల్ల కార్తీక్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా గ్రామీణ బ్యాంకు తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ పిటిషనర్లు ఔట్‌సోర్సింగ్ కార్మికులని, వారికి బ్యాంకుతో ఉద్యోగయాజమాన్య సంబంధం లేదని వివరించారు. కానీ ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంకు కేసులో ఇలాంటి వాదనలు నిలబలేదని, సుప్రీంకోర్టు కూడా క్రమబద్ధీకరణను సమర్థించిందని ధర్మాసనం గుర్తు చేసింది. ఈమేరకు దీనిపై విచారించిన ధర్మాసనం గ్రామీణ బ్యాంకుల్లో డైలీ వేజెస్‌పై పనిచేస్తున్న 456 మంది ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ధర్మాసనం ఆదేశించింది. అలాగే గ్రామీణ బ్యాంకుల్లో పనిచేస్తున్న మెసెంజర్లు, స్వీపర్లు, ఇతర సాధారణ కార్మికులను వారి అర్హతలను బట్టి శాశ్వత ఉద్యోగులుగా ఆఫీసు అటెంటెండ్స్ పోస్టుల్లోకి తీసుకోవాలని సూచించింది. అయితే ఇప్పటికే సర్వీసును వదిలేసిన వారికి, చనిపోయిన వారికి ఈ ఆదేశాలు వర్తించవని స్పష్టం చేసింది.

# రేణికుంట వద్ద లారీ, ఆటో ఢీ

### ఆటో డ్రైవర్, మహిళ మృతి.. మరో ఐదుగురికి గాయాలు



**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** తిమ్మాపూర్ మండలం రేణికుంట పరిధిలోని రాజీవ్ రహదారిపై గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ, ఆటో ఢీకొని ఇద్దరు మృతి చెందగా, ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. రేణిగుంట శివారులోని ఆర్కే ఇండస్ట్రీస్ రైస్ మిల్ నుండి లోడుతో గిళీ 02 గిదీ 8729 నంబర్ గల లారీ రాజీవ్ రహదారి పైకి రావడంతో బెజ్జంకి నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న గిళీ 02 గిని 0940 నంబర్ గల ఆటో డీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ కాసర్ల తిరుపతి(58) అక్కడికక్కడే మృతిచెందగా ఆసుపత్రిలో చికిత్స పొందుతు బెజ్జంకి క్రాసింగ్ కి బీరెడ్డి నక్షత్రమ్మ(57) మృతి చెందినది. ఆటోలో ప్రయాణిస్తున్న సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మాచాపూర్ కి చెందిన పొన్నం సాయి కిరణ్, బెజ్జంకి కి చెందిన ఆయిలీనేని నవీన్ రెడ్డి, దాచారం కి చెందిన కలిపాక మంజుల, బెజ్జంకి క్రాసింగ్ కు చెందిన బీరెడ్డి ఆనంద రెడ్డి, ఆటో డ్రైవర్ భార్య కాసర్ల కరుణ, కూతురు కరీంనగర్ కి చెందిన మడుపు మోనిక లకు గాయాలు అయ్యాయి. నలుగురు మహిళలు ఇద్దరు పురుషులకు గాయాలయ్యాయి గాయపడిన క్షతగాత్రులను ఆంబులెన్స్ లలో కరీంనగర్ లోని ఆసుపత్రికి తరలించారు. మృతురాలు నక్షత్రం కూతురు శౌరీలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్ఎం డిఎస్సై వివేక్ తెలిపారు. కాగా సంఘటన స్థలాన్ని కరీంనగర్ రూరల్ ఏసిపి శుభం ప్రకాష్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**హెచ్కేఆర్ అంబులెన్స్ ఆలస్యం...**

రేణికుంట టోల్ ప్లాజాకు రెండు కిలోమీటర్ల దూరంలో ప్రమాదం జరిగిన హెచ్ కె ఆర్ కి చెందిన అంబులెన్స్ ఆలస్యంగా రావడం పై వాహనదారులు మండి పడుతున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుంటే రాజీవ్ రహదారికి చెందిన అంబులెన్స్ వారు నిరక్ష్యంగా వ్యవహరిస్తూ ఆలస్యంగా రావడంతో ప్రాణాలకే ముప్పు వచ్చిందని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు రాజీవ్ రహదారి పైన హెచ్ కె ఆర్ అంబులెన్స్ను తక్షణమే స్పందించేలా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

**హెచ్కేఆర్ సిబ్బందికి ఎసిపి హెచ్చరిక**

రేణికుంట వద్ద ఉన్న టోల్ ప్లాజా సిబ్బందికి కరీంనగర్ రూరల్ ఏసిపి శుభం ప్రకాష్ వార్నింగ్ ఇచ్చారు. రేణికుంట వద్ద జరిగిన రోడ్డు ప్రమాద సంఘటన స్థలానికి ఏసిపి వచ్చి పరిశీలించారు. అక్కడే ఉన్న టోల్ ప్లాజా సిబ్బందితో ఆయన మాట్లాడారు. ప్రమాదాలు జరిగే స్థలాలను ఇప్పటికే గుర్తించి హెచ్కెఆర్ కి సూచనలు చేయడం జరిగిందని,.అయినా స్పందించక పోవడంపై ఆయన సిబ్బందికి వార్నింగ్ ఇచ్చారు. ప్రమాదాలు జరిగితే హెచ్కెఆర్ వారినే బాధ్యులను చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. రాత్రి వేళల్లో డివైడర్ల వద్ద లైటింగ్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే లైట్లు ఏర్పాటు చేయాలని ఎల్ఎండి పోలీస్ స్టేషన్ నుండి హెచ్ కె ఆర్ యాజమాన్యానికి లెటర్ రాయడం జరిగిందని, ఇప్పటివరకు స్పందించ లేదని ఆయన అన్నారు. సమ యజమానుయానికి చెబుతామని హెచ్ కె ఆర్ సిబ్బంది తెలిపారు.

## సమగ్ర శిక్ష పిటిఐలను సైతం రెన్యువల్ చేయాలి

### ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సమగ్రశిక్షలో విధులు నిర్వహిస్తున్న పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్స్ (పిటిఐ)ను కూడా 2025-26 విద్యా సంవత్సరానికి రెన్యువల్ చేయాలని సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షలో విధులు నిర్వహిస్తున్న 18000 మంది ఉద్యోగులను 3 రోజులు పాటు విధుల నుంచి తొలగించి.. తరువాత తిరిగి 2025-26 విద్యా సంవత్సరం కోసం విధుల్లోకి తీసుకుంటారని తెలిపారు. అందుకు సంబంధించిన ఉత్తర్వులను పాఠశాల విద్య శాఖ ఇప్పటికే జారీ చేసిందని తెలిపారు. అయితే అదే సమగ్ర శిక్షలో పనిచేసే 2300 మంది పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్స్ (పిటిఐ)లకు మాత్రం ఇది అమలు కావడం చేయడం లేద న్నారు. వేసవిసెలవుల అనంతరం స్కూల్స్ ప్రారంభం నుంచి విధుల్లోకి తీసుకుంటామని చెబుతున్నారని.. ఇది సరైన విధానం కాదన్నారు. తాము చేపట్టిన సమ్మె సందర్భంగా ఈ ఏడాది జనవరి 6న సమ్మె విరమణ ఒప్పందాలలో పిటిఐలకు 12 నెలల వేతనం అమలు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని యాదగిరి గుర్తు చేశారు. కానీ ఇప్పటి వరకు సమ్మె హామీలు ఒక్కటి కూడా నెరవేర లేదన్నారు. అంతేకాకుండా సమ్మె కాలానికి వేతనం ఇస్తామని హామీ ఇచ్చి ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. సమగ్ర శిక్షలోని అందరి ఉద్యోగులను రీఎంగేజ్ చేసి... కేవలం పిటిఐలను విస్మరించడం బాధాకరమని.. వెంటనే ప్రభుత్వం ఉన్నతాధికారులు వెంటనే చొరవ చూపి సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్నిరకాల ఉద్యోగులకు ఏ విధానం అయితే ఉందో అదే విధానం పిటిఐలకు కూడా అమలుచేయాలని యాదిగిరి డిమాండ్ చేశారు. వేసవి సెలవుల్లో రెండు నెలలలు ఉపాధిలేక పిటిఐలు కుటుంబ పోషణ భారమై తీవ్రమానసిక వేదనకు గురవుతున్నారని, 13 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తున్నందున మానవతా దృక్పథంతో వెంటనే విధుల్లోకి తీసుకోవాలని దుండిగల్ యాదగిరి ప్రభుత్వాన్ని కోరారు.

## వ్యవసాయ, ఉద్యాన, పశు వర్సిటీల్లో ఖాళీల భర్తీ

### 718 పోస్టుల వివరాలు సమర్పించాలి : సర్కార్

**హైదరాబాద్, ఏప్రిల్ 24,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వ్యవసాయ, ఉద్యాన పశు వైద్య విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను సమర్పించాలని రాష్ట్ర సర్కార్ సంబంధిత అధికారులను ఆదేశించింది. ఈ మూడు విశ్వవిద్యాలయాల్లోని ఆచార్యులు, సహాయ ఆచార్యుల పోస్టుల భర్తీకి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు సంబంధిత విశ్వ విద్యాలయాల నుండి ఖాళీలు, ప్రస్తుతం అనుసరిస్తున్న నియామక విధానాలు, ఇతరత్రా అంశాలపై సమాచారం అడిగింది. ఈ మూడింటిల్లో మొత్తం 718 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారులు నివేదికను సిద్ధం చేశారు. వ్యవసాయ విశ్వ విద్యాలయంలో 20 ఆచార్యులు, 50 సహ ఆచార్యులు, 380 సహాయ ఆచార్యులతో మొత్తంగా 450 ఖాళీలు, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 17 ఆచార్యులు, 42 సహ ఆచార్యులు, 66 సహాయ ఆచార్యులతో మొత్తంగా 125 పోస్టులు, పశు వైద్య విశ్వ విద్యాలయంలో 21 ఆచార్యులు, 62 సహ ఆచార్యులు, 60 సహాయ ఆచార్యులు కలిపి మొత్తం 143 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కాగా వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల పరిధిలో ఎనిమిదేళ్ల క్రితం చివరి దఫా నియామకాలు జరిగాయి. పశు వైద్య యూనివర్సిటీలో 2022లో నియామకాల ప్రక్రియ చేపట్టి రెండు నెలల క్రితం భర్తీ చేశారు. ఈ లోపు మళ్లీ ఖాళీల సంఖ్య భారీగా పెరిగింది. మరోవైపు వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలో ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి నల్లగొండతో పాటు, కొడంగల్‌లో మూడు కొత్త కళాశాలలు, పశు వైద్య విశ్వవిద్యాలయ పరిధిలో కొడంగల్‌లో ఓ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో ఖాళీల భర్తీ, కొత్త నియామకాలు అవసరమని, ఆయా విశ్వవిద్యాలయాల పాలకవర్గాలు గుర్తించాయి. ఖాళీల వల్ల కలుగుతున్న ఇబ్బందులను వైసన చాన్సలర్లు ఇటీవలే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలియవచ్చింది. దీంతో ప్రభుత్వం ఈ వ్యవసాయ, దాని అనుబంధ రంగాల విశ్వవిద్యాలయాల్లో ఖాళీల వివరాలను సేకరిస్తోంది. కాగా ఈ వ్యవసాయ, అనుబంధ విశ్వ విద్యాలయాల్లో సహాయ ఆచార్యుల పోస్టులను ప్రత్యక్ష నియామక విధానం ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాకుండా అందుకు అనుగుణంగా మార్గదర్శకాలను కూడా విడుదల చేసింది. వ్యవసాయ, ఉద్యాన, పశు వైద్య విద్యాలయాల్లో పోస్టుల భర్తీకి ఇప్పటి వరకూ ఇవే మార్గదర్శకాలు అమలవుతున్నాయి. తాజా ఉత్తర్వుల్లో వీటి ప్రస్తావన లేదు. దీంతో పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టిన తర్వాత అవే మార్గదర్శకాలను పాటించాలని ప్రభుత్వం ఆదేశిస్తే పాలకమండళ్లు అమలు చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వని పక్షంలో వ్యవసాయ, ఉద్యాన, పశు వైద్య విశ్వ విద్యాలయాలు అవే మార్గదర్శకాలను తాము అడాప్ట్ చేస్తామని తీర్మానం చేయాల్సి ఉంటుంది. ప్రత్యేక విధానం అమలు చేయాలనుకుంటే అందుకు ప్రభుత్వం నుండి అనుమతి తీసుకోవాలని అధికారవర్గాలు వెల్లడించాయి. కాగా ఈ మూడు విశ్వ విద్యాలయాల పరిధిలో ప్రస్తుతం వేయి మందికి పైగా పీహెచ్‌డీ అభ్యర్థులు పోస్టుల కోసం ఎదురు చూస్తున్నారు.

## పారదర్శకంగా సంక్షేమ గురుకులాల్లో సీట్లు కేటాయింపు

### ఎస్సీ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి వర్షిణి

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ శాఖలకు చెందిన గురుకుల విద్యాలయాల్లో ప్రవేశానికిగాను సీట్ల కేటాయింపు పారదర్శకంగా జరుగుతుందని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిణి స్పష్టం చేశారు. మెరిట్ ప్రకారం సీట్లు కేటాయిస్తామని వెల్లడించారు. ఈ మేరకు హైదరాబాద్‌లో విడుదల చేసిన ఒక ప్రకటనలో రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకొని సీట్లు కేటాయిస్తున్నామని తెలిపారు. గురుకులాల్లో ఇప్పటికే ఫేజ్1 సీట్ల కేటాయింపు జరగగా, త్వరలో ఫేజ్ 2లో సీట్లను భర్తీ చేస్తామని చెప్పారు. ఒక జిల్లాలో నిర్దిష్ట కేటగిరీలో సీట్ల కేటాయింపుకు సరిపడా విద్యార్థులు లేకపోతేనే ఇతర జిల్లాల విద్యార్థులకు సీట్లు కేటాయించామని సెక్రెటరీ పేర్కొన్నారు. ఇక తెలంగాణ వ్యాప్తంగా అన్ని గురుకులాల్లో పెద్ద ఎత్తున సీట్లు ఉన్నాయన్నారు. ఈ సీట్ల కేటాయింపు విషయంలో ఏ విద్యార్థికి అన్యాయం జరగదని తేల్చిచెప్పారు. గురుకుల సీట్ల కేటాయింపులో విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని, సొంత జిల్లాలో కాకుండా ఇతర జిల్లాల్లో సీట్లు కేటాయిస్తున్నట్లు వస్తున్న వార్తలను, సోషల్ మీడియా ప్రచారాలను స్టూడెంట్స్, తల్లిదండ్రులు నమ్మొద్దని సూచించారు. సీట్ల కేటాయింపు తర్వాత దివ్యాంగులు, ఆర్ఫాన్స్, ఫిషర్మెన్, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్, ఏజెన్సీ, ఎంబీసీ కేటగిరీల విద్యార్థులకు 4 వేల సీట్లు కేటాయించామని వివరించారు. ఈ సీట్లు భర్తీ కాకపోతే మెరిట్ ఉన్న అభ్యర్థులకు సొంత జిల్లాలో కేటాయిస్తామని వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో మైనారిటీలకు కేటాయించే సీట్లు కూడా ఖాళీగా ఉంటే అందులో కూడా అవకాశం ఇస్తామని చెప్పారు.

### పిఎంకు చెప్పుకోండి.. అంటూ ఉగ్రవాదులు

## దారుణంగా కాల్చి చంపారు

### ఎపి దేవాదాయ శాఖ మంత్రి ఆనం


**కావలి (నెల్లూరు), ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** మీ ప్రధానమంత్రికి చెప్పుకోండి... అంటూ ఉగ్రవాదులు 28 మంది భారతీయులను పేర్లు అడిగి పాశవికంగా కాల్చిచంపడం అత్యంత బాధాకరమైన విషయమని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఉగ్రవాదుల చర్యలను పిరికిపందల చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రభుత్వం తరఫున మంత్రి ఆనం గురువారం కావలి ఆనాలవారివీధిలోని మధుసూధన్ నివాసానికి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల ఉంచి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రపంచ దేశాలన్నీ నేడు భారతదేశంవైపు చూస్తున్నాయన్నారు. ఉగ్రవాద సంస్థలను తుదముట్టించేందుకు మేము తోడుగా ఉన్నామని చెబుతూ అన్ని దేశాలు ఒకేత్రాటిపైకి వస్తున్నాయన్నారు. మన ఆంధ్రప్రదేశ్ నుంచి ఒకరు విశాఖపట్నంలో, మరొకరు కావలికి చెందిన వాసి చంపబడడం అతి దారుణమన్నారు. సోమిశెట్టి మధుసూధన్ పార్థివదేహం కావలికి వచ్చినప్పటినుంచి జిల్లా యంత్రాంగం అంతా ఇక్కడే ఉందన్నారు. ప్రభుత్వం కూడా అన్నిరకాలుగా అండగా ఉంటుందన్నారు. శాంతి సామరస్యానికి ప్రతిరూపమైన ఈ భారతదేశంలో ఈ ఉగ్రవాదచర్య హేయమైన చర్య అని ఆనం ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో ఇటువంటి ఘటనలను ఎవరూ సమర్థించరన్నారు. ఉగ్రవాదుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన వారందరికి కేంద్రప్రభుత్వంతోపాటు రాష్ట్ర ప్రభుత్వంకూడా మేమున్నామంటూ భరోసా ఇస్తున్నాయన్నారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన మధుసూధన్ కుటుంబం నెల్లూరులో మా పక్కవీధిలో ఉండేవారన్నారు. వారి కుటుంబంతో తమకు మంచి అనుబంధం ఉందని మంత్రి ఆనం తెలిపారు. మధుసూధన్‌ను కోల్పోవడం తమ కుటుంబంలో వ్యక్తిని కోల్పోయినట్లుగా భావిస్తున్నానన్నారు. మధుసూధన్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పదిలక్షల రూపాయలు ప్రకటించినట్లు మంత్రి తెలిపారు.

# భూభారతి చట్టంతో రైతు సమస్యలకు చెక్

### చట్టంపై అవగాహన సదస్సులో రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

### పాల్గొన్న ఆర్డీఓ చంద్రకళ, ఎమ్మార్వో గౌతమ్‌కుమార్

**మొయినాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి 2025 నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ.వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని ఈ ట్టం వందకు వంద శాతం రైతులకు మేలు కోరే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిందని, రైతుల భూసమస్యలకు చెక్ పెడుతుందని, జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి అన్నారు, రంగా రెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్ మున్సిపాలీటిలో భూబారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి హాజరయ్యారు, భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి భూ వివాదాలకు తావులేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందన్నారు, ప్రధానంగా భూభారతిలోని కీలక అంశాలపై మాట్లాడుతూ ధరణి స్ధానంలో కోత్త భేమి హక్కుల రికార్డు భూభారతి వచ్చిందని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఇస్తూ రిజిస్ట్రేషన్ చేయడానికి ముందు భూముల సర్వేమ్యాప్ తయారీ విధానం భూభారతి చట్టంలో అందుబాటులోకి తెచ్చారన్నారు, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ఎవరైనా ప్రభుత్వ భూదన్ అసైన్డ్ ఎండోమెంట్ వక్స్ భూములకు పట్టాలు పోందితో రద్దు చేసే అధికారం అధికారులకు అందిందన్నారు, భూ భారతి 2025 చట్టంలో 23 సెక్షన్లు, 18 నిబంధనలు ఉన్నాయని, తెలిపారు, ప్రభుత్వం ఆధార్ తరహాలో భవిష్యత్తులో భేమికి సంబింధించిన సర్వే చేసి కొలతలు హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో భూధార్ తీసుకురాబోతుందని పేర్కొన్నారు, ఈ చట్టం ద్వారా భేముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని భూమి రిజిస్ట్రేషన్, మూట్యేషన్‌కు ముందు, తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని, పేర్నోన్నారు, మ్యుటేషన్ షీస్ క్రింద ఎకరాకు 2500 రూపాయలు ఉంటుందన్నారు, ప్రస్తుతం పెండిగ్‌లో ఉన్న సాదా బైనామాల పరిష్కారం ఈ చట్టం ద్వారా వ్యవస్ధ మరింత నిబద్దతతో పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు, భూ సమ్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్ధ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తుందని తెలిపారు, ఇంటి స్ధలాలు ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణను శాస్త్రీయంగా చేస్తునే మెసపూరితంగా పోందిన ప్రభుత్వ భూములపై పట్టాలను రద్దుచేసే అధికారం ఈ చట్టం ద్దారా కల్పించబడిందని భూ భారతి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తోందని పేర్కోన్నారు, గ్రామాల్లో మండల వ్యవసాయాధికారుల సహకారంతో రైతు వేదికల వద్ద రెవెన్యూ సదస్సులు నిర్వహించి ఈ చట్టం పై అవగాహన కార్యాక్రమాలు చేపడతామని భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టం పై అవగాహనను ఏర్పర్చుకోవాలని రేనిని పూర్తి స్ధాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు, ఏదైనా ప్రభుత్వం కొత్త చట్టం తెచ్చినప్పుడు పూర్తిగా క్షేత్రస్థాయిలో తెలుసుకోవాలని రైతులకు సూచించారు. ఆర్డీవో చంద్రకళ మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకోచ్చిన భూ భారతి చట్టం 2025 ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పవర్ ప్రాజెక్టును స్క్రీన్ పై రైతులకు పూర్తిగా అవగాహన కల్పిస్తు, పవర్ ప్రెసెంటేషన్ చేశారు, ఈ కార్యాక్రమంలో తహసిల్దార్ గౌతమ్ కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ మధుసుదన్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకులు శాబాద్ దర్శన్, రైతు సహకారం సంఘం చైర్మెన్ మంధాడి చెంద్రారెడ్డి, ఎంపీడివో సంధ, మాజి ఎంపీటిసి రాంరెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ అనురాధ, ఎంపీవో వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మొయినాబాద్ మండల రైతులకు భూభారతి చట్టం-2025పై అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూన్న జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, ఆర్డీవో, చంద్రకళ, ఎమ్మార్వో గౌతమ్ కుమార్.

# కెసిఆర్ సభకు జనం భారీగా రావొచ్చు

## స్మితాసబర్వాల్ ట్వీట్లో తప్పేమిలేదు

## దానం నాగేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** తాను ఏది మాట్లాడినా సరే.. అది సంచలనమే అవుతుందని చెప్పుకునే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈనెల 27న వరంగల్‌లో జరిగే కేసీఆర్ సభ సక్సెస్ అవుతుందనుకుంటున్నా..ఆయనను చూడటానికి జనం ఆశగా ఉన్నారంటూ దానం నాగేందర్ వ్యాఖ్యానించారు. "కేసీఆర్ సభకు జనం భారీగా రావొచ్చు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సీనియర్ ఐఏఎస్ అధికారి, పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ ట్వీట్లో తప్పేం లేదు. ఆమె వాస్తవాన్నే ట్వీట్ చేశారు. ప్రభుత్వాన్ని ఉద్దేశించి ట్వీట్ చేసినట్టు లేదు. ఇదే విషయంలో సీఎస్ పై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. భూమల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సైతం పునరాలోచన చేస్తుంది." అంటూ ఆయన పేర్కొన్నారు.

గురువారం నగరంలోని నారాయణగూడ కమ్యూనిటీహాల్‌లో జలమండలి, ఇతర అధికారులు,సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో దానం నాగేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.కంచ గచ్చిబౌలి విషయంలో సీఎస్ శాంతికుమారిపై సుప్రీంకోర్టు సీనియస్ అవ్వడం బాదించిందని తెలిపారు. అమెకు మంచి అధికారిగా పేరు ఉందని, కోర్టు చివాట్లతో చెడ్డ పేరు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.కంచ గచ్చిబౌలి భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేస్తుందని పేర్కొన్నారు.కాగా, కంచ గచ్చిబౌలి భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేలా ట్వీట్ చేస్తున్నారని స్మీతా సబర్వాల్‌పై కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్న వేళ..దానం నాగేందర్ ఆమెకు మద్దతుగా నిలవడం గమనార్హం.

# నాగారం భూదాన్ భూముల్లో అక్రమాలు

## ఐఎఎస్, ఐపిఎస్‌ల బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్లు అంటూ ఆరోపణలు

## ప్రభుత్వం, సిబిఐ, ఇడి, ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 24:** మహేశ్వరం మండలం నాగారం భూదాన్ భూముల్లో అక్రమాలు జరిగాయని మేహేశ్ అనే వ్యక్తి హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. పలువురు ఐఏఎస్, ఐపిఎస్ అధికా రులు బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని పిటీషన్‌లో పేర్కొన్నారు.

ప్రతివాదులుగా ప్రభుత్వంతో పాటు పలువురు ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లు, వారి భార్యలు, పిల్లలను ప్రతివాదులుగా చేర్చారు. ఈ పిటీషన్‌పై హైకోర్టు గురు వారం విచారణ జరిపింది. భూదాన్ భూముల్లో అక్రమాలపై ప్రభుత్వం, భూదాన్‌బోర్డుకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని పిటీషనర్ తరఫు న్యాయ వాది కోర్టుకు తెలిపారు. దీనిపై సిబిఐ లేదా ఈడీతో దర్యాప్తు చేయిం చాలని కోరారు. పిటీషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ భాస్కర్‌రెడ్డి, వివా దాస్పద భూమిపై ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దని ఆదేశించారు. దర్యాప్తు నిర్వహిస్తే వాస్తవాలు బయటి కొస్తాయన్నారు. ఈ మేరకు ప్రభుత్వ, సిబిఐ, ఇడితోపాటు ప్రతివాదులకు నోటీసులు జారీ చేశారు. విచారణను హైకోర్టు సెలవుల తర్వాత చేపట్టేందుకు జూన్ 26కు వాయిదా వేశారు.

# నేటి నుంచి 27 వరకు ఒయు పిహెచ్‌డి ఎంట్రన్స్ పరీక్షలు

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనూ ప్రత్యేకమైన గుర్తింపు ఉన్న ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వివిధ సబ్జెక్టుల్లో పిహెచ్‌డి అడ్మిషన్ల కోసం నేటి(శుక్రవారం) నుంచి 27 వరకు ప్రవేశ పరీక్షలను నిర్వహించనున్నారు. పరీక్షలను ప్రతి రోజూ మూడు సెషన్‌లలో నిర్వహించనున్నట్టు ఉస్మానియా యూనివర్సిటీ అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 49 సబ్జెక్టుల్లో పిహెచ్‌డి అడ్మిషన్లను తీసుకోనున్నట్టు తెలిపారు. పిహెచ్‌డి అడ్మిషన్ల కోసం 9747 మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. కంప్యూటర్ బేస్డ్ విధానం(సిబిటి)లో పరీక్షలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మూడు సెషన్‌లలో భాగంగా ఉదయం సెషన్ 9.30 గంటల నుంచి 11 గంటల వరకు.. రెండో సెషన్ మధ్యాహ్నం 12.30 గంటగల నుంచి 2 గంటల వరకు.. మూడో సెషన్‌ను మధ్యాహ్నం 3.30 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య. చిత్రంలో నీల వెంకటేష్, జిల్లపల్లి అంజీ తదితరులు

# బిసిలకు రిజర్వేషన్‌లు పెంచాకే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరిక

**హైదరాబాద్ (సైఫాబాద్), ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** బిసిల రిజర్వేషన్‌లను 42 శాతంకు పెంచిన తరువాతే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎని న్నికలు జరపాలని, లేని పక్షంలో యుద్ధమే జరుగుతుందని, 1000 మంది బిసిలు ఆమరణ నిరాహారదీక్ష చేస్తారని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. నేడు రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క త్వరలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుపుతామని ప్రకటించారని కాని బిసిల రిజర్వేషన్‌లను విషయాన్ని ప్రస్తావించలేదని చెప్పారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు నీల వెంకటేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ వాస్తవానికి 12 నెలల క్రితమే జరగవలసిన పంచాయితీరాజ్ ఎన్నికలు బిసిల రిజర్వేషన్‌ల గురించి వాయిదాల మీద వాయిదాలు పడుతూ జాప్యం జరిగిందని ప్రస్తుతం బిసిల రిజర్వేషన్‌ల విషయం పూర్తిగా పరిష్కారం కాలేదని, ఈ సమస్య పరిష్కారం కాకుండా రిజర్వేషన్‌లు పెంచకుండా ఎన్నికలకు ఏలా వెళతారని ప్రశి న్నంచారు. బిసిల రిజర్వేషన్‌లను 20 శాతం నుంచి 42 శాతంకు పెంచుతూ అసెంబ్లీలో చట్టం చేసిన ప్రభుత్వం ఇంతవరకు జివొ జారీ చేయలేదని, జివొ జారీ చేసిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం ప్రకారం స్థానిక సంస్థలలో రిజర్వేషన్‌లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని, రిజర్వేషన్‌లను పెంచడానికి ఏలాంటి ఇబ్బందులు ప్రస్తుతం లేవని, తక్షణమే జివొ జారీ చేసి స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. లేకపోతే బిసి సంఘాలు చూస్తు ఊరుకోవని, తాడోపేడో తెల్చుకోవడానికి సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు. కే ంద్ర ప్రభుత్వం బిసిల రిజర్వేషన్‌లను 9వ షెడ్యూల్డ్‌లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బిసి నాయకులు నరసింహాగౌడ్, జిల్లపల్లి అంజీ, మణికంత, రాజు నేత, రవికుమార్, ఎస్.లక్ష్మీనారాయణ, ఫణి తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాం దాడిపై విదేశీ మద్దతు కూడగడుతున్న భారత్

## దాయాదిని ఏకాకిని చేయాలనే టార్గెట్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో జర్మనీ, జపాన్, పోలాండ్, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, ఖతర్‌తో సహా అనేక దేశాల రాయబారులతో విదేశాంగ మంత్రిత్వ శాఖ సౌత్ బ్లాక్‌లోని కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించింది. పహల్గాం దాడి ఘటన ఆయా దేశాల రాయబారులకు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ వివరించారు. పాక్ అండతో ఉగ్రవాదులు ఘాతుకానికి పాల్పడ్డ తీరును ఆయా దేశాలకు వివరించి దాయాది దేశాన్ని ఏకాకిని చేసేదిశగా కేంద్రం రాయబారులతో సమావేశం ఏర్పాటు చేసింది. ప్రపంచ దేశాల ముందు పాకిస్తాన్‌ను ఎండగట్టేందుకు ఉగ్రదాడుల దాడిని ప్రపంచదేశాలకు వివరించే ప్రయత్నం చేసింది. చైనా, కెనడాతో సహా జీ20 దేశాలు, ఎంపిక చేసిన దేశాల రాయబారులకు పహల్గాం ఉగ్రవాద దాడి గురించి విదేశాంగ మంత్రిత్వ శాఖ వివరించింది. సమావేశం దాదాపు 30 నిమిషాల పాటు కొనసాగింది. పహల్గాంలో ఉగ్రవాదులు ఎలా మారణకాండ సృష్టించారో వివరించి.. అంతర్జాతీయంగా ఆయా దేశాల మద్దతును కూడగట్టేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఇదిలా ఉండగా.. బుధవారం అర్ధరాత్రి విదేశాంగ మంత్రిత్వ శాఖ పాకిస్తాన్ అత్యున్నత దౌత్యవేత్త సాద్ అహ్మద్‌ను సైతం పిలిపించిన విషయం తెలిసిందే. భారత ప్రభుత్వం ఆయనకు 'పర్సన్ నాన్ గ్రాటా' నోటీసు జారీ చేసింది. పర్సన నాన్ గ్రాటా అంటే ఒక దౌత్యవేత్త లేదంటే.. ఓ విదేశీ వ్యక్తికి ఒక నిర్దిష్ట దేశంలో ప్రవేశం లేదంటే.. బస నిరాకరించినట్లుగా అర్థం. భారతదేశం ఈ నోట్‌ను పాకిస్తాన్ దౌత్యవేత్తలకు అందజేసింది. వారంతా వారంలోగా భారత్‌ను విడిచి వెళ్లాల్సి ఉండనున్నది. దక్షిణ కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. బుధవారం జరిగిన సీసీఎస్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సహా ఇతర సీనియర్ మంత్రులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉగ్రవాద దాడిని తీవ్రంగా పరిగణించింది. న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌లో నియామకమైన రక్షణ, నావికాదళం, వైమానిక దళ సలహాదారులను పర్సన నాన్ గ్రాటా గా ప్రకటించాలని సీసీఎస్ నిర్ణయించిందని విదేశాంగ కార్యదర్శి తెలిపారు. ఈ క్రమంలో ఆయా దౌత్యవేత్తలను వారం రోజుల్లోగా భారతదేశం విడిచి వెళ్లాలని ఆదేశించారు. దీనితో పాటు, ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ నుంచి భారతదేశం తన సైనిక సలహాదారులను సైతం వెనక్కి పిలువనున్నది. అట్టారి చెక్ పోస్ట్‌ను తక్షణమే మూసివేయాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. చెల్లుబాటు అయ్యే పత్రాలతో ఈ మార్గం ద్వారా ఇప్పటికే భారతదేశంలోకి ప్రవేశించిన వారు మే 1, 2025 నాటికి అదే మార్గం ద్వారా తిరిగి రావాలని సూచించింది. పాకిస్తాన్‌తో సింధు జల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేయాలని కూడా భారతదేశం నిర్ణయించింది. సార్క్ వీసా మినహాయింపు పథకం కింద పాకిస్తాన్ పౌరులు ఇకపై భారత్‌లో ప్రయాణించేందుకు అనుమతి ఇవ్వరు. వీసా స్కీమ్ కింద భారతదేశంలో ఉన్న పాకిస్తానీ పౌరులు 48 గంటల్లోపు దేశం విడిచి వెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది.

# ఏరివేతతో రణరంగంగా మారిన కర్రెగుట్టలు

## మూడురోజులుగా కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్

## ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతి.. ఇద్దరు జవాన్లకు గాయాలు

## అడవిలోకి వెళ్లవద్దని ఆదివాసీలకు హుకుం

**చర్ల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** తెలంగాణ చత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలు అటవి ప్రాంతం రణరంగంగా మారింది. మావోయిస్టు తెలంగాణా చత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన సీనియర్ మావోయిస్టు సభ్యులు కేంద్రకమిటీ సభ్యులు కర్రెగుట్టలను సేఫ్ జోన్ గా భావించి ఆ ప్రాంతంలో తలదాచుకున్నట్లు కేంద్ర రాష్ట్ర ఇంటెలిజెన్సీ వర్గాల సూచనలతో గత మూడురోజులుగా కర్రెగుట్టలు ను చుట్టుముట్టాయి భద్రతా బలగాలు. సుమారు రెండువేలకు పైగా విస్తీర్ణంలో వ్యాపించి ఉన్న కర్రెగుట్టలను భద్రతా బలగాలు నాలుగు వైపులా చుట్టుముట్టి సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది. గురువారం హెలికాప్టర్లు డ్రోన్ల సహాయంతో మావోల స్థావరాలను లక్షంగా చేసుకొని పెద్దఎత్తున బాంబులు వేయడంతోపాడు కూబింగ్ చేపట్టడంతో ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతిచెందగా ఇద్దరు జవాన్లకు గాయలైనట్లు తెలిసింది. పెద్ద ఎత్తున మావోలు గాయపడే అవకాశాలున్నాయి. అయితే ఈ ఎన్ కౌంటర్ ను బస్తర్ ఐజి సుందర్ రాజ్ దృవీకరించారు.

**గుట్టలపై చక్కర్లు కొడుతున్న హెలికాప్టర్లు..**

గురువారం కర్రెగుట్టల సమీపంలోని చిన ఉట్లపల్లి పెద ఉట్లపల్లి బీమారంపాడు పూజరికాంకేర్ గ్రామాలకు వెళ్లిన మీడియా బృందానికి ఆ గ్రామాల్లో నిషిద్ధ వాతావరణం నెలకొంది. మూడురోజులుగా ఆయా గ్రామాల్లోని ప్రజలు ఇళ్లకే పరిమితం అయ్యామని పోలీసులు గ్రామాలు విడిచి అటవి ప్రాంతంలోని వెళ్లవద్దని ఆదేశించారని తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు చెయ్యాలో పాలుపోని స్థితిలో ఇళ్లలోనే ఉంటున్నామని తెలిపారు.

**కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్**

కర్రెగుట్టలనే లక్ష్యంగా చేసుకొని గత మూడు రోజులుగా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుంది.మరో రెండురోజులు సెర్చ్ ఆపరేషన్ కొనసాగనున్నట్లు తెలుస్తుంది.

**టార్గెట్ హిడ్మా..**

పిఎల్ జి ఏ మొదటి బెటాలియన్ కమాండర్ మోస్టు వాంటెడ్ మాడ్వీ హిడ్మా ఆలియాస్ లక్షంగా ఆపరేషన్ కర్రెగుట్టలు సాగుతున్నట్లు సమాచారం. కర్రెగుట్టల్లో హిడ్మా ఉన్నట్లు నిఘా వర్గాలు పసిగట్టడంతోనే ఆపరేషన్ హిడ్మా లక్షంగానే కూబింగ్ నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. బస్తర్ ఐజి సుందర్ ముగ్గురు మహిళా మావోయిస్టు చనిపోయారని ప్రకటించిన నేపద్యంలో వారు పిఎల్ జి ఏ మొదటి బెటాలియన్ సభ్యులుగా బావిస్తున్నారు.దీంతో కచ్చితంగా హిడ్మా ఉండవచ్చినా ఓ అంచనాకు వచ్చినట్లు రూఢీ అవుతుంది.హిడ్మా కర్రెగుట్టల్లో ఉంటే మరికొందరు అగ్రనేతలు అక్కడే ఉండే అస్కారం లేకపోలేదు.ఈ క్రమంలో ఆపరేషన్ మరింత పకడ్బందీగా సాగే అవకాశం ఉంది.కర్రెగుట్టల్లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు తెలంగాణా రాష్ట్ర కమిటీ అగ్రనేతలు అక్కడే మకాం వేసినట్లు ఉన్నతాధికారులు ఓ అంచనాకు వచ్చారు.ఎన్ కౌంటర్ ఘటనా ప్రదేశంలో పెద్ద ఎత్తున ఆయుధాలు మందుగుండి సామాగ్రి ఇతర నిత్యవసర వస్తువులు స్వాధీనం చేసుకున్నారు.

**దీనంగా ఆదివాసీగా గ్రామాలు**

చత్తీస్‌గఢ్ అటవి ప్రాంతంలోని కర్రెగుట్టల్లో జరుగుతున్న తాజా పరిస్థితుల్లో ఆదివాసీల జీవనం కడుదమనీయంగా తయారైంది. కరవ మంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపం అన్న చందంగా ఉంది వారి జీవన గమనం.. తినడానికి నిత్యవసర వస్తువులు కావాలన్నీ ఎటుపోలేని పరిస్థితి వెళ్దామంటే వెళ్లనీయరు తినాలన్నా కష్టతరమైన పరిస్థితి అటవి ప్రాంతంలోని బాంబుల మోతతో ఆదివాసీ చిన్నారుల పరిస్థితి అత్యంత దమనీయంగా మారింది.ఎన్నడూ చూడని శబ్దాలు అలజడులతో అదివాసీలు బ్రతుకు జీవుడా అంటు జీవనాన్ని సాగిస్తున్నారు.

# పిజి ఇసెట్‌కు 7,706 దరఖాస్తులు

## మే 19 తుది గడువు

## జూన్ 16 నుంచి 19 వరకు పరీక్షలు

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో.. పీజీ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పీజీఈసెట్-2025కి గురువారం సాయంత్రం 7706 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తులను మార్చి 17 నుంచి స్వీకరించడం ప్రారంభించినట్టు పిజిఈ సెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ అరుణ కుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను స్వీకరించడానికి మే 19 తుది గడువుగా ప్రకటించారు. గురువారం సాయంత్రం వరకు 7706 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. దరఖాస్తుల్లో అత్యధికంగా ఫార్మసీకి 3179 దరఖాస్తులు రాగా.. ఆ తరువాత 1984 దరఖాస్తులు సీఎస్‌ఈకి వచ్చాయి. సివిల్ ఇంజనీరింగ్‌కి 631, ఈసీఈకి 761, మెకానికల్ ఇంజనీరింగ్‌కి 238,మైనింగ్ ఇంజనీరింగ్‌కి 38 దరఖాస్తులు వచ్చానట్టు తెలిపారు. పరీక్షలను జూన్ 16 నుంచి 19 వరకు నిర్వహించనున్నారు. పరీక్షలను సిబిటి విధానంలో నిర్వహించనున్నారు.



# అడ్మిషన్ల పేరిట లక్షలు వసూలు చేస్తున్న కళాశాలపై కఠినచర్యలు తీసుకోవాలి: ఎబివిపి

**హైదరాబాద్ (బేగంబజార్), ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** అడిష్మన్ల పేరిట లక్షలకు,లక్షలు ముందే వసూలు చేస్తున్న కళాశాలపైన వెంటనే చర్యలు తీసుకోవాలని ఎబివిపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఈమేరకు గురువారం నాంపల్లి ఇంటర్‌మీడ్మియేట్ బోర్డు కార్యాలయం ముందు ఎబివిపి ఆద్వర్యంలో పెద్దఎత్తున్న ఆందోళన చేశారు.కార్యాలయం లోపలికి చొచ్చుకు పోయేందుకు ప్రయత్నించిన ఎబివిపి విద్యార్ధి సంఘాల ప్రతినిధులను పోలీసులు అదుపులోకి తీసుకుని ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇంటర్ మీడియట్ అడ్మిషన్లు ఆన్‌లైన్ ద్వారా చేపట్టాలని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్ విడుదల చేశారు.బోర్డు నియమ,నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్నారని,బోర్డు నిబంధనలకు వ్యతిరేకంగా ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్న కళాశాలపైన చర్యలు తీసుకోవాలన్నారు. నిరసన వ్యక్తం చేశారు.పోలీసులకు విద్యార్దులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అసలు విద్యాసంవత్సరం ప్రారంభం కాక ముందే ఎలా అడిష్మన్లు తీసుకుంటారన్నారు. కళాశాల యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవ హారిస్తుందన్నారు. కళాశాలపై చర్యలు తీసుకోక పోతే ఆందోళన ఉదృత్తం చేస్తామన్నారు. పోలీసులకు,విద్యార్దులకు వాగ్వివాదం చోటు చేసుకుంది. ఎట్టకేలకు పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళన కారులను అరెస్ట్‌చేసి తీసుకువెళ్లారు. నలువైపుల్లా ట్రాఫిక్‌జాం చోటు చేసుకుంది.

**మౌలిక సదుపాయాలు కల్పించండి.. విద్యార్థినుల ఆందోళన**

**హైదరాబాద్ (అప్జల్‌గంజ్), ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో వసతి గృహంలో మౌలిక సదుపాయాలు లేవంటూ విద్యార్దీనులు పెద్ద ఎత్తున్న ఆందోళన చేశారు. గురువారం ఉపకులపతి చాంబర్ ముందు విద్యార్దీనులు ఎదుట బైఠాయించి నిరసనకు దిగారు.హాస్టల్‌లో మంచినీరు, మరుగుదోడ్లు సరిగా లేవని, క్యాంపస్‌లో పాములు తిరుగుతున్నాయని, ఎలుకలు ఉన్నాయన్నారు. కుక్కలు సంచరిస్తున్నట్లు విద్యార్థినులు వాపోయారు. పలుసార్లు ఉప కులపతికి విన్నవించినప్పటికి ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నట్లు చెప్పారు. లేనిపక్షంలో ఆందోళన ఉదృత్తం చేస్తామన్నారు.

# కాంగ్రెస్‌కు పాకిస్థాన్‌పై ప్రేమ కొత్తది కాదు

## రాష్ట్రానికి చెందిన కొందరు నేతలు పాక్‌ను ప్రేమిస్తున్నామని అంటున్నారు!

## రాజకీయ లబ్ధి కోసం భద్రతావైఫల్యమంటూ తప్పుడు ప్రచారం చేయొద్దు:బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీకి పాకిస్తాన్‌పై ఉన్న ప్రేమ కొత్తది కాదని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. జమ్మూ కాశ్మీర్, పహల్గంలో దుర్ఘటనలో మరణించిన వారికి సంతాప సూచకంగా పార్టీ కార్యాలయంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సంస్థగత) చంద్రశేఖర్ తివారి, రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ పాకిస్తాన్ విషయంలో ఇప్పటికే మన రాష్ట్రానికి చెందిన కొందరు కాంగ్రెస్ నేతలు పాకిస్తాను ప్రేమిస్తున్నారని అంటున్నారన్నారు. అలాంటి నేతలకు భారత భద్రతపై మాట్లాడే



అర్హత లేదని ఆయన అన్నారు. తాజాగా జరిగిన ఉగ్రదాడిపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు బాధాకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ భద్రతా వ్యవస్థ వైఫల్యాన్ని చూపించేందుకు ప్రయత్నిస్తూ రాజకీయ లబ్ధి కోసం మాట్లాడుతుందన్నారన్నారు. కాంగ్రెస్ నేతలు సిడబ్ల్యుసి సమావేశంలో దాడి ఘటనను పొలిటికల్ ఈవెంట్లా మార్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. భద్రతా సమస్యపై అసత్య ప్రచారాలు చేసి ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు కాంగ్రెస్ పూనుకుంటుందని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు హిందువులపై దాడులను నెపంగా చూపించి సాఫ్రాన్ టెర్రరిజం అంటూ మాట్లాడినవాళ్లే ఇప్పుడు ఇస్లామిక్ టెర్రరిజం, జిహాదీ టెర్రరిజం అనే పదాలను ఉపయోగించేందుకు కూడా భయపడుతున్నారని విమర్శించారు. రాబర్ట్ వాద్రా చేసిన వ్యాఖ్యలు ఉగ్రవాదాన్ని సమర్థించేలా ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అతని వ్యాఖ్యలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కావాల్సినప్పుడు మాట్లాడే బిఆర్ఎస్ పార్టీ ఈ విషయంలో మాత్రం నోరు మెదపక పోవడమేమిటన్నారు. మజ్లిస్ పార్టీకి మద్దతు ఇవ్వాలన్న ఉద్దేశంతోనే ఇలా చేస్తుందా? అన్న సందేహం వ్యక్తం చేశారు. ట్విట్టర్‌లో చురుగ్గా ఉండే కెటిఆర్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో మజ్లిస్‌కు సహకరించారని అన్నారు. చివరగా కాంగ్రెస్ చౌకబారు రాజకీయాలు మానుకోవాలని, దేశ భద్రత వంటి సున్నిత అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదన్నారు.

# ఉపాధి హామీ పనులకు కేంద్రం కొర్రీలు

## పెండింగ్ పనులకు మంగళం.. ఇలాగైతే పనిదినాల కల్పన కష్టమే

## కేంద్రం తీరుపై కార్మిక సంఘాల అభ్యంతరం

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** ఉపాధి హామీ పథకంపై మొదటి నుంచి నిర్లక్ష్యం వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం కొత్త కొత్త కొర్రీలు పెడుతునే ఉంది. కొన్ని సంవత్సరాలుగా పనిదినాలు తగ్గించుకుంటూ వస్తోందనే ఆరోపణలు వస్తున్నాయి. ఇదే కోవలో పెండింగ్ పనులు పక్కన పెట్టి కొత్త వాటిని చేపట్టాలని మార్గదర్శకాలను కూడా విడుదల చేసింది. దీంతో లక్ష్యం మేరకు పనిదినాలు కల్పించడం కష్టమనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఉపాది హామీలో కొత్త పనులు చేపట్టాలని కేంద్రం నిర్దేశించడపై రాష్ట్రప్రభుత్వం మల్లగుల్లాలు పడుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 12 కోట్ల పనిదినాలకు ఇప్పటివకే 10.3 కోట్ల పనిదినాలు పూర్తి చేసింది. మిగిలిన 27 రోజుల్లో 1.7 కోట్ల పనిదినాలు కల్పించాల్సి ఉంది. ఈ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పనులపై ధృష్టిసారించింది.

పేదలకు ఉపాదినిచ్చే ఆర్థిక ఆహార సాధికారత కల్పించాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన ఈ పథకంపై కేంద్రం మొదటి నుంచి నిర్లక్ష్యం వహిస్తూనే ఉంది. వేతనాలు ఇవ్వడం, పనిదినాల పెంపై నిర్లక్ష్యం వహించడం, చేపట్టిన పనులే మళ్ళీ చేస్తున్నారనే సాకుతో పాత పనులకు మంగళం పాడింది. ఈ నిబంధనతో పనులు పూర్తి చేసేందుకు అవరోదాలు ఎదురవుతున్నాయి. దీంతో గ్రామీణులకు మౌలిక సౌకర్యాల కల్పన ఇబ్బందిగా మారింది. ఉపాధి హామీ కింద పాత పనులనే చేపట్టవద్దని కేంద్రం జారీ చేసిన ఆదేశాలపై కార్మిక సంఘాల నేతలు కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పనిదినాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రానికి లేఖ రాసిన సంగతి తెలిసిందే. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం 12 కోట్ల పనిదినాలు కేటాయించాలని కోరగా.. కేంద్రం మాత్రం కేవలం 6.5 కోట్ల పనిదినాలనే మంజూరు చేసింది. గత సంవత్సరం 8 కోట్ల పనిదినాలను ఇచ్చిన కేంద్రం ఈసారి వాటిని 1.5 కోట్లతో తగ్గించింది. అవసరాల ప్రాతిపదికన పనులను చేపట్టాలని స్పష్టంగా రాష్ట్రానికి లేఖ ద్వారా తెలియజేసింది.

గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం కింద విస్తృతంగా పనులు చేపట్టారు. కేంద్రం ఏడాదికి 8 కోట్ల పనిదినాలు మంజూరు చేసినప్పటికీ.. రాష్ట్రం వాటికంటే ఎక్కువ పనులను పూర్తి చేసింది. 2021-22, 202-2 23 ఆర్థిక సంవత్సరాల్లో 10 కోట్ల చొప్పున, 2023-24లో 11 కోట్లు, 2024-25లో 12 కోట్ల పనిదినాలు పూర్తి చేశారు. అయితే ఈ ఏడాది మాత్రం కేంద్రం కేటాయింపులను తగ్గించి 6.5 కోట్ల పనిదినాలకు పరిమితం చేసింది. అలాగే తాము నిర్దేశించిన పనులే చేయాలని ఆంక్షలు విధించింది.

గత సంవత్సరం కొన్ని జిల్లాల్లో వంద శాతం కంటే ఎక్కువ పనులు నమోదవడం పట్ల కేంద్రం అనుమానం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ప్రత్యేక బృందాలను రాష్ట్రానికి పంపిక్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించింది. కొన్నిచోట్ల నిబంధనలకు విరుద్ధంగా పనులు జరిగినట్లు గుర్తించి ఈ ఏడాది పనిదినాల కేటాయింపును తగ్గించినట్లు సమాచారం. కేంద్ర చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఉపాధి నిధులను రహదారులు, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం వంటి అభివృద్ధి పనులకు వినియోగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, ఈసారి చేపల కొలనుల నిర్మాణాన్ని కూడా ప్రారంభించింది. అయితే, పనిదినాలు తగ్గించడంతో ఈ కార్యక్రమాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశ ముందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.


తెలంగాణ ప్రభుత్వం
నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
O/o పర్యవేక్షక ఇంజనీయర్, ఇరిగేషన్ సర్కిల్, యల్.యం.డి.కాలనీ, కరీంనగర్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీస్
వరుస నం. టెండర్ నోటీస్ నెం. 1. SE/IC/LMD/KNR 03/2024-25, తేది: 11.03.2025. 2. SE/IC/LMD/KNR 02/2024-25, తేది: 07.04.2025. పనిపేరు: 1. (3rd Call) శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు - తేది: 01.04.2025 నుండి 31.01.2026 వరకు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ డామ్ యొక్క ఆపరేషన్ మరియు నిర్వహణకు (O&M) సిబ్బంది సమకూర్చుట. 2. (2nd Call) శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు డామ్ ఎల్లంపల్లి గ్రామం, అంతర్గాం మండలం, పెద్దపల్లి జిల్లా యొక్క వార్షిక నిర్వహణ (AME). పని విలువ : 1. రూ.29.67 లక్షలు. 2. రూ. 32.26 లక్షలు. షెడ్యూల్ సేల్ (అమ్మకం) : 25.04.2025 ఉ.11.00గం. నుండి 02.05.2025 ఉ.11.00గం. వరకు. సంప్రదించు ఫోన్ నెం: 9100902434. సంప్రదించు మెయిల్ ఐడి: se.kpc2.knr@gmail.com మిగతా వివరాలకు e-Procurement Marketplace: www.tender.telangana.gov.in చూడగలరు.
సం/-. పర్యవేక్షక ఇంజనీయర్, ఇరిగేషన్ సర్కిల్, యల్.యం.డి.కాలనీ, కరీంనగర్.
DIPR.NO. 795-PP/CL/ADVT/1/2025-26 తేది: 24.04.2025



తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయము బాన్సువాడ, జిల్లా కామారెడ్డి
నెం.యం.సి.బి/ఈ1/53/2024-25 ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ ప్రకటన తేది: 24.04.2025
పురపాలక సంఘం బాన్సువాడ కమిషనర్ గారిచే ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం ద్వారా ఆన్‌లైన్ టెండర్ పిలవడం జరిగింది. 1) మొత్తం పనులు: (02), 2) పని వివరములు: బాన్సువాడ మునిసిపల్ పరిధిలో అభివృద్ధి పనుల నిమిత్తం రూ.3.70 లక్షలు, 3) బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ మరియు సమయం: 25.04.2025 ఉ.11.00 గంటలకు, 4) బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేదీ మరియు సమయం: 29.04.2025 సా.4.00 గంటలకు. ఇతర వివరముల కొరకు http://tender.eprocurement.gov.in చూడగలరు మరియు కార్యాలయ పనివేళల యందు ఫోన్ నం.9963583010నకు సంప్రదించగలరు.
సం/- కమిషనర్, పురపాలక సంఘం బాన్సువాడ
DIPR.No.757-PP/CL/Advt/1/2025-26, తేది: 24.04.2025



తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్
(తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ)
5వ అంతస్తు, పరిశ్రమ భవనం, ఇ.నం.5-9-58/బి, ఫతేమైదాన్ రోడ్, హైదరాబాద్-04. ఫోన్: 23238290-250
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన నం.42, 43 & 44/CE-II/TGIIC/2025-26, తేది: 19.04.2025
TN.No.42: వరంగల్ జిల్లా, గీసుగొండ (మం), శాయంపేట (గ్రా), కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ యొక్క భూమి కోల్పోయినవారికి రాజీవ్‌గాంధీ టౌన్‌షిప్‌లో BTతో మిగిలిన రోడ్‌లు వేయటం, నిర్మాణం మరియు మిగిలిన వరద నీటి డ్రైన్‌లు పైప్ కల్వర్ట్‌తో కలిపి నిర్మాణం. ECV: రూ.5,31,77,120.00. TN.No.43: వరంగల్ జిల్లా, మడికొండ టెక్స్‌టైల్స్ పార్క్ వద్ద వరద నీటి కాలువలు పని కలుపుకొని సిసి పేవ్‌మెంట్‌తో ప్రస్తుతం పాడయివున్న మిగిలిన BT రోడ్‌లను పటిష్టపరచటం, ECV: రూ.7,60,77,852.00. TN.No.44: నిజామాబాద్ జిల్లా, వేల్పూరు (మం), పడ్గల్ (గ్రా) వద్ద సైన్స్ పార్క్ వద్ద డ్రైయింగ్ ప్లాట్‌ఫారం యొక్క నిర్మాణం. రూ.1,79,31,652.00. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 19.04.2025 సా.05.00 గం. నుండి. బిడ్స్ యొక్క దాఖలుకు చివరి తేది: 03.05.2025 మ.03.00 గం. వరకు. పై టెండర్ ప్రకటన వివరాలు మరియు బిడ్ డాక్యుమెంట్‌లు వెబ్‌సైట్ www.tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
DIPR.No.801-PP/CL/Advt/1/2025-26, తేది: 24.04.2025 సం/- చీఫ్ ఇంజనీర్-II

# గోపీచంద్ కొత్త మూవీ షురూ

ప్రతిష్టాత్మకమైన, అత్యంత విజయవంతమైన నిర్మాణ సంస్థ, శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో దూసుకుపోతోంది. ప్రముఖ నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ మార్గదర్శకత్వంలో వరుసగా సక్సెస్‌లను సాధిస్తోంది. ప్రస్తుతం ఈ విజయ వంతమైన నిర్మాణ సంస్థ మాచో స్టార్ గోపీచంద్‌తో సినిమా చేయబోతోంది. సాహసం తర్వాత గోపీచంద్ మళ్లీ ఈ బ్యానర్‌లో సినిమా చేస్తున్నారు. అలాంటి ఈ క్రేజీ ప్రాజెక్ట్ గురువారం (ఏప్రిల్ 24) నాడు అధికారికంగా ప్రారంభమైంది. ఈ ఆసక్తికరమైన థ్రిల్లర్‌తో కుమార్ సాయి దర్శకుడిగా పరిచయం కాబోతోన్నారు. సాహసం తర్వాత ప్రతిభావంతులైన సినిమాటోగ్రాఫర్ శామ్‌దత్ కూడా ఈ టీంలో జాయిన్ అయ్యారు. ఈ టీం బాక్సాఫీస్ వద్ద మరోసారి సంచలనాన్ని సృష్టిస్తుండటం ఖాయమనిపిస్తోంది. అద్భుతమైన కథనం, గోపీచంద్ యాక్షన్, హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో ఈ చిత్రం రాబోతోంది. ఈ మూవీ అత్యున్నత స్థాయి నిర్మాణ విలువలతో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మలయాళ నటి మీనాక్షిదినేష్ ఈ థ్రిల్లర్‌లో గోపీచంద్ సరసన కథానాయికగా నటించనుంది. బివిఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, బాపినీడు సమర్పిస్తున్నారు. ఈ చిత్ర షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. నటీనటులు, ఇతర సిబ్బంది గురించి మరిన్ని వివరాలు త్వరలో ప్రకటించనున్నారు. నటీనటులు: గోపీచంద్, మీనాక్షి దినేష్ తదితరులు. సాంకేతిక బృందం: బ్యానర్: శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర (ఎస్‌విసిసి) సమర్పణ: బాపినీడు, నిర్మాత: బివిఎస్ఎన్ ప్రసాద్ దర్శకుడు: కుమార్ సాయి, డిఓపి: శామ్‌దత్ ఐఎస్‌సి.



శ్రీరాముడింట శ్రీకృష్ణుడంట, నివాసి చిత్రాల తరువాత గాయత్రీ ప్రొడక్షన్ నిర్మిస్తున్న చిత్రం "కాళాంకి బైరవుడు". హారర్, థ్రిల్లర్ జోనర్‌లో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో రాజశేఖర్ వర్మ, పూజ కిరణ్ హీరో, హీరొయిన్‌గా నటిస్తున్నారు. హరి హరన్.వి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కె.ఎన్.రావు, శ్రీనివాసరావు.ఆర్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ని రాజశేఖర్ జీవిత లాంచ్ చేశారు. హీరోని ఇంటెన్స్ లుక్‌లో పవర్ ఫుల్‌గా ప్రజెంట్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ అదిరిపోయింది. ఈ చిత్రంలో ఆమని, రితిక చక్రవర్తి, నాగ మహేష్, బలగం

## 'కాళాంకి బైరవుడు' ఇంటెన్స్ ఫస్ట్ లుక్



జయరాం, భవ్య, మహమద్ బాషా, బిల్లి మురళి నటిస్తున్నారు. ఈ చిత్రం హారర్, థ్రిల్లర్ ఎలి మెంట్స్‌తో తియ్యడం జరిగింది. దాదాపు షూటింగ్ మొత్తం కంప్లీట్ అయ్యి పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అతి త్వరలో ఈ చిత్రం విడుదల చెయ్యడం జరుగుతుంది అని నిర్మాతలు తెలియజేశారు. నిర్మాతలు: కె.ఎన్.రావు, శ్రీనివాసరావు.ఆర్, రచన, దర్శకత్వం: హరి హరన్.వి, డీవోపీ: అశోక్ అన్నెబోయిన, ఎడిటర్: సాయి కిషోర్.కె, సంగీతం: పెద్దపల్లి రోహిత్ (పి.ఆర్), యాక్షన్: రామ్ సుంకర, ఆర్ట్ డైరెక్టర్: బి. జగన్, లైన్ ప్రొడ్యూసర్: రామకృష్ణ.ఆర్., మేకప్: వి.నాయుడు, పీఆర్వో: తేజస్వి సజ్జా.

## 'రౌడీ వేర్' ఫస్ట్ ఆఫ్ లైన్ స్టోర్ షురూ



స్టార్ హీరో విజయ్ దేవర కొండ తన ఫ్యాషన్ బ్రాండ్ రౌడీవేర్‌తో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నారు. ఇప్పటిదాకా ఆన్ లైన్‌లోనే అందుబాటులో ఉన్న ఈ బ్రాండ్ ఇప్పుడు ఆఫ్ లైన్‌లోకి తీసుకొచ్చారు. రౌడీ వేర్ ఫస్ట్ ఆఫ్ లైన్ స్టోర్‌ను హైదరాబాదులో ప్రారంభించారు విజయ్ దేవరకొండ. బంజారాహిల్స్ బ్రాడ్ వేలో రౌడీ వేర్ స్టోర్ ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా, హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, రౌడీ వేర్ ఆఫ్ లైన్ స్టోర్ కోసం చాలా డిమాండ్ ఉంది. ఎప్పటినుంచో ఫ్యాషన్ లవర్స్ మమ్మల్ని రిక్వెస్ట్ చేస్తూ వస్తున్నారు. హైదరాబాదులో మా ఫస్ట్ ఆఫ్ లైన్ స్టోర్ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఇది నా ప్లేస్, వీళ్లంతా నా వాళ్లు. ఏ గుర్తింపు లేని స్థాయి నుంచి స్టార్ హీరోగా గుర్తింపు సంపాదించుకోవడం నన్ను చాలా ఎగ్జైట్ చేస్తుంటుంది అన్నారు.

అభిరుచి గల నిర్మాతగా పేరుపొంది, బేబీ లాంటి కల్ట్ బ్లాక్‌బస్టర్‌ను అందించి మరోసారి తన జడ్జ్‌మెంట్‌ను నిరూపించుకున్న నిర్మాత ఎస్‌కేఎన్. స్వయంకృషితో అంచెలంచెలుగా ఎదిగిన ఈ నిర్మాతకు చిన్న సినిమాలంటే అమితమైన ప్రేమ, గౌరవం. పెద్ద సినిమాలతో పాటు చిన్న సినిమా కూడా విజయం సాధించాలని ఆయన ఎప్పుడూ కోరుకుంటాడు. వీలున్నంత వరకు చిన్న సినిమా

## చిన్న సినిమాలకు అండగా 'సోదరా'

ప్రమోట్ అవ్వడానికి తన వంతు సహాయం అందిస్తుంటాడు. ఇప్పుడు ఈ కోవలోనే ఇటీవల సంపూర్ణేష్ బాబు, సంజోష్‌లు హీరోలుగా నటించిన సోదరా ట్రైలర్ విడుదల వేడుకకు అతిథిగా హాజరైన ఎస్‌కేఎన్, ఈ చిత్రం ఓ స్పెషల్ ప్రీమియర్‌ను తను సొంతంగా థియేటర్ బుక్ చేసుకుని, తన స్నేహితులకు, శ్రెయోభిలాషులకు ఈ సినిమా చూపిస్తానని మాటిచ్చాడు. అయితే సాధారణంగా సినీ పరిశ్రమలో మాట మీద నిలబడటం చాలా తక్కువగా ఉంటుందని, ఒకవేళ ఏదైనా సపోర్ట్ చేస్తామని చెప్పిన అది ప్రకటనల వరకు పరిమితం అవుతుందనే అపోహ కొందరిలో ఉంటుంది. అయితే ఎస్‌కేఎన్ మాత్రం తను ఒకసారి మాట ఇస్తే తప్పకుండా నేరవేరుస్తుంటాడు. ఈ కోవలోనే ఎస్‌కేఎన్ సోదరా చిత్రం స్పెషల్ ప్రీమియర్‌ను తన సొంత ఖర్చుతో గురువారం ఏప్రిల్ 24న సాయంత్రం ఏషియన్ అల్లు అర్జున్ (ఎఎఎ) మల్టీప్లెక్స్ థియేటర్‌లో ఏర్పాటు చేశాడు. సోదరా చిత్రం ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. సాధారణంగా ఎస్‌కేఎన్ ఎవరికైనా ఆపద ఉందని తెలిసినా ఆర్థికంగా ఆదుకున్న సందర్భాలు చాలా ఉన్నాయి.





శ్రీలీల నయా లుక్

## 'సారంపాణి జాతకం' నుంచి థీమ్ సాంగ్

మల్లేశం, బలగం, 35, కోర్ట్.. ఇలా వరుస విజయాలతో ప్రియదర్శి దూసుకుపోతోన్నారు. ప్రియదర్శి హీరోగా, రూపా కొడవయూర్ హీరోయిన్‌గా ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీదేవీ మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మాణంలో మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కించిన చిత్రం సారంగపాణి జాతకం ఏప్రిల్ 25న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ప్రమోషన్ కార్యక్రమాల్లో చిత్ర యూనిట్ బిజీగా ఉంది. బుధవారం నాడు టీం అంతా కూడా విజయవాడలో సందడి చేసింది. సారంగపాణి జాతకం టీం దుర్గమ్మని దర్శించుకుని ఆశీర్వాదాలు తీసుకుంది. రేపు వైజాగ్‌లో హంగామా చేయబోతున్నారు. వైజాగ్ లో ప్రీమియర్ షో కూడా ప్లాన్ చేశారు. ఇక ఇదే ఊపులో సారంగపాణి జాతకం నుంచి స్పెషల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ మూవీ కథ ఏంటో చెప్పేలా సాగే ఈ సారంగపాణి జాతకం థీమ్ పాట ప్రస్తుతం శ్రోతల్ని ఇట్టే ఆకట్టుకునేలా ఉంది.

తెల్లా తెల్లారినాదో ఊరుకోదు కన్ను
చూడాలెగాని చుట్టూ బోలెడంత ఫన్ను
తెల్లా తెల్లారినాదో ఊరుకోదు కన్ను
ఏదోటి చూస్తానే ఉంటది
చూడాలెగాని చుట్టూ బోలెడంత ఫన్ను
వద్దన్నా కంటపడతనంటది
ఎవ్విడే
కష్టమూ నష్టమూ సోది
సొంత లైఫు లోన ఉండనే ఉంది
చుట్టుపక్క తయ్యతక్క చూసి
కాస్త నవ్వుకుంటే నష్టమేమిటుంది
హో జిందగీ కామెడీ సంత
పిచ్చ కామెడీనే భూప్రపంచమంతా
అంతా....

అంటూ సాగే ఈ సారంగపాణి జాతకం థీమ్ సాంగ్‌కు రామజోగయ్య శాస్త్రి సాహిత్యాన్ని అందించారు. వివేక్ సాగర్ క్యాచీ ట్యూన్‌కు రామ్ మిర్యాల గాత్రం మరింత ఆకర్షణగా నిలిచింది. సారంగపాణి జాతకం సినిమా ఎలా ఉంటుందో ఈ ఒక్క పాటలోనే చెప్పే ప్రయత్నం చేశారు. ఈ పాటతో సినిమా మీద మరింత ఇంట్రెస్ట్ కలగేజేసే ప్రయత్నం చేశారు. ఆదిత్య మ్యూజిక్ ద్వారా సారంగపాణి జాతకం ఆడియో మార్కెట్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే సారంగపాణి జాతకం టీజర్, ట్రైలర్ అందరినీ ఆకట్టుకున్నాయి. క్రైమ్ థ్రిల్లర్ కథాంశంతో కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌లా ఈ చిత్రం ఉండబోతోందని అర్థం అవుతోంది. ప్రియదర్శితో పాటుగా ఈ చిత్రంలో తణికెళ్ల భరణి, నరేష్, శ్రీనివాస్ అవసరాల, వెన్నెల కిషోర్, వైవా హర్ష వంటి వారంతా నవ్వించబోతోన్నారు. ఈ సినిమాలో ప్రియదర్శికి జంటగా రూప కొడువయూర్ నటించారు. ఈ సినిమా ఏప్రిల్ 25న గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. నటీనటులు: ప్రియదర్శి, రూపా కొడువయూర్, వీకే నరేష్, తణికెళ్ల భరణి, అవసరాల శ్రీనివాస్, వెన్నెల కిషోర్, వైవా హర్ష తదితరులు, సాంకేతిక బృందం: బ్యానర్: శ్రీదేవీ మూవీస్, నిర్మాత: శివలెంక కృష్ణ ప్రసాద్, దర్శకుడు: మోహనకృష్ణ ఇంద్రగంటి, సంగీత దర్శకుడు: వివేక్ సాగర్, కెమెరామెన్: పీజీ విందా, ఎడిటర్: మార్తాండ్ కె. వెంకటేష్.



తమన్నా భాటియా లేటెస్ట్ బ్లాక్ బస్టర్ ఓదెల 2. సూపర్ నాచురల్ థ్రిల్లర్ ఓదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్ ఇది. సంపత్ నంది సూపర్ విజన్‌లో అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం తమన్నా నాగ సాధువుగా అదరగొట్టారు. వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లలో ఒకటిగా ఏప్రిల్ 17న విడుదలైన ఓదెల2 అన్ని చోట్ల బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ తో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా ఈ చిత్రంలో పవర్ ఫుల్ పాత్ర పోషించిన యాక్టర్ వశిష్ఠ ఎన్. సింహా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. **మీరు సింగర్‌గా కెరీర్ స్టార్ట్ చేశారని విన్నాం?** అవును. కన్నడలో పాతిక పైగా సినిమాలకి పాడాను. తెలుగులో సింగర్ గానే ఎంట్రీ ఇచ్చాను. అజినీష్ నన్ను సింగర్‌గా లాంచ్ చేశారు. ఓదెల వలన కొన్నేళ్ళుగా పాడలేక

## 'ఓదెల 2' బ్లాక్ బస్టర్ చేసిన ఆడియన్స్‌కు థాంక్స్


పోతున్నాను. **ఓదెల 2 కోసం ఎలా ప్రిపేర్ అయ్యారు?** ఓదెల కోసం బరువు పెరిగాను. వర్క్ ఔట్స్ మానేశాను. ఆ సినిమా పూర్తయిన తర్వాత మళ్ళీ రెగ్యులర్ రొటీన్ లో పడ్డాను. ఓదెల 2 గురించి చెప్పిన తర్వాత మళ్ళీ పాత రొటీన్ లోకి వచ్చాను. కాస్త టాన్ అయ్యాను. ప్రోస్తటిక్ మేకప్ వేసుకున్నాను. ఈవిల్ క్యారెక్టర్ కోసం స్పెషల్ వాయిస్ మాడ్యులేషన్ ప్రాక్టీస్ చేశాను. నా వాయిస్ క్యారెక్టర్‌కి ప్లస్ అయ్యింది. **సంపత్ నంది ఈ కథ చెప్పినపుడు ఎలా అనిపించింది?** సంపత్ నంది అమేజింగ్ ఫ్యామిలీ మ్యాన్. ఆయన ఓదెల 2 ఐడియా చెప్పిన తర్వాత చాలా సర్ ప్రైజ్ అయ్యాను. షాక్ అయ్యాను. కథ విన్న తర్వాత చాలా కొత్తగా అనిపించింది. ఇలాంటి క్యారెక్టర్ ఎప్పుడూ చేయలేదు. ఇలాంటి కథ ఎక్కడా వినలేదు. తప్పకుండా అద్భుతంగా చేయాలని అనిపించింది. **తమన్నాతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?** తమన్నా వండర్ ఫుల్ హ్యూమన్ బీయింగ్. అందరితో కలివిడిగా వుంటుంది. ఇదే మొదటి సినిమా అన్నట్టుగా క్యురియాసిటీతో వర్క్ చేస్తుంది. తన బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇవ్వడానికి ప్రయత్నిస్తుంది. తన ప్రజెన్స్ సినిమాని మరో స్థాయికి తీసుకెళ్ళింది. **మీ క్యారెక్టర్‌కి వచ్చిన రెస్పాన్స్‌ని ఎలా ఎంజాయ్ చేస్తున్నారు?** ఇందులో నేను చేసిన తిరుపతి క్యారెక్టర్ సీన్‌లో వున్నా లేకపోయిన తన నామ స్మరణ సినిమా అంతా వుంటుంది. ఇందులో కథానాయకుడు ఎవరైనా వుంటే అది తిరుపతి క్యారెక్టర్ అనే చెప్పాలి. ప్రేక్షకులు తిరుపతి క్యారెక్టర్‌కి కనెక్ట్ అయ్యారు. ఆ క్యారెక్టర్‌కి వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. **డైరెక్టర్ అశోక్ తేజ గురించి?** అశోక్ తేజ మంచి ఫ్రెండ్. పని రాక్షసుడు. చాలా క్లియర్ విజన్ వున్న డైరెక్టర్. **నిర్మాత మధు గురించి?** సినిమాని నమ్మి ఎక్కడా రాజీ పడకుండా సినిమాని గ్రాండ్‌గా నిర్మించారు. కథకు కావాల్సిన ప్రతిది సమకూర్చారు.



యాక్టర్ వశిష్ఠ ఎన్. సింహా

## 'కర్మణి' మూవీ ప్రారంభోత్సవం

నాగమహేష్, రూపాలక్ష్మి, బాహుబలి ప్రభాకర్, రచ్చ రవి తదితరులు ప్రధాన పాత్రల్లో, రమేష్ అనెగౌని దర్శకత్వంలో, మంజుల చవన్, రమేష్‌గౌడ్ అనెగౌని నిర్మాతలుగా, రామారాజ్యం మూవీ మేకర్స్, అనంతలక్ష్మి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న మూవీ కర్మణి. ఈ మూవీ తాజాగా ఫిలింనగర్ దైవసన్నిధానంలో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా దేవుని చిత్రపటాలపై సీనియర్ నటుడు నాగమహేష్ క్లాప్ కొట్టారు. నిర్మాత మంజుల చవన్ కెమెరా స్విచాన్ చేశారు. 2022లో డైరెక్టర్ రమేష్ అనెగౌని తెరకెక్కించిన మన్నించవా.. మూవీకి అప్పట్లో ప్రేక్షకుల నుంచి మంచి ఆధరణ లభించింది. అదే ఉత్సాహంతో, అదే టీమ్‌తో కలిసి చేస్తున్న తాజా క్రేజీ ప్రాజెక్ట్ కర్మణి. ఈ సినిమా ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దర్శకుడు రమేష్ అనెగౌని మాట్లాడుతూ, ఫిలింనగర్ దైవ సన్నిధానంలో ప్రారంభోత్సవం జరిగే సినిమాలు సూపర్ హిట్ కొడతాయి. ఈ సెంటిమెంట్ మా కర్మణి సినిమాకు కూడా కలుగుతుందని విశ్వాసం ఉంది. మే మొదటి వారంలో తొలి షెడ్యూల్ ప్రారంభిస్తున్నాం. పూర్తి వివరాలు త్వరలోనే తెలియపరుస్తాం అని అన్నారు. నిర్మాత మంజుల చవన్ మాట్లాడుతూ, ఫిలింనగర్ దైవసన్నిధానంలో మా కర్మణి సినిమా ప్రారంభోత్సవం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. మంచి టాలెంట్ ఉన్న టీమ్‌తోనే సినిమా చేస్తున్నాం. ఇండస్ట్రీకి ఒక మంచి సినిమా అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అని అన్నారు. నటీనటులు: నాగమహేష్, రూపాలక్ష్మి, బాహుబలి ప్రభాకర్, రచ్చ రవి తదితరులు. బ్యానర్:రామారాజ్యం మూవీమేకర్స్, అనంతలక్ష్మి ప్రొడక్షన్స్. నిర్మాతలు: మంజుల చవన్, రమేష్‌గౌడ్ అనెగౌని. కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: రమేష్ అనెగౌని. కెమెరామెన్: జగదీష్ కొమరి. సంగీతం: జాన్ భూషన్, ఎడిటర్: వి.నాగిరెడ్డి. ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: బలరాం బొమ్మిశెట్టి. కోడైరెక్టర్: బిక్షు. పీఆర్వో: కడలి రాంబాబు, అశోక్ దయ్యాల.



బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాథ రావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్ కామెడీ డ్రామా చౌర్య పాఠంతో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ ట్యాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ 2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. ఈ చిత్రం టీజర్ ట్రైలర్ థ్రిల్లింగ్ క్రైమ్, డార్క్ హ్యూమర్ బ్లెండ్ తో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. సాంగ్స్ సూపర్ హిట్‌అయ్యాయి. సమ్మర్‌లో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ అట్రాక్షన్‌గా చౌర్య పాఠం ఏప్రిల్ 25న థియేటర్లలోకి రాబోతోంది. ఈ సందర్భంగా హీరో ఇంద్ర రామ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. **మీ నేపథ్యం ఏమిటి? ఈ సినిమా ఎలా మొదలైయింది?** మాది విజయవాడ. అక్కడే చదువుకున్నాను. ఢిల్లీ యూనివర్శిటీ ఇంజనీరింగ్ చేశాను. చదువుతో పాటు జిమ్నాస్టిక్స్ డ్యాన్స్ నేర్చుకున్నాను. సినిమాలు అంటే చిన్నప్పటి నుంచి ఇష్టం. ఆ ఇంట్రస్ట్ ఇటు వైపు తీసుకొస్తుందని భావిస్తున్నాను. నక్కిన గారు ఈ ప్రొడక్షన్ హౌస్ పెడుతున్నారని తెలిసి ఆయన్ని కలిశాను. అలా ఈ జర్నీ మొదలైయింది. ఈ సినిమాలో కథే మెయిన్ హీరో. ఈ సినిమాని హానెస్ట్‌గా చేశాం. నక్కిన త్రినాథ్ గారు చాలా పాషన్‌తో ఈ సినిమాని నిర్మించారు. **ఈ సినిమా కోసం ఎలాంటి హోం వర్క్ చేశారు?** చాలా హోం వర్క్ చేశాం. ఇలాంటి సినిమా చేయడానికి ఎలాంటి

## ఎంటర్‌టైన్‌మెంట్ మూవీ 'చౌర్య పాఠం'

రిఫరెన్స్ వుండదు. ఆర్ట్ డైరెక్టర్ నాగేంద్ర ఈ సినిమాలో టన్నల్స్ క్రియేట్ చేయడానికి చాలా కేర్ తీసుకున్నారు. ఇదొక డిఫరెంట్ వరల్డ్. చాలా కష్టపడ్డాం. అది స్క్రీన్ పై కనిపిస్తుంది. ఇందులో ఒక ఫిక్షనల్ విలేజ్‌ని క్రియేట్ చేయడం జరిగింది. **రాజీవ్ కనకాల క్యారెక్టర్ ఎలా ఉండబోతోంది?** రాజీవ్ కనకాలకి సినిమా కంటెంట్ చాలా నచ్చింది. ఇందులో ఆయన పాత్ర కూడా స్ట్రాంగ్‌గా వుంటుంది. ఆయన కూడా సినిమా ప్రమోషన్స్‌లో పార్ట్ కావడం ఆనందంగా వుంది. **ఇంతకుముందు ఏమైనా సినిమాలు చేశారు?** నాకు రామ్ గోపాల్ వర్మ ఇష్టం. సినిమా అవకాశం కోసం ఆయన దగ్గరికి వెళ్లాను. వంగవీటి సినిమా సమయంలో ఓ క్యారెక్టర్ ఇచ్చారు. అలాగే దర్శకుడు అజయ్ భూపతితో నాకు జర్నీ వుంది. ఆర్ఎక్స్ 100 నేను చేయల్సిన సినిమా. కానీ కొన్ని కారణాల వలన కుదరలేదు. కార్తికేయ అద్భుతంగా చేశాడు. నేను హీరోగానే కాకుండా కీ రోల్స్ చేయడానికి కూడా సిద్ధం. మంచి యాక్టర్ అనిపించుకోవడమ నా లక్ష్యం. **హీరోయిన్ పాయల్ రాధకృష్ణ గురించి?** పాయల్‌కి తెలుగు వచ్చు. దాంతో వర్క్ చేయడం ఇంకా ఈజీ అయ్యింది. తను మంచి యాక్టర్. ఇందులో తన పెర్ఫార్మెన్స్ అందరినీ ఆకట్టుకుంటుంది. **డైరెక్టర్ నిఖిల్ గురించి?** డైరెక్టర్ నిఖిల్ చాలా క్లియర్ విజన్ వున్న డైరెక్టర్. ప్రతిది పర్ఫెక్ట్‌గా రాసుకున్నారు. ప్రతిది ప్లాన్డ్‌గా తీశారు. ఈ సినిమాకి విజయ సేతుపతి, నాగచైతన్య, వరుణ్ తేజ్ అన్న అందరూ సపోర్ట్ చేశారు. అలాగే సజ్జనార్ ఇంటర్వ్యూ కూడా చాలా హెల్ప్ అయ్యింది. విజయ సేతుపతి ట్రైలర్ చూసి సినిమాని తమిళ్‌లో రిలీజ్ చేయమని చెప్పారు. దాదాపు అరగంట పాటు నాతో మాట్లాడారు. ఆయన ఇచ్చిన ప్రోత్సాహంతో తమిళ్‌లో కూడా ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నాం. **నిర్మాత త్రినాథ్ నక్కిన గురించి?** త్రినాథ్ సినిమాకి కావాల్సిన ప్రతిది ఫుల్ ఫ్లెడ్జ్‌గా ఇచ్చారు. ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. ఏసియన్ సునీల్ సినిమా ట్రైలర్ కంటెంట్ నచ్చి వాళ్ళే రిలీజ్ చేస్తున్నారు.



# చార్‌ధామ్‌యాత్రకోసం భారీ బందోబస్తు



## విదేశీ యాత్రీకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం

## 103 దేశాలనుంచి వస్తున్న భక్తులు

**డెహ్రాడూన్, ఏప్రిల్ 24:** ఉత్తరాఖండ్‌లో చార్ ధామ్ యాత్ర ప్రారంభం కానుంది. ఈ యాత్ర కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లను చేస్తోంది. ఇప్పటికే చార్ ధామ్ యాత్ర రిజిస్ట్రేషన్లు 19.5 లక్షలకు చేరుకున్నాయి. అందులో 17 వేల మంది విదేశీ పర్యటకులు సైతం ఉన్నారు. అయితే, పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఉత్తరాఖండ్ సర్కార్ అప్రమత్తమైంది. చార్ ధామ్ యాత్రకు వచ్చే విదేశీ భక్తుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టనుంది. చార్ ధామ్ యాత్రకు భారత్ నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా ఏటా భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. భక్తుల ప్రయాణం, దర్శనం సజావుగా, సురక్షితంగా సాగేలా ఏర్పాట్లను మెరుగుపరిచే పనిలో రాష్ట్ర ప్రభుత్వం నిమగ్నమైంది. దేశవిదేశాల నుంచి వచ్చే భక్తులు తమతో పాటు చార్ ధామ్ యాత్ర గురించి ఓ సానుకూలమైన సందేశాన్ని తీసుకెళ్లేలా చేయాలని రాష్ట్ర సర్కార్ యోచిస్తోంది. ఇందుకోసం విదేశీ భక్తుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. చార్ ధామ్‌ను సందర్శించడానికి 17 వేలకు పైగా విదేశీ పౌరులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అందులో యూఎస్, యూకే, మలేసియా, నేపాల్, ఆస్ట్రేలియాతో సహా 103 దేశాల పౌరులు ఉన్నారు. పర్యాటకశాఖ నుంచి అందిన సమాచారం ప్రకారం, కేదార్ నాథ్ ధామ్‌కు 6100, బద్రీనాథ్‌కు 4800, గంగోత్రి ధామ్‌కు 3150, యమునోత్రికి 2750 మంది విదేశీ యాత్రికులు నమోదు చేసుకున్నారు. ఓవరాల్‌గా చార్ ధామ్ యాత్ర కోసం 19,95,929 మంది భక్తులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.

కేదార్‌నాథ్ ధామ్‌కు 6,81,81, బద్రీనాథ్‌కు 6,01,278, గంగోత్రి ధామ్‌కు 3,54,649, యమునోత్రికి 3,23,551, హేమకుండ్ సాహిబ్‌కు 34,633 మంది భక్తులు నమోదు చేసుకున్నారు. ఇప్పటివరకూ17 వేలకు పైగా విదేశీ భక్తులు చార్‌ధామ్ యాత్ర కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇలాంటిపరిస్థితిలో ప్రభుత్వం విదేశీభక్తులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి ప్రయత్నిస్తోంది. అలాగే గంగా హారతి ఎక్కడ నిర్వహించినా విదేశీ భక్తులకు అందుబాటులో ఉండేలా చేయాలి. తద్వారా చార్ ధామ్ యాత్రను విదేశాలలో ప్రచారం చేయవచ్చని ఉత్తరాఖండ్ రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి సత్పాల్ మహారాజ్ తెలిపారు. చమోలి జిల్లాలో చార్ ధామ్ యాత్రకు బద్రీనాథ్ హైవేపై ట్రాఫిక్ జామ్ కాకుండా ఉండేలా జిల్లా మేజిస్ట్రేట్ సందీప్ తివారీ సూచనల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయి.

ఈనెల 30న గంగోత్రి, యమునోత్రి ధామ్ తలుపులు తెరవడంతో చార్ ధామ్ యాత్ర ప్రారంభమవుతుంది. కేదార్ నాథ్ తలుపులు మే 2న, బద్రీనాథ్ ఆలయ తలుపులు మే 4న తెరుస్తారు. గంగా హారతి హరిద్వార్, రిషికేశ్ లలో జరుగుతుంది. అయితే విదేశీ భక్తులను రిషికేశ్‌లో గంగా హారతిలో పాల్గొనడానికి ఈసారి అనుమతి ఇచ్చే అవకాశం ఉంది. జమ్ము కశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో పర్యటకుల భద్రతపై సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. కొండలు ఉన్న రాష్ట్రాలు, మారుమూల ప్రాంతాలను సందర్శించే పర్యటకుల రక్షణ కోసం భద్రతా చర్యలు తీసుకోవాలని, టూరిస్టులు ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో సాయుధ బలగాలను మోహరించాలని కేంద్ర హోం శాఖ, ఆయా రాష్ట్రాలను ఆదేశించాలని సుప్రీంకోర్టులో న్యాయవాది విశాల్ తివారీ పిటిషన్ దాఖలు చేశారు.



# ఉగ్రదాడితో పాక్ వెన్నులో వణుకు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌పై భారత్ కఠిన చర్యలకు ఉపక్రమించింది. అయితే, దాడి ఘటన తర్వాత భారత్ ఎలాంటి చర్యలు తీసుకుబోతోందని పాకిస్థాన్ భయాందోళనకు గురవుతున్నది. ఈ క్రమంలో ఈ నెల 24,25 తేదీల్లో జరిగిన ఎకనామిక్ జోన్‌లో కరాచీతీరంలో ఉపరితలం నుంచి ఉపరితలం వరకు లక్ష్యాలను ఛేదించే క్షిపణులను పరీక్షించేందుకు పాకిస్థాన్ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే, పరిణామాలన్నింటిని భారతీయ ఏజెన్సీలు నిశితంగా పరిశీలిస్తున్నాయి. గతంలో ఉగ్రవాదులు దాడులకు ఆత్మాహుతికి పాల్పడడంతో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు వీరమరణం పొందిన విషయం తెలిసిందే. ఆ ఘటన తర్వాత పాకిస్తాన్‌పై భారత్ సైర్జికల్ స్ట్రయిక్స్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మళ్లీ భారత ఎలాంటి దాడులు చేస్తుందోనని పాకిస్థాన్ ఆందోళనకు గురవుతున్నారు. పహల్గాం దాడి తర్వాత పాకిస్తాన్‌పై భారత్ కఠిన చర్యలకు ఉపక్రమించింది. సింధు జలాల ఒప్పందం రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆ దేశంపై ఆందోళన మరింత పెరిగింది. భారత్ దాడి చేస్తుందని పాకిస్థాన్ భావిస్తున్నది. ఇందులో భాగంగానే మిస్సైల్స్‌ని పరీక్షిస్తుంది. పాకిస్థాన్ వైమానిక దళం, నావికదళానికి నోటీసులు జారీ చేసింది. ఏదైనా దాడి జరిగితే ప్రతిస్పందించాలని సైన్యాన్ని అప్రమత్తం చేసింది. పాకిస్థాన్ నేవీ విన్యాసాలు మొదలుపెట్టిందని భారత్‌లో రక్షణ, భద్రతా సంస్థల వర్గాలు తెలిపాయి. భారత కదలికలను పాక్ పరిశీలిస్తూ వస్తున్నది. పహల్గాం దాడిఘటనకు పాల్పడినవారితో పాటు వారి స్పాన్సర్లను జవాబుదారీగా చేస్తామని భారత్ స్పష్టం చేసింది. పాకిస్థాన్‌లో జరుగుతున్న కార్యకలాపాలను భారత ఏజెన్సీలు నిశితంగా గమనిస్తున్నాయి.

పాకిస్థాన్ సైన్యం సన్నాహాలను పర్యవేక్షిస్తున్నారు. పహల్గాం దాడి తర్వాత భారతదేశంలో జరిగిన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో ప్రధాన నిర్ణయాలు తీసుకున్నారు. పహల్గాం దాడితో పాకిస్థాన్ సంబంధాలపై చర్చించారు. పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతును ఉపసంహారించుకునే వరకు.. 1960 నాటి సింధు జల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు కేంద్రం చర్యలు తీసుకున్నది. అయితే, భారత ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తక్షణం ప్రభావం చూపకపోయినా.. దీర్ఘకాలికంగా ఇబ్బందులుపడే అవకాశాలున్నాయి. అలాగే, అట్టారిలోని ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ కూడా తక్షణమే మూసివేశారు. ఎస్ఏఆర్సీ వీసా మినహాయింపు పథకం కింద పాకిస్తాన్ జాతీయులను భారత్‌లో పర్యటించేందుకు అనుమతించరు. గతంలో పాక్ జాతీయులకు జారీ చేసిన వీసాలు రద్దయ్యాయి. వీసాలు రద్దయిన నేపత్యంలో భారత్‌ను విడిచి వెళ్లేందుకు 48 గంటల సమయం ఉంటుంది.



## పహల్గాం దాడివేళ పాక్ హైకమిషన్‌లోకి కేక్! నెటిజన్ల ఆగ్రహం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌పై పెద్ద ఎత్తున ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. ఢిల్లీలోని పాక్ హైకమిషన్‌వద్ద ఆందోళనలు చేసారు. అయితే ఈక్రమంలో ఒక వ్యక్తి కేక్‌బాక్స్‌తో పాక్ హై కమిషన్ కార్యాలయానికి వెళుతున్నట్లు కనిపిస్తున్న ఒక విడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. దీనిపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. ఏసంబరాలకోసం మీరు కేక్ తీసుకెళుతున్నారు. మీరు పాకిస్థాన్ హైకమిషన్‌కు చెందిన వ్యక్తేనా ఈ బాక్స్‌లో ఏముంది. కేక్ తీసుకెళ్లే సందర్భం ఏమిటి అని మీడియా ప్రతినిధులు ప్రశ్నలు వేసినా ఎలాంటి సమాధానం చెప్పకుండానే ఆ వ్యక్తి వెళ్లిపోయినట్లు విడియోల్లో కనిపిస్తోంది. దీనిపై నెటిజన్లు మండిపడుతున్నారు. పహల్గాం ఘటనతో విషాదం నెలకొన్న వేళ సంబరాలేమిటి అని ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. పాకిస్థాన్ హైకమిషన్‌లోపనిచేస్తున్న ఆ దేశ సైనిక సిబ్బందిని దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. అలాగే పాక్‌ప్రభుత్వ అధికారిక ఎక్స్ ఖాతాను కూడా భారత్‌లో నిషేధించారు.

# అమెరికాలో భారత విద్యార్థులకు ఊరట




## వీసాల రద్దు నిలిపివేతకు కోర్టు ఆదేశం

**వాషింగ్టన్, ఏప్రిల్ 24:** అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ కార్యవర్గం 133 మంది విద్యార్థులకు నిలిపివేసిన ఎస్ఇవిఐఎస్ (స్టూడెంట్ ఎక్స్ ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్)ను న్యాయస్థానం పునరుద్ధరించింది. దీనిలో అధిక మంది భారత్‌కు చెందిన వారున్నారు. అమెరికా విదేశాంగ శాఖ వీరి వీసాలను రద్దు చేయడంతో పాటు ఎస్ఇవిఐఎస్‌ను టెర్మినేట్ చేయడంపై వారు కోర్టును ఆశ్రయించారు. మరో వైపు అక్కడి ప్రభుత్వ ఏజెన్సీల వాదన భిన్నంగా ఉంది. ఈ విద్యార్థులు పలు సందర్భాల్లో లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల దృష్టిలో పడ్డారని చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో తాము తాత్కాలికంగా అడ్డుకొనేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు చెబుతున్నాయి. కానీ, ఈ విద్యార్థులకు ఎటువంటి నేర చరిత్ర లేదు.

ఇక ఇమిగ్రేషన్ లాయర్లు మాత్రం ప్రభుత్వ నిర్ణయం సరికాదని పేర్కొంటున్నారు. విద్యార్థులు ఏ తీవ్ర నేరాలు చేయకపోయినా.. వారి లీగల్ స్టేటస్‌లను తొలగించారన్నారు. 'క్యాచ్ అండ్ రివోక్' పేరిట అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీంతో విద్యార్థి వీసా ఉన్న వారి పరిస్థితిని ఎఐ టూల్స్‌తో సమీక్షిస్తారు. చివరికి వారి సోషల్ మీడియాను కూడా పరిశీలిస్తారు. ఈ ప్రోగ్రామ్ కింద దాదాపు 300 మంది విద్యార్థుల వీసాలు రద్దయ్యాయి. వీరిలో సగం మంది భారతీయులు, చైనీయులు, నేపాలీలు, దక్షిణ కొరియా, బంగ్లాదేశ్ వాసులున్నారు.

అమెరికాలో చాలామంది భారతీయులు ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ కింద ఉన్నారు. దీంతో వారికి తాత్కాలికంగా పనిచేసే అవకాశం లభిస్తుంది. ముఖ్యంగా స్టెమ్ సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్ చేసిన వారికి ఈ అవకాశం లభిస్తుంది. దాదాపు 36 నెలలపాటు అక్కడ పని చేయవచ్చు. ఈ సమయాన్ని వారు హెచ్-1బి వర్క్ వీసా వంటివి సాధించేందుకు వారధిగా వాడుకొంటారు. ఒకవేళ స్టేటస్ పోతే అమెరికాలో వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది.

తాజాగా ట్రాఫిక్ ఉల్లంఘనలు వంటి చాలా చిన్న కారణాలతోనే విద్యార్థి వీసాలను రద్దు చేస్తున్నారని అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ పేర్కొంది.

ఒక విద్యార్థిపై గృహహింస కేసే నమోదైందని వీసా రద్దు చేశారు. తాజాగా రద్దయిన 327 మందిలో కేవలం ఇద్దరు మాత్రమే స్వల్ప రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అసలు అమెరికా విదేశాంగ శాఖ వీసాలను రద్దు చేయడానికి సరైన నిబంధనలు కూడా లేవని లాయర్లు పేర్కొంటున్నారు.



# న్యూజెర్సీలో కార్చిచ్చు బీభత్సం

**న్యూజెర్సీ(అమెరికా), ఏప్రిల్ 24:** అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్రంలో కార్చిచ్చు బీభత్సం సృష్టిస్తోంది. పైన్ బారెన్స్‌లో దావాగ్ని ధాటికి 45 చదరపు కిలోమీటర్ల పరిధిలోని అటవీ ప్రాంతం కాలి బూడిదైంది. బలమైన గాలుల కారణంగా మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. కార్చిచ్చును అదుపులోకి తెచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా యత్నిస్తున్నారు. న్యూజెర్సీలోని పైన్ బారెన్స్‌లో ఇటీవల చెలరేగిన కార్చిచ్చు అంతకంతకూ విస్తరిస్తోంది. భారీ ఎత్తున పొగలు వెలువడుతున్నాయి. దావాగ్నిని అదుపులోకి తీసుకొచ్చేందకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా యత్నిస్తున్నారు. చిన్న తరహా విమానాలతోనూ మంటలార్పుతున్నారు. బలమైనగాలుల కారణంగా మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. దీంతో దావాగ్నిని అదుపు చేయడం ఫైర్ సిబ్బందికి సవాలుగా మారింది. సహాయక చర్యల దృశ్యాలు వొళ్లు గగుర్పొడిచేవిధంగా కనిపిస్తున్నాయి. కార్చిచ్చు నేపథ్యంలో సమీపంలోని లేసీ, ఓషన్ టౌన్‌షిప్‌నకు చెందిన 5 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. సమీపంలోని జనావాసాలకు మంటలు వ్యాపించడంతో పలు ఇళ్లు, వాహనాలు కాలిబూడిదయ్యాయి. దావానలం కారణంగా ఎవరూ గాయపడలేదని అధికారులు స్పష్టం చేశారు. ఈ వారాంతంలో వర్షం పడే అవకాశం ఉందని పేర్కొన్న అధికారులు మంటలు అదుపులోకి వస్తాయని భావిస్తున్నారు. రెండో అతి పెద్దది న్యూజెర్సీలో గత 20 ఏళ్లలో సంభవించిన కార్చిచ్చుల్లో ఇది రెండో అతి పెద్దదని అధికారులు తెలిపారు.

2007లో సంభవించిన కార్చుచ్చు అతి పెద్దదని, ఆ సమయంలో 67 చదరపు కిలోమీటర్ల అటవీ ప్రాంతం కాలిబూడిదైనట్టు వివరించారు. పైన్ బారెన్స్‌లో కార్చిచ్చులు సాధారణంగా సంభవిస్తాయనితెలిపారు. మరోవైపు, దక్షిణ కొరియాలో కార్చిచ్చులు బీభత్సం సృష్టిస్తున్నాయి. దావానలం కారణంగా మరణించినవారి సంఖ్య 24కు పెరిగింది. కార్చిచ్చులనుఅదుపులోకి తెచ్చేందుకు వేలాది మంది అగ్ని మాపక సిబ్బంది తీవ్రంగా యత్నిస్తున్నారు. గత శుక్రవారం ప్రారంభమైన కార్చిచ్చులు గతంలో ఏర్పడిన అనేక కార్చిచ్చుల కంటే తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని దక్షిణ కొరియా తాత్కాలిక అధ్యక్షుడు హాన్‌డక్‌అన్నారు. బలమైన గాలుల వల్ల మంటలను ఆర్పడానికి ఫైర్ సిబ్బందికి ఇబ్బంది ఎదురవుతోందని చెప్పారు. దాదాపు 4వేల650 మంది అగ్నిమాపక సిబ్బంది, సైని కులు, ఇతర సిబ్బంది 130 హెలికాప్టర్ల సహా యంతో మంటలను ఆర్పడానికి యత్నిస్తున్నట్టు తెలిపారు.

# వాణిజ్య ఒప్పందంపై చర్చలు షురూ..

## భారత్ సుంకాలు తగ్గిస్తుందన్న డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, ఏప్రిల్ 24:** భారత్ సుంకాలు తగ్గిస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. కొన్ని రకాల వస్తువులపై భారత్ సుంకాలు తగ్గించనుందనే విషయం తన దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఓవల్ ఆఫీసులో పాత్రికేయులతో ఈ మేరకు మాట్లాడారు. అయితే ఏ ఉత్పత్తులపై తగ్గింపు ఉంటుందనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఎ)పై భారత్, అమెరికా అధికారులు ఈ నెల 23న వాషింగ్టన్‌లో చర్చలు ప్రారంభించారు. భారత్‌తో ఒప్పందం వల్ల అమెరికా వస్తువులకు కొత్త మార్కెట్లు తెరుచుకుంటాయని, ఇరు దేశాల్లోని రైతులు, ఉద్యోగులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు కొత్త అవకాశాలు వస్తాయని అమెరికా ఇప్పటికే పేర్కొంది. టారిఫ్, టారిఫేతర



అడ్డంకులను అమెరికా తగ్గించుకోవాలనుకున్నట్లు యుఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ పేర్కొన్నారు.

ఈ ఒప్పందానికి సంబంధించిన షరతుల (టర్మ్స్ ఆఫ్ రిఫరెన్సెస్)కు ఇరు దేశాలు తుదిరూపునిచ్చాయి కూడా. 90 రోజులపాటు టారిఫ్ అమలుకు అమెరికా విరామం ప్రకటించిన నేపథ్యంలో ఈ మూడు రోజుల చర్చలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. భారత్ తరఫు బృందానికి వాణిజ్య విభాగ అదనపు కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ నేతృత్వం వహిస్తున్నారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌లపై చాలా దేశాలు ప్రతీకార చర్యలకు సిద్ధమవుతున్న వేళ భారత్ మాత్రం విభిన్నంగా ఆలోచించి.. ప్రతి సుంకాలకు బదులుగా అగ్రరాజ్యంతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై దృష్టి సారించింది. ఇటీవల ప్రధాని మోడీ అమెరికా పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి అడుగులు పడిన సంగతి తెలిసిందే. పరస్పర ప్రయోజనాలకు అనుగుణంగా ఒప్పందం చేసుకునేలా దేశాధినేతలు అంగీకారం తెలిపారు. ఈ నేపథ్యంలోనే చర్చలు జరుగుతున్నాయి.

## 10నిమిషాల్లోనే కుట్రపూర్తిచేసిన ఉగ్రముష్కరులు

**పహల్‌గాంవ్, ఏప్రిల్ 24:** ప్రశాంతంగా ఉండే కశ్మీర్ లోయ తూటాల శబ్దంతో మార్మోగిపోయింది. మంగళవారం మధ్యాహ్నం సమయంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు నరమేధం సృష్టించారు. విచక్షణా రహితంగా కాల్పులు జరిపి 27మంది అమాయకుల ప్రాణాలు బలిగొన్నారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో పచ్చిక బయలుపై కూర్చుని ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న పర్యాటకులపై మంగళవారం మధ్యాహ్నం ఈ దాడి జరిగింది. పైన్ అడవి నుంచి వచ్చిన ఉగ్రమూక పర్యాటకుల వైపు దూసుకెళ్లింది. పురుషులే లక్ష్యంగా కాల్పులకు తెగబడింది. ఐదారుగుగురు ఉగ్రవాదులు మూడు ప్రదేశాలవైపుకు ఏకే47 రైఫిల్స్‌తో పరుగులు తీశారు. మధ్యాహ్నం 1:50 గంటల సమయంలో తొలి తూటా పేల్చిన ఉగ్రవాదులు.. 10 నిమిషాల్లోనే పని పూర్తి చేసుకొని వచ్చినదారినే అడవిలోకి పారిపోయారు. ఇక దాడి జరిగిన అరగంట తర్వాత పోలీసులు సమాచారం అందినట్లు తెలుస్తోంది. అప్పటికే ఉగ్రమూక తప్పించుకుని పారిపోయింది. ఇక ఉగ్రవాదులు బాడీ కామ్‌లు, హెల్మెట్‌లో అమర్చిన కెమెరాలు ధరించారని, మొత్తం దాడి దృశ్యాలను రికార్డు చేసినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులను ఆసిఫ్ ఫౌజీ, సులేమాన్ షా, అబూతల్హా దర్యాప్తు సంస్థలు గుర్తించాయి.

సైనికదుస్తులు, కుర్తా పైజామాలు ధరించి వచ్చిన ఐదారుగురు ఉగ్రవాదులు ఈ దాడిలో పాల్గొన్నట్టు దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. దాడికి కొన్ని రోజుల ముందే ఈ గ్రూపుసహా పలువురు పాకిస్థానీ ఉగ్రవాదులు కశ్మీరులోకి చొరబడినట్టు నిఘా వర్గాలు వెల్లడించాయి. పెహల్‌గామ్ ఉగ్రదాడి జరిపింది తామేనంటూ నిషిద్ధ లష్కరే తాయిబా అనుబంధ గ్రూపు ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీఆర్ఎఫ్) ప్రకటించిన నేపథ్యంలో లష్కరే తాయిబా ముఖ్య నాయకుడు సైఫుల్లా కసూరీ ఈ దాడికి సూత్రధారిగా వ్యవహరించినట్టు దర్యాప్తు సంస్థలు వెల్లడించాయి.

# బిన్‌లాడెన్‌కు పాక్ ఆర్మీచీఫ్‌కు తేడా ఏమీలేదు!

## పెంటగాన్‌మాజీ అధికారి మైఖేల్ రూబిన్



**వాషింగ్టన్, ఏప్రిల్ 24:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన భీకరదాడిపై అమెరికా మాజీ అధికారి కీలక వ్యాఖ్యలు చేశారు. కరుడుగట్టిన ఉగ్రవాది ఒసామా బిన్ లాడెన్, పాకిస్థాన్ ఆర్మీఛీఫ్ అసీం మునీర్‌కు పెద్ద తేడా లేదని పెంటగాన్ మాజీ అధికారి మైఖేల్ రూబిన్ వ్యాఖ్యానించారు. బిన్‌లాడెన్ అప్పుడు కలుగులో దాక్కుదున్నాడని, ఇప్పుడు మునీర్ ప్యాలెస్‌లో జీవిస్తు న్నాడని అన్నారు. ఇదొక్కటే వారి మధ్య తేడా అని చెప్పారు. అప్పుడు అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ భారత పర్యటనలో ఉన్నప్పుడు కశ్మీర్‌లో ఇలాంటి దాడే జరిగిందని మైఖేల్ రూబిన్ గుర్తుచేశారు. మళ్లీ ఇప్పుడు అగ్రరాజ్య ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్‌లో పర్యటిస్తుండగా పహల్గాంలో ముష్కరులు నరమేధానికి పాల్పడ్డారని అన్నారు. అయితే దాడిపై పాక్ స్పందిస్తూ తమకు సంబంధం లేదని స్థానికులే ఘోరానికి పాల్పడ్డారని నిందిస్తోందని చెప్పారు. ఇలాంటి నాటకాలు ఎన్ని ఆడినా ఆదేశ వక్రబుద్ధి ఎలాంటిదో అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. పాక్‌ను ఉగ్రవాద ప్రేరేపితదేశంగా, మునీర్‌ను ఉగ్రవాదిగా ప్రకటించాలని కోరారు. ఇదిలా ఉండగా, పహల్గాంలోని ప్రముఖ పర్యటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు భీకరదాడికి పాల్పడ్డ విషయం తెలిసిందే. కాగా, కొద్ది రోజులు క్రితం పాక్ ఆర్మీచీఫ్ అసీం మునీర్ రెచ్చగొట్టే ప్రసంగం చేశారు. మన ఉద్దేశం స్పష్టం. కశ్మీర్ గతంలోనూ మన జీవనాడిలా ఉండేది. భవిష్యత్తులోనూ ఉంటుంది. దానిని మనం ఎప్పటికీ మరిచిపోలేం. ఈ పోరాటంలో కశ్మీరీ సోదరులను ఒంటరిగా వదిలేయం అని వ్యాఖ్యానిం చారు. ఆ తర్వాతే పాశవిక దాడి జరగడం చర్చనీ యాంశంగా మారింది.

వేళ్లన్నీ ఆయనవైపే పాకిస్థాన్ వైపే చూపించాయి. అయితే అసీం మునీర్‌కు భారత్‌పై తీవ్రమైన ద్వేషంతో ఉంటాడన్న పేరుంది. ఆయన ప్రకటనలు కూడా ఎప్పుడూ ఉగ్ర దాడికి పురిగొల్పేలానే ఉంటాయి. ఇప్పుడే అదే జరిగిందని అంతా భావిస్తున్నారు. కానీ దీనిపై మునీర్ ఇంకా స్పందించలేదు.

## జమ్ముకాశ్మీర్‌కు వెళ్లకండి.. యుఎస్ పౌరులకు అమెరికా హెచ్చరిక

**వాషింగ్టన్, ఏప్రిల్ 24:** పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడి తర్వాత జమ్ముకశ్మీర్‌కు అమెరికన్లు వెళ్లొద్దని ఆ దేశ ప్రభుత్వం సూచించింది. మళ్లీ ఉగ్రదాడులు జరగడంతోపాటు పౌర అశాంతి నెలకొనే అవకాశం ఉందని పేర్కొంది. అందుకే జమ్ముకశ్మీర్‌కు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని పరోక్షంగా తెలిపింది. ఈ మేరకు బుధవారం ట్రావెల్ అడ్వైజరీ జారీచేసింది. సరిహద్దులకు 10 కిలోమీటర్ల వరకు వెళ్లవద్దు కేంద్రపాలిత ప్రాంతమైన జమ్ముకశ్మీర్‌లో ఉద్రిక్త పరిస్థితి తలెత్తే లేదా ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉంది. ఆప్రాంతానికి వెళ్లవద్దు. తూర్పులద్ధాఖ్, దాని రాజధానిలేహ్‌కు వెళ్లొచ్చు. ఇక నియంత్రణ రేఖ వద్ద కూడా హింసాత్మక ఘటనలు జరగొచ్చు. కశ్మీర్ లోయలోని శ్రీనగర్, గుల్‌మార్గ్, పహల్గాంలో హింస చెలరేగవచ్చు. సైనిక ఘర్షణకు అవకాశాలు ఎక్కువగా ఉండటంతో సరిహద్దులకు 10 కిలోమీటర్ల వరకు వెళ్లవద్దు అని అమెరికా విదేశాంగశాఖ పేర్కొంది. భారత్‌కు అమెరికా సంపూర్ణ మద్దతును ప్రకటించింది. పహల్గాం దాడిని ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా ఖండించారు. దాడి జరిగిన కొన్ని గంటల్లోనే ట్రంప్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ఆయన ప్రధాని మోదీకి నేరుగా కాల్ చేసి మాట్లాడారు. ఉగ్రవాదులను పట్టుకోవడంలో భారత్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు.

# దేశ సమగ్రతే అన్నింటికన్నా ప్రధానం..

## సర్కారుకు అండగా ఉంటాం: కర్ణాటక డిప్యూటీ సిఎం



**చామరాజనగర్, ఏప్రిల్ 24:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో జరుగుతున్న పరిణామాలపై కర్ణాటక డిప్యూటీ సిఎం, కాంగ్రెస్ సీనియర్ నేత డికె శివకుమార్ స్పందించారు. దేశ సమగ్రతే తమకు అత్యంత ముఖ్యమన్న ఆయన.. కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలబతామని అన్నారు. కొందరు దీన్ని రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తుండటంపై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలంతా కలిసి శాంతిని కాపాడుకోవాలని, ఈ సమయంలో రాజకీయాలు చేయడం తగదన్నారు.

మరోవైపు, పహల్గాం ఉగ్ర దాడి ఘటనను కాంగ్రెస్ అత్యున్నత నిర్ణాయిక మండలి సిడబ్ల్యుసి తీవ్రంగా ఖండిస్తూ తీర్మానం చేసింది. ఇది పిరికిపంద చర్య, పాకిస్థాన్ పన్నిన కుట్రగా పేర్కొంది. దేశవ్యాప్తంగా భావోద్వేగాల్ని రెచ్చగొట్టేందుకు ఉద్దేశపూర్వకంగానే హిందువులను లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపింది. ఈ ఘటనలో నిఘా వైఫల్యాలు, భద్రతా లోపాల పైనా సమగ్ర విశ్లేషణ తప్పనిసరి అని పేర్కొంది. ఐక్యత అత్యంత అవసరమైన ఈ సమయంలో రాజకీయాలు చేయడం దిగ్భ్రాంతికరమని తెలిపింది.

అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే భక్తుల భద్రతను జాతీయ ప్రాధాన్యతగా పరిగణించి.. అందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని కేంద్రాన్ని కోరింది. పహల్గాం దాడి మృతులకు నివాళులర్పించేందుకు ఈ నెల 25న దేశ వ్యాప్తంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ సీనియర్ నేత కెసి వేణుగోపాల్ తెలిపారు.

# ఆట

## సహజ ఓటమి



న్యూఢిల్లీ: అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య మహిళల డబ్ల్యూ100 చార్లోట్స్‌విల్లె ఓపెన్ టోర్నీలో తెలంగణ క్రీడాకారిణి యామలపల్లి సహజ మెయిన్ డ్రా కు అర్హత సాధించడంలో విఫలమైంది. అమెరికాలోని వర్జీనియా రాష్ట్రంలోని చార్లట్స్‌విల్లె నగరంలో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో సహజ టోమి చెందింది. ప్రపంచ ర్యాకింగ్స్‌లో 320వ స్థానంలో ఉన్న సహజ క్వాలిఫయింగ్ తొలి రౌండ్ మ్యాచ్‌లో 6-0, 6-1తో బ్రెజిల్‌కు చెందిన మరియా కరోలినా ఫెరీరా టర్బెటోపై విజయం సాధించింది. అయితే క్వాలిఫయింగ్ ఫైనల్ రౌండ్ మ్యాచ్‌లో సహజ 4-6, 1-6తో ప్రపంచ 556వ ర్యాంకర్, రష్యాకు చెందిన మరియా కొజి రివా చేతిలో ఓటమిపాలైంది. 93 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సహజ 4 డబుల్ ఫాల్ట్‌లు చేసింది. తన సర్వీస్‌ను ఏడు సార్లు కోల్పోయిన ఆమె ప్రత్యర్థి సర్వీస్‌ను మూడు సార్లు బ్రేక్ చేసింది. సహజ ఫస్ట్ సర్వ్‌లో 17 పాయింట్లు, సెకండ్ సర్వ్‌లో 11 పాయింట్లు సాధించింది. కాగా పుణేలో ఈ నెల తొలి వారంలో జరిగిన బిల్లీ జీన్ కింగ్ కప్ ఆసియా ఓసియానియా గ్రూప్-1 టోర్నీలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాక సహజ ఆడిన తొలి టోర్నమెంట్ ఇదే కావడం గమనార్హం.

### మహిళల ముక్కోణపు వన్డే..

## భారత్‌తో శ్రీలంక ఢీ

### ఆతిధ్య జట్టులో భారీ మార్పులు




న్యూఢిల్లీ: స్వదేశంలో టీమిండియాతో జరగనున్న మహిళల ముక్కోణపు వన్డే టోర్నమెంట్ కోసం శ్రీలంక జట్టు భారీ మార్పులు చేసింది. ఈ టోర్నీలో శ్రీలంకతో పాటు, భారత్, దక్షిణాఫ్రికా జట్టు పాల్గొంటున్నాయి. ఈ నెల 27 నుండి ప్రారంభం కానున్న ఈ ముక్కోణపు టోర్నీ కోసం శ్రీలంక జట్టు 8 మార్పులు చేసి 17 మందితో కూడిన జట్టును ప్రకటించింది. గత నెలలో న్యూజిలాండ్ చేతిలో శ్రీలంక మహిళల క్రికెట్ జట్టు 0-2తో సిరీస్ కోల్పోవడంతో జట్టును ప్రక్షాళన చేసింది. సీనియర్ బ్యాటర్ చమరి ఆటపట్టు లంక జట్టుకు సారధ్యం వహిస్తుండగా, న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో ఆకట్టుకున్న మీడియం పేసర్ మల్లీక మదారాకు తొలిసారి వన్డే జట్టులో చోటు దక్కింది. ఈ టోర్నమెంట్‌లో ఒక్కో జట్టు మిగిలిన రెండు జట్లతో రెండేసి సార్లు తలపడనుంది. మ్యాచ్‌లన్నీ ప్రేమదాస స్టేడియంలోనే జరగనున్నాయి. వచ్చే నెల 11న ఫైనల్ జరుగుతుంది. తొలి మ్యాచ్‌లో ఆతిధ్య శ్రీలంకతో భారత్ అమ్మాయిల జట్టు అమీతుమీ తేల్చుకోనుంది. ఇక శ్రీలంక జట్టులో చమరి ఆటపట్టు (కెప్టెన్), హర్షిత సమరవిక్రమ, విష్మి గుణరత్నే, నీలాక్షిక సిల్వ, కవిషా దిల్హారి, అనుష్క సంజీవని, మనుడి ననయక్కర, హాసిని పెరెరా, ఆచిని కులసూర్య, పియూమి బడాల్గే, దేవ్‌మి విహంగ, హన్సిమ కరుణరత్నే, మల్కి మదారా, ఇనోషి ప్రియదర్శిని, సుగంధిక కుమారి, రష్మిక, ఇనోక రణవీర ఉన్నారు.









### నేషనల్ ఫెడరేషన్ సీనియర్ అథ్లెటిక్స్‌లో..

## విధ్యా, మీనా, నీహారిక, దమ్నీ సింగ్‌కు స్వర్ణాలు

### గౌతమ్, రీగన్‌కు రజతం, కాంస్యం

న్యూఢిల్లీ: కొచ్చిలో జరిగిన నేషనల్ ఫెడరేషన్ సీనియర్ అథ్లెటిక్స్ పోటీలో మహిళల విభాగంలో 400 మీటర్ల హార్డిల్స్‌లో ఒలింపియన్ విధ్య రామ్‌రాజ్ 56.04 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని స్వర్ణం గెలుచుకుంది. అంతేకాకుండా 2025 ఆసియా ఛాంపియన్‌షిప్‌కు అర్హత సైతం సాధించింది. ఆమె సమయం సరితాబెన్ గయాక్వాడ్ 2019 మార్కు 57.21 సెకన్లను అధిగమించి కొత్త మీట్ రికార్డును కూడా సృష్టించింది. అను ఆర్ 58.26 సెకన్లతో రెండవ స్థానంలో, అశ్విని ఆర్ 1 నిమిషం 2.41 సెకన్లతో మూడవ స్థానంలో నిలిచారు. కేరళలో జరుగుతున్న నేషనల్ ఫెడరేషన్ సీనియర్ అథ్లెటిక్స్ కాంపిటీషన్-2025లో భాగంగా పోల్‌వాల్ట్ క్రీడలో సరికొత్త జాతీయ రికార్డు నమోదైంది. పురుషుల విభాగంలో మధ్యప్రదేశ్‌కు




చెందిన దేవ్‌కుమార్ మీనా 5.35 మీటర్లు ఎత్తుకు దూకాడు. తద్వారా గతంలో తన పేరిటే ఉన్న (5.32 మీటర్ల) రికార్డును బ్రేక్ చేసి స్వర్ణం సాధించాడు. ఈ పోటీలలో తమిళనాడు అథ్లెట్లు గౌతమ్ (5.15 మీటర్లు), రీగన్ (5.10 మీటర్లు) వరుసగా రజతం, కాంస్యం గెలుచుకున్నారు. పురుషుల 400 మీటర్ల హార్డిల్స్‌లో యశస్ పలాక్ష 49.32 సెకన్ల వ్యక్తిగత అత్యుత్తమ సమయంతో స్వర్ణం సాధించాడు. పురుషుల హ్యామర్ త్రోలో దమ్నీత్ సింగ్ 68.30 మీటర్లు దూకి స్వర్ణం గెలుచుకోగా, ప్రవీణ్ కుమార్ రజతం, గుర్దేవ్ సింగ్ కాంస్యం సాధించారు. మహిళల ట్రిపుల్ జంప్‌లో నిహారిక వశిష్ట్ 13.49 మీటర్లు దూకి స్వర్ణం సాధించింది.

## పాక్ సూపర్ లీగ్‌లో న్యూజిలాండ్ విధ్వంసకర వీరుడి హావా

### పాక్ ప్లేయర్‌ను సొంత అడ్డాలో నిలదీత

న్యూఢిల్లీ: న్యూజిలాండ్ విధ్వంసకర వీరుడు కొలిన్ మున్రో ప్రస్తుతం పాకిస్థాన్ సూపర్ లీగ్-2025 ఆడుతున్నాడు. ఈ లీగ్‌లో అతను డిఫెండింగ్ ఛాంపియన్ ఇస్లామాబాద్ యునైటెడ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. లీగ్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో ఇస్లామాబాద్ ముల్తాన్ సుల్తాన్స్‌తో తలపడింది. ఈ మ్యాచ్లఓ ఇస్లామాబాద్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపులో మున్రో కీలకపాత్ర పోషించాడు. 28 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 45 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో మున్రో ఆటతీరుతో కాకుండా వార్తలో ప్రముఖంగా నిలిచాడు. మున్రో బ్యాటింగ్ చేస్తుండగా సుల్తాన్స్ బౌలర్ ఇఫ్తీకార్ అహ్మద్‌తో గొడవ జరిగింది. ఇన్నింగ్స్ 10వ ఓవర్ మూడో బంతిని ఇఫ్తికార్ బ్లాక్ హోల్‌లోకి వేయగా, మున్రో దాన్ని విజయవంతంగా అడ్డుకున్నాడు. అయితే ఇఫ్తికార్ చక్ (చట్ట విరుద్ధమైన బౌలింగ్ శైలి) చేస్తున్నాడని మున్రో ఆరోపించాడు. దీంతో ఒక్కసారిగా సహనం కోల్పోయిన ఇఫ్తీకార్ మున్రో వైపు దూసుకొచ్చి ఏదో అన్నాడు. దీనికి మున్రో కూడా ధీటుగానే సమాధానం చెప్పాడు. చకింగ్ చేస్తున్నావని చెప్పడంలో తప్పేముందని నిలదీశాడు. మధ్యలో సుల్తాన్స్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ జోక్యం చేసుకున్నాడు. అతను కూడా మున్రోతో వాగ్వాదానికి దిగాడు. దీంతో మైదానంలో కొద్ది సేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చివరకు అంపైర్ల జోక్యంతో పరిస్థితులు చక్కబడ్డాయి. లీగ్ వారిదే కావడంతో మున్రో చేసేదేమీ లేక బ్యాటింగ్‌ను కొనసాగించాడు. ఛేదనలో తన జట్టు విజయానికి మంచి పునాది వేసి ఔటయ్యాడు. అండ్రీయస్ గౌస్ (80 నాటౌట్) చివరి వరకూ క్రీజ్‌లో ఉండి ఇస్లామాబాద్‌ను విజయతీరాలకు చేర్చాడు. ఈ మ్యాచ్‌లో ఇఫ్తీకార్ 2 ఓవర్లు వేసి వికెట్ లేకుండా 20 పరుగులు సమర్పించుకున్నాడు.




## ఆరెంజ్ ఆర్మీ దారుణ ప్రదర్శన

### అద్భుతం జరిగితేనే ప్లే ఆఫ్స్

### బలహీనంగా మారిన బలమైన బ్యాటింగ్

న్యూఢిల్లీ: ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ దారుణ ప్రదర్శన కొనసాగుతోంది. ముంబై ఇండియన్స్‌తో 23ఏ ఉప్పల్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన ఆరెంజ్ ఆర్మీ 7 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఇది సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆరో ఓటమి. హాట్ ఫేవరేట్‌గా, డిఫెండింగ్ రన్నరప్‌గా ఈ సీజన్ బరిలోకి దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ చెత్త ప్రదర్శనతో దాదాపుగా ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకుంది. అద్భుతం జరిగితే తప్పా ఆరెంజ్ ఆర్మీ ప్లే ఆఫ్స్ చేరలేదు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 286 పరుగుల రికార్డ్ స్కోర్ నమోదు చేసి భారీ విజయంతో ఈ సీజన్‌ను ఘనంగా ప్రారంభించిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఆ తర్వాత లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్, గుజరాత్ టైటాన్స్ చేతిలో ఘోర పరాజయాలను చవిచూసింది.

పంజాబ్ కింగ్స్‌తో 246 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి రెండో విజయాన్ని ఖాతాలో వేసుకున్న ఆరెంజ్ ఆర్మీ.. అనంతరం ముంబై ఇండియన్స్‌తో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. ఇప్పటి వరకు 8 మ్యాచ్‌లు ఆడి 6 పరాజయాలతో పాయింట్స్ టేబుల్‌లో 9వ స్థానంలో కొనసాగుతోంది. లీగ్ దశలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఇంకా 6 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ప్లే ఆఫ్స్ చేరాలంటే సన్‌రైజర్స్ ఈ 6 మ్యాచ్‌లకు 6 గెలవాలి. అప్పుడే 16 పాయింట్లతో టోర్నీలో ముందడుగు వేయగలదు. ఈ 6 మ్యాచ్‌ల్లో ఒక్క మ్యాచ్ ఓడినా ప్లే ఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టంగా మారుతాయి. ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. సన్‌రైజర్స్ నెట్ రన్‌రేట్ (-1.361) కూడా దారుణంగా ఉంది. కాబట్టి తదుపరి 6 మ్యాచ్‌ల్లో విజయం సాధించడమే కాకుండా నెట్ రన్‌రేట్ కూడా మెరుగుపర్చుకోవాలి. మరో రెండు మ్యాచ్‌ల్లో ఓడితే మాత్రం సన్‌రైజర్స్ హైదరాబాద్ అధికారికంగా ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమిస్తోంది. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ తదుపరి మ్యాచ్‌ల్లో చెన్నై సూపర్ కింగ్స్‌తో ఈ నెల 25న, గుజరాత్ టైటాన్స్‌తో మే 2న, ఢిల్లీ క్యాపిటల్స్‌తో మే 5న, కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో 10, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో 13న, లక్నో సూపర్ జెయింట్స్‌తో మే 18న ఆడనుంది.

ఇందులో రెండు మ్యాచ్‌లు మాత్రమే హైదరాబాద్ ఉప్పల్ మైదానంలో ఉన్నాయి. ఈ 6 మ్యాచ్‌ల్లో సన్‌రైజర్స్ విజయం సాధించాలంటే అద్భుత ప్రదర్శన కనబర్చాలి. ఇక సన్‌రైజర్స్ ప్రధాన బలమైన బ్యాటింగే బలహీనంగా మారింది. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి ఘోర వైఫల్యం సన్‌రైజర్స్ విజయవకాశాలను దెబ్బతీస్తోంది. పరిస్థితులతో సంబంధం లేకుండా బ్యాట్‌ను ఊపుతూ సన్‌రైజర్స్ బ్యాటర్లు మూల్యం చెల్లించుకుంటున్నారు. జట్టులో ఒక్క స్ట్రోక్ మేకింగ్ బ్యాటర్ లేకపోవడం బలహీనతగా మారింది. పేలవ బ్యాటింగ్‌కు తోడు చెత్త బౌలింగ్ జట్టుకు తీవ్ర నష్టం చేస్తోంది. స్పెషలిస్ట్ స్పిన్నర్ లేకపోవడం, అనుభవం కలిగిన మహమ్మద్ షమీ తేలిపోతుండటం, సిమర్జిత్ సింగ్, ఉనాద్కత్, ఇషాన్ మలింగా వంటి బౌలర్లపై నమ్మకం ఉంచే పరిస్థితి లేకపోవడం సన్‌రైజర్స్ కష్టాలను రెట్టింపు చేస్తోంది.

# వాణిజ్యం

## 7.39 లక్షల మందికి కొత్తగా ఇపిఎఫ్ఓ




న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ ఇపిఎఫ్ఓ సామాజిక భద్రతా పథకం కిందకు ఫిబ్రవరి నెలలో నికరంగా రూ.16.10 లక్షల మంది సభ్యులు చేరారు. 2024 ఫిబ్రవరి నెలలో సభ్యుల నికర చేరికతో పోలిస్తే 4శాతం ఎక్కువ మందికి ఉపాధి లభించినట్లు ఇపిఎఫ్ఓ పేరోల్ గణాంకాలు తెలియచేస్తున్నాయి. ఇందులో 7.39 లక్షల మంది కొత్తగా చేరారు. పెరుగుతున్న ఉపాధి అవకాశాలు, ఉద్యోగుల ప్రయోజనాలపై విస్తృతమవుతున్న అవగాహన, ఇపిఎఫ్ఓ అవగాహన కార్యక్రమాలు కొత్త సభ్యుల చేరిక పెరిగేందుకు కారణమని కార్మిక శాఖ తన ప్రకటనలో పేర్కొంది. కొత్త సభ్యుల్లో 4.27 లక్షల మంది 18-25 యేళ్ల వయసు నుంచి ఉన్నారు. మొత్తం కొత్త సభ్యుల్లో వీరి వాటాయే 58 శాతంగా ఉంది. అంటే సంఘటిత రంగంలో వీరు మొదటిసారి ఉపాధి పొందినట్లు తెలుస్తోంది. సుమారుగా 13.18 లక్షల మంది సభ్యులు ఒక సంస్థను వీడి మరో సంస్థలో చేరిపోయారు. గతేడాది ఇదే నెలలో పోల్చి చూస్తే 12శాతం పెరుగుదల నమోదైంది. పాత ఖాతాను మూసివేయకుండా, కొత్త సంస్థకు బదిలీ చేసుకున్నారు. ఫిబ్రవరిలో ఇపిఎఫ్ఒలో నికరంగా చేరిన సభ్యుల్లో 3.37 లక్షల మంది మహిళలు కావడం గమనార్హం. 2024 ఫిబ్రవరి గణాంకాలతో పోలిస్తే 9.23శాతం పెరుగుదల నమోదైంది. ఇందులో 2.08 లక్షల మంది కొత్తగా చేరారు. 2024 ఫిబ్రవరితో పోలిస్తే కేవలం 1.26 శాతమే పెరిగింది. అత్యధికంగా మహారాష్ట్ర నుంచి ఫిబ్రవరిలో 20.90 శాతం సభ్యులు నికరంగా చేరారు. ఆ తర్వాత తమిళనాడు, కర్ణాటక, గుజరాత్, హర్యానా, ఢిల్లీ, తెలంగాణ, యుపి నుంచి 5శాతానికిపైన సభ్యులు నమోదయ్యారు. ఫిష్ ప్రాసెసింగ్, నాన్ వెజిటేరియన్ ఆహార కేంద్రాలు, సొసైటలు, క్లబ్‌లు, స్వీపింగ్‌సేవల్లో సభ్యుల చేరిక పెరిగింది. ఎగుమతి సేవల్లో సభ్యుల చేరిక 41.72శాతంగా ఉంది.

## సెన్సెక్స్, నిఫ్టీ లాభాలకు బ్యాంకింగ్ బ్రేక్




ముంబై, ఏప్రిల్ 24: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల వరుస లాభాలకు బ్రేక్ పడింది. అంతర్జాతీయ మార్కెట్ల బలహీన సంకేతాలు, లాభాల స్వీకరణకు ఇన్వెస్టర్లు మొగ్గు చూపడం వంటి కారణాలతో సూచీలు నష్టాలు చవిచూశాయి. బ్యాంకింగ్ స్టాక్స్‌లో అమ్మకాలు కొనసాగగా, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు, అమెరికా చైనా మధ్య వాణిజ్య ఘర్షణలు తగ్గుముఖం పట్టడంతో సూచీలు మోస్తరు నష్టాలకు పరిమితమయ్యాయి. మొత్తానికి సూచీల ఏడు రోజుల లాభాల ర్యాలీకి బ్రేక్ పడింది. సెన్సెక్స్ మళ్లీ 80వేల మార్కు దిగువకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 80,058.43 (క్రితం ముగింపు 80,116.49) వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 79,724.55 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ చివరికి 315 పాయింట్ల నష్టంతో 79,801.43 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 82 పాయింట్ల నష్టంతో 24,246 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 17 పైసలు బలపడి రూ.85.28గా ఉంది. హిందుస్థాన్ యూనిలీవర్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎటర్నల్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా మోటార్స్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66.47 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 3,344 డాలర్ల వద్ద ట్రేడయింది.

## ప్రభుత్వ బాధ్యతల నుంచి మస్క్ వెనక్కి



వాషింగ్టన్, ఏప్రిల్ 24: ప్రపంచ కుబేరుడు, దిగ్గజ వ్యాపారవేత్త ఎలాన్ మస్క్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనతో చేపట్టిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్)లో తన ప్రమేయాన్ని గణనీయంగా తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. డోజ్‌కు కేటాయిస్తున్న సమయాన్ని వచ్చే నెల నుంచి తగ్గించబోతున్నట్లు చెప్పారు. టెస్లాపై దృష్టిసారించాలనే ఉద్దేశంతో వారానికి ఒకటి నుంచి రెండు రోజులు మాత్రమే డోజ్‌కు సమయం కేటాయిస్తానని మస్క్ పేర్కొన్నారు. టెస్లాపై దృష్టిసారిస్తూ అధిక సమయం దానికే కేటాయించబోతున్నట్లు మస్క్ తీసుకున్న నిర్ణయంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఎలాన్ మస్క్ డోజ్ బాధ్యతలకు అధిక సమయం కేటాయించనప్పటికీ ట్రంప్ మస్క్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ మేరకు అమెరికాలోని ఓవల్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేసిన సందర్భంగా మస్క్ తెలివి తేటలు, దేశభక్తిని కొనియాడారు. ఫెడరల్ సంస్కరణల్లో ఆయన చేసిన కృషిని సమర్థించారు. 2025 మొదటి త్రైమాసికంలో టెస్లా లాభాలు 71శాతం క్షీణించాయి. మస్క్ సంపద తగ్గడానికి తాను వ్యాపారాల్లో పెరుగుతున్న రాజకీయ ప్రమేయమే కారణమని తెలుస్తోంది. ట్రంప్ ఎన్నికల ప్రచారానికి మస్క్ భారీగా ఖర్చుచేశారు. దీంతో అమెరికా కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ అధిపతిగా బాధ్యతలు స్వీకరించారు.

## ఆపిల్, మెటాలపై 'ఇయు' భారీ జరిమానా..

వాషింగ్టన్, ఏప్రిల్ 24: ఆపిల్, మెటాపై ఐరోపా సమాఖ్య వేసిన భారీ జరిమానాను అమెరికా అధ్యక్ష కార్యాలయం వైట్‌హౌస్ తీవ్రంగా ఖండించింది. ఇదో కొత్తరకం దోపిడీ అని ఆగ్రహం వ్యక్తంచేసింది. అమెరికా కంపెనీలను లక్ష్యంగా చేసుకుంటే సహించబోమని హెచ్చరించింది. అమెరికన్ కంపెనీలను ప్రత్యేకంగా లక్ష్యం చేసుకొని, బలహీనపరిచే, ఆవిష్కరణలను అణచివేసే, సెన్సార్ షిప్‌ను అనుమతించే చర్యలను ప్రత్యక్ష ముప్పుగా పరిగణిస్తాం అని పేర్కొంది. ఆపిల్, మెటాపై ఐరోపా సమాఖ్య నియంత్రణ సంస్థలు భారీ జరిమానా విధించాయి. యాపిల్‌పై 500 మిలియన్ యూరోల (దాదాపు రూ.5,000 కోట్లు) అపరాధ రుసుమును యూరోపి యన్ కమిషన్ విధించింది. యాప్ స్టోర్‌కు వెలుపల, తక్కువ ధర ఉండే ఆప్షన్లకు వెళ్లకుండా యాప్ తయారీదార్లను ఆపిల్ అడ్డుకుంటోందనే కారణంగా ఈ నిర్ణయం తీసుకుంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వినియోగదార్లను వ్యక్తిగతీకరించిన ప్రకటనలు చూడడం లేదా వాటిని చూడకుండా ఉండడానికి డబ్బులు చెల్లించేలా బలవంతం చేసినందుకు మెటా ప్లాట్‌ఫామ్స్‌పై 200 మిలియన్ యూరోల(సుమారు రూ.2000 కోట్లు) జరిమానా వేసింది. 60 రోజుల్లోగా యాపిల్, మెటా సంస్థలు యూరోపియన్ కమిషన్ నిర్ణయాలు అమలుచేయాలి. ఈయూ కూటమిపైనా ట్రంప్ సుంకాల మోత మోగించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతానికైతే 90 రోజుల విరామం ప్రకటించారు. అమెరికా విధించిన సుంకాలు అన్యాయంగా ఉన్నాయని, నష్టదాయకమైనవని ఈయూ భావిస్తోంది. దీనివల్ల ఇరువైపులా మాత్రమే కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సైతం ముప్పు వాటిల్లుతుందని యూరోపియన్ కమిషన్ పేర్కొంది. తాము ఆశించినట్లుగా ఇరుదేశాల మధ్య న్యాయమైన రీతిలో చర్చలు జరిగితే.. ప్రతీకార చర్యలను ఎప్పుడైనా నిలిపివేసే అవకాశం ఉంటుందని గతంలో తెలిపింది. ఈ నేపథ్యంలో ఈయూ జరిమానా, వైట్‌హౌస్ హెచ్చరికలు చోటు చేసుకున్నాయి.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.